VISALAANDHRA, VIJAYAWADA Phone 6376

ఉదయం

విశాలాంధ్ర

Regd No. H. 203

సంపుటి 16, సంచిక 108] విజయవాడ 11—7—1966 సోమవారం [6 పేజీలు 10 పై.

విశాలాంధ్ర

చందా వివరాలు

	ఏజెంటుద్వారా	పోస్టుద్వారా
సంవత్సరం	రు. 38 00	రు. 45 00
ఆరు మాసాలు	19 00	22 50
మూడు మాసాలు	9 75	11 25
ఒక మాసం	3 25	3 75

బ్రిటిష్ ప్రధాని సతికి రష్యా పత్రిక చెక్కు

గేయం ప్రచురించినందుకు

లండన్, జూలై 9

బ్రిటిష్ ప్రధాని విల్సన్ సతికి ఆమె పద్యాన్ని ప్రచురించినందుకు సోవియట్ వార్తాపత్రిక ఇజ్వెస్తియా 'చెక్' పంపింది. బదే అందులో డబ్బు మొత్తం వేయలేదు. గత ఫిబ్రవరిలో బ్రిటిష్ ప్రధాని విల్సన్ సోవియట్ పర్యటన సందర్భంలో విల్సన్ సతి వ్రాసిన "దాంబులు పడ్డతర్వాత" అనే గేయాన్ని ఇజ్వెస్తియా ప్రచురించింది. ఈ గేయం మూడేండ్ల క్రితం ఇంగ్లాండులో ప్రచురించారు.

ఈ చెక్కును విల్సన్ సతి ధార్మిక సంస్థలకు ఇవ్వనున్నది.

"మా నౌకలకు ముప్పు వాటిల్లితే తీవ్ర పరిణామాలు తప్పవు"

రేడియో కూరగాయలు

మద్రాసు, జూలై 10

ధరలు పెరగకుండా నిరోధిస్తామని ప్రభుత్వం, నాయకులు ఎన్నికబుద్లు చెబుతున్నా ఇక్కడమార్కెట్లో ధరలు రోజు రోజుకు అంతులేకుండా పెరిగిపోతున్నాయి.

బజారులో యథార్థంగా ఉన్న ధరలకి, రేడియోలో నిత్యం పారాయణం చేసే ధరలకు అసలు పొత్తుపొడటం లేదు.

రేడియోలో చెప్పిన ధరకంటే మీరు ఎక్కువధర తీసుకుంటున్నారేమిటని కూరగాయలు అమ్మేదుకాణదార్లను అడిగితే, మీకు కావలసినవి రేడియోవాళ్ళ దగ్గరికిపోయి తెచ్చుకోండని కోపంగా జవాబు చెబుతున్నారు.

వారం రోజులనుంచి మద్రాసు హోటళ్ళలో వడ్డించే భోజనం నాణ్యం ఆకస్మాత్తుగా పడిపోయింది. ఆహార వస్తువుల ధరలు ఒక్కసారిగా పెరిగాయి.

కొద్దికాలం క్రితం 6 పైసలు అమ్మిన యిడ్లీ 10 పైసలు అయింది. ధర అయితే పెరిగిందిగాని నైజం తగ్గింది. రోసె ధర గడచిన 6 నెలల్లో 10 పైసలు పెరిగింది.

కోడిగ్రుడ్డు 24 పైసలనుంచి 26 పైసలు పెరిగింది. గ్రుడ్డు ధర మరో 4 లేక 6 పైసలు పెరుగుతుందనుకుంటున్నారు.

అమెరికాకు సోవియట్ హెచ్చరిక

వియత్నాం తీరప్రాంతంలో అమెరికా విమానదాడులపై మాస్కో నిశిత విమర్శ

మాస్కో, జూలై 9

ఉత్తర వియత్నాంలోని హైఫాంగ్ రేవుపై అమెరికా విమానదాడులు సాగించడంద్వారా తన వాణిజ్యనౌకలకూ, ట్రక్కులకు ప్రమాదం కల్గిస్తున్నందుకు సోవియట్ రష్యా అమెరికాను నేడు హెచ్చరించింది.

ఈ నిరసనపత్రాన్ని సోవియట్ విదేశాంగమంత్రిత్వశాఖ నేడిక్కడ అమెరికా రాయబార కార్యాలయానికి అందజేసింది. అమెరికా కొనసాగిస్తున్న ఈ కవ్వింపు చర్యలు స్వేచ్ఛా నౌకాయాన సూత్రాలను పూర్తిగా ఉల్లంఘించడమేనని సోవియట్ ఈ నిరసనపత్రంలో హెచ్చరించిందని టాస్ వార్తాసంస్థ ప్రకటించింది.

"ఇలాంటి చర్యల మూలంగా సంభవించగల పరిణామాలకు అమెరికా ప్రభుత్వమే పూర్తిబాధ్యత వహించవలసి వుంటుంది"ని ఈ పత్రంలో సోవియట్ స్పష్టీకరించింది.

అమెరికా గత గురువారంనాడు హైఫాంగ్ రేవు ప్రాంతంపై ఏమాత్ర దాడులు జరిపిన సందర్భంలో ఆ రేవులో నిలబడివున్న కైబిషెవ్, సోవియట్ స్కి అనేసోవియట్ వాణిజ్య నౌకల దాపులో ఈ కాల్పుల శకలాలు పడినవి నిరస్త్రీ తెలిపింది.

హలాంగ్ అఖాతంలో లంగరు వేసి వున్నకామ్సొమోట్ లైగ్నల్ అనే సోవియట్ మోటారు నావచుట్టూ, ఈకాల్పులుఅనంతరం నాలుగు గంటల వ్యవధిలో అమెరికా విమానాలు పెద్ద పెద్ద లోహపు దుంగలను అవరోధంగా పడవేశాయి. ఇవి గనుక నౌకపై పడివున్న పక్షంలో నౌక తీవ్రంగా దెబ్బతిని వుండేదని ఈ పత్రంలో సోవియట్ తెలిపింది.

హానోయ్ - హైఫాంగ్ తీరప్రాంతాలపై అమెరికా జూన్ 29 వ తేదీన మాటకడైన విమానదాడి ప్రారంభించినప్పట్ట హైఫాంగ్ సమీపంలోని నూనె గిడ్డంగులపై గత గురువారం అమెరికా దాడి సాగించడం రెండవ పర్యాయము.

(హైఫాంగ్ రేవుపై అమెరికా దాడులు చేయడంవల్ల రేవులో నిలచివున్న సోవియట్ నౌకలకు ప్రమాదం కల్గించే అవకాశంలేక పోలేదనీ, తత్ఫలితంగా సోవియట్ యూనియన్ ఉత్తర వియత్నాంకు సహాయం ఉధృతం చేసే అవకాశంగలదని వాషింగ్టన్ ఇటలీలో అమెరికా కార్యాలయంముందు వేలాదిమంది ప్రదర్శన

ఉ. వియత్నాంపై బాంబులకు నిరసనగా

మిలాన్, జూలై 10

హనోయ్, హైఫాంగ్‌లపై అమెరికా బాంబులు వేయడాన్ని నిరసిస్తూ ఇటలీ కమ్యూనిస్టు పార్టీ, సోషలిస్టుపార్టీ అతివాద పార్టీలు, శాంతి సంఘాలు వేలాది మంది అమెరికా రాయబారి కార్యాలయంముందు ప్రదర్శనలు చేశాయి. ఈ సందర్భంలో పోలీసులు ఇరవైమందిని అరెస్టు చేశారు.

ప్రదర్శనలు కాగితాలు తీసుకొని ఊరేగింపు జరిపారు.

లోని అభిజ్ఞవర్గాలు భావిస్తున్నట్టు రాయిటర్ పలికిన కథనం.)

అమెరికా విదేశాంగ మంత్రి వ్యాఖ్య

అమెరికా విదేశాంగ మంత్రి డీన్‌రస్క్ నేటి రాత్రి వాషింగ్టన్‌లో సోవియట్ నిరసన పత్రం గురించి వ్యాఖ్యానిస్తూ అమెరికా దర్యాలపై సోవియట్ రష్యా కొత్తగా నిరసన వ్యక్తపరచడం అనవసరమన్నారు. వియత్నాం సమస్యపై శాంతి సమావేశాన్ని సోవియట్ పిలవాలని ఆయన అన్నారు.

సోవియట్ జెనీవా మహాసభ, సహాధ్యక్ష దేశం. అందుచే సహాధ్యక్షులైన బ్రిటన్‌తో కలసి వియత్నాం సమస్య శాంతియుత పరిష్కారాన్ని ప్రారంభించవలసివుంది. సోవియట్ నిరసన పత్రాన్ని పురస్కరించుకొని హైఫాంగ్ ప్రాంతంపై అమెరికా దాడులను విరమించుకొంటుందా? అన్న ప్రశ్నకు తానుఅలాభావించడంలేదని రస్క్ అన్నారు.

అమెరికా విమానాలుతమబజెట్లపై దాడులు కొనసాగిస్తూనే ఉన్నాయని అన్నారు. సోవియట్ నిరసనపత్రం ఇంకా చేరలేదని అమెరికా విదేశాంగశాఖ ప్రకటించింది.

"పోలీసు అబద్ధాలను ముఖ్యమంత్రి చిలకవలె వల్లించడం మహాఘోరం"

ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ రాజశేఖరరెడ్డి తీవ్ర విమర్శ

హైదరాబాద్, జూలై 9

ఉత్తర వియత్నాం నగరాలపై బాంబుల దాడి జరిపిన అమెరికా పైశాచిక చర్యను ఖండిస్తూ హైదరాబాద్‌లో శాంతియుతంగా ప్రదర్శనచేసినవారిపైలాఠీఛార్జిచేయలేదంటూ ముఖ్యమంత్రి శాసనసభలో చదివిన అంత్య ప్రకటనను ఖండిస్తూ ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ యస్. రాజశేఖరరెడ్డి ఈ క్రింది ప్రకటన చేశారు:

"హానోయ్, హైఫాంగ్‌లపై అమెరికా బాంబులదాడిని నిరసిస్తూ జూలై 6 న హైదరాబాద్‌లో శాంతియుతంగా ప్రదర్శన చేస్తున్నవారిపై, రీత్యా జరప లేదనే కుట్ర అబద్ధాన్ని ముఖ్యమంత్రి తిరిగి శాసనసభలో వల్లించడం మహాదారుణం. లాఠీఛార్జీ అనంతరం మేము అసెంబ్లీ వద్దకు వెళ్ళగా, శ్రీ మగ్దుం మొహియుద్దీన్, శ్రీ గురవారెడ్డి, శ్రీ జోస్యభట్ల, శ్రీ మెహిక్ సేన్‌గార్లకు ఇంకా పెద్దమంది కార్యకర్తలకు లాఠీలవల్ల తగిలిన దెబ్బలకు ఇతరులే కాదు, రెవిన్యూ మంత్రి శ్రీ యస్. రామచంద్రారెడ్డి వైతం స్వయంగా చూశారు. శ్రీ టి. నాగిరెడ్డి ఇంకా యితరులు కూడా మా దెబ్బలను చూచారు. శాంతియుతంగా ప్రదర్శన చేస్తున్న వారిపై లాఠీఛార్జి చేయించడమేగాక, వాస్తవాన్ని మొండిగా నిరాకరించడం పచ్చి మోసం. పోలీసు దౌర్జన్యాన్ని ముఖ్యమంత్రి సమర్థించడమేగాక, వారి అబద్ధాలకు అవకాశం కల్పించడం, భారత ప్రజాస్వామ్యానికి తీరని కళంకం."

శాసనమండలిలో శ్రీ మగ్దుం వాయిదా తీర్మానం త్రోసివేత

హైదరాబాద్, జూలై 10

ఈ వారం నగరంలో జరిగిన అమెరికా వ్యతిరేక ప్రదర్శనపై పోలీసులు లాఠీఛార్జి జరిపిన ఉదంతంపై కమ్యూనిస్టు పక్ష నాయకులు శ్రీ మగ్దుమ్ మొహియుద్దీన్ ప్రతిపాదించిన వాయిదా తీర్మానాన్ని శాసనమండలి అధ్యక్షులు శ్రీ జి. బ్రహ్మయ్య నేడు త్రోసిపుచ్చారు.

ఆ ఉదంతంపై తాను స్వయంగా దర్యాప్తు జరిపిస్తానని ముఖ్యమంత్రి ప్రకటించినందువల్ల ప్రతిపక్షనాయకులు ఆహామీని పురస్కరించుకొని తన తీర్మానంపై పట్టుబటనందువల్ల వాయిదా తీర్మానాన్ని తాను అనుపతించలేదని సభాధ్యక్షులు చెప్పారు.

శ్రీ పకీరప్ప ఖండన

గుంతకల్, జూలై 9

వియత్నాంలో అమెరికా పాశవిక చర్యను నిరసనగా హైదరాబాద్‌లోవున్న అమెరికా కాన్సులేట్ కార్యాలయంముందు కమ్యూనిస్టు పార్టీ నాయకుల నాయకత్వాన జరిగిన శాంతియుతప్రదర్శనపై పోలీసులుజరిపినలాఠీఛార్జిని ఖండిస్తూ అనంతపురంజిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ బి. టి. పకీరప్ప నేడొక ప్రకటన యిచ్చారు.

ఈ చర్య ప్రయత్నాలు అమెరికా జరుపుతున్న పాశవికచర్యపరివున్నదని ఆయన తన ప్రకటనలో తెలియచేశారు. హైదరాబాద్ నగర పోలీసు గూడా అమెరికా ఏజెంట్లుగా పనిచేసుకొన్నారనీ, వీరి చర్యను వెంటనే ప్రభుత్వం ఖండిస్తూ బాధ్యులైనవారిని వెంటనే సస్పెండ్ చేయాలని తెలియచేశారు. ఈ సంఘటనపై విచారణ జరిపించాలని తెలిపారు.

రాజస్థాన్‌లో వామపక్ష నాయకులమధ్య ఎన్నికల సంప్రతింపులు : జైపూర్‌లో ప్రారంభం

జయ్‌పూర్, జూలై 9

వచ్చే జనరల్ ఎన్నికల్లో ప్రతిపక్షాల సదర్ సర్దుబాట్లు, ఒప్పందం కోసం రాజస్థాన్‌లో కమ్యూనిస్టుపార్టీ, మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ, యస్. యస్. పి. నాయకుల మధ్య ఈ వారమే సంప్రతింపులు ప్రారంభమైనవి.

రాష్ట్ర శాసనసభలో కమ్యూనిస్టు గ్రూపు నాయకుడు శ్రీ రామానంద అగర్వాల్, ఎస్. ఎస్. పి. నాయకుడు మానక్ చంద్ సురానీ, మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి శ్రీ మోహన పునామియా 6 వ తేదీన యిక్కడ సమావేశమై ప్రాథమిక సమాలోచనలు జరిపారు. అతివాద పక్షాలమధ్య పరస్పరం పోటీలు యేర్పడకుండా వివరించే విషయం, కాంగ్రెసును ఓడించే కృషిలో సమన్వయ సాధనగురించి వారు చర్చించినట్లు తెలుస్తున్నది.

వారు పక్షాలమధ్య సయోధ్య, సదవగాహన అవసరం అనే అవగాహనకు యీ పార్టీల ముఖ్యులు వచ్చినట్లు తెలుస్తున్నది.

వారి సమావేశాలు కొనసాగుతున్నది.

పూనాకు సమీపంలో జరిగిన విమాన ప్రమాదంలో యిద్దరు ఆఫీసర్లు మొన్న పనిపోయారు.

ఆగస్టు 9 న వియత్నామ్ విముక్తిదినం

జరపాలని కేరళయువజనసభ విజ్ఞప్తి

కాలికట్, జూలై 9

సయుక్తసోషలిస్టు పార్టీకిందిన "యువజనసభ" కేరళరాష్ట్రశాఖ ఆగస్టు 9 న వియత్నాం విముక్తి దినోత్సవం జరపాలని నిర్ణయించింది.

వియత్నామ్ ప్రజలపై అమెరికా క్రూర దురాక్రమణను రాష్ట్ర యువజన సభ ఖండించింది. ఈ సమస్యపై ప్రభుత్వం మెతకవైఖరి వహించే పాత్రను వదులుకోవాలనీ, స్వాతంత్ర్యం కోసం వియత్నామ్ ప్రజలు సాగించుతున్న వీరోచిత పోరాటాన్ని బలపరచవలసిందిగాయువజనసభకోరుతోంది.

జెనీవా మహాసభ ప్రతిపాదనకు చౌఎన్‌లై తిరస్కృతి

పెకింగ్, జూలై 9

దక్షిణ వియత్నాంనుండి అమెరికా తన సైనిక బలగాలను ఉపసంహరించనిదే తిరిగి జెనీవామహాసభ ప్రసక్తే లేదని చైనా ప్రధాని చౌఎన్‌లై నేడిక్కడ అన్నారు.

వియత్నాం సమస్యపై గతరెండువారాలు ఇక్కడ జరుగుచున్న ఆఫ్రికా - ఆసియా దేశాల రచయితల మహాసభ ముగింపు సందర్భంగా యిచ్చిన విందులో చౌఎన్‌లై ప్రసంగిస్తూ "అమెరికా తన సేనలను తక్షణమే, బేషరతుగా పూర్తిగా ఉపసంహరించుకొనాలి. అమెరికా సేనల ఉపసంహరణ జరగని పక్షంలో జెనీవా మహాసభ తిరిగి జరిగే ప్రసక్తిలేదు." అని అన్నారు.

జెనీవా మహాసభను తిరిగి పిలవాలని భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి చేసిన ప్రతిపాదన వియత్నాం ప్రజల పోరాట దీక్షను సడలింపచేయడానికి అమెరికాకు తోడ్పడడానికి మాత్రమే ఉద్దేశించింది" అని ఆయన అన్నారు.

దక్షిణవియత్నాంలో తుదికంటా పోరాడాలనే తన సంకల్పాన్ని అమెరికా బాహాటంగా ప్రకటిస్తూనేవుంది. "వియత్నాం ప్రజలను శాంతికోసంయాచించి విధంగాలొంగదీయడం లేకుంటే వియత్నాంను ధ్వంసం చేయడమే అమెరికా లక్ష్యమనేది స్పష్టం.

అమెరికా ఆశలు ఎన్నడూ సఫలంకావు. వియత్నాం ప్రజలు తుది విజయం సాధించే వరకు, చైనా ఎన్ని కష్టనష్టాలకు ఓర్చి బనా వారిని బలపరచడానికి సహాయం అందించడానికిస్థిర సంకల్పంతోవుంది. అనిఅన్నారు.

సోవియట్‌పై నిందలు

సోవియట్ యూనియన్ వియత్నాం ప్రజానీకానికి నష్టంగా ద్రోహం చేస్తున్నదంటూ చౌఎన్‌లై సోవియట్‌పై నిందలకు పూనుకొన్నారు.

తణుకు వైద్యోద్యోగుల సమావేశం

తణుకు, జూలై 9

పశ్చిమగోదావరిజిల్లా తణుకు వైద్య ఉద్యోగుల సమావేశం, శ్రీ చంద్రరావుగారి అధ్యక్షతను జరిగినది. ప్రదేశ్ మెడికల్ యంప్లాయీస్ యూనియన్ ఉపాధ్యక్షులు శ్రీ కె. అప్పారావుగారు హాజరై విశాఖలో జరిగిన ఏ. పి. టి. యు. సి. మహాసభ నిర్ణయాలు వివరించారు.

తర్వాత కొన్నితీర్మానాలు ఆమోదించారు.

500 సైకిళ్ళతో గుంటూరులో అమెరికా వ్యతిరేక ప్రదర్శన

వియత్నాంపై ఘాతుక చర్యకు నిరసనగా డౌన్ విత్ దిష్టిబొమ్మ ఊరేగింపు

గుంటూరు, జూలై 10

వియత్నాంలో అమెరికా విధానానికి నిరసనగా నేడు యిక్కడ 500 మందితో సైకిళ్ళ ప్రదర్శన జరిగింది.

ఈరోజు ఉదయం 9 గంటలకు, గాంధీ పార్కు నుంచి ఈప్రదర్శన బయలుదేరింది.

ఊరేగింపు అగ్రభాగాన వేడుకంబలతో అలంకరించబడిన జాన్సన్ దిష్టిబొమ్మను సైకిల్‌రిక్షాపై ఉంచారు.

ఈ ప్రదర్శనలో కమ్యూనిస్టుపార్టీ, మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ, పౌరసరఫరాల జూట్ - హోటల్ కార్మికులు, విద్యార్థి, యువజన సంఘాల కార్యకర్తలు పాల్గొన్నారు. 'అమెరికా సామ్రాజ్యవాదులు నశించాలి' 'వీర వియత్నాం ప్రజలు వర్ధిల్లాలి', వియత్నాంపై అమెరికా బాంబులదాడులను నిలుపు చేయాలి' అనే నినాదాలతో ఊరేగింపు సాగింది. ప్రదర్శన సాగిపోతుంటే ప్రజలు తమపనులనుసైతం మానివేసి తిలకించారు. ఇంట్లనున్న స్త్రీలు సైతం బయటకువచ్చి ప్రదర్శనను చూశారు.

ప్రదర్శన పాతగుంటూరు చేరేటప్పటికి ముస్లిం యువకులు 'హై హై క్యాహువా' - 'జాన్సన్ మర్‌గయా' అని నినాదాలు యిస్తూ ఊరేగింపులో చేరారు.

ఊరేగింపూర్మార్కెటు, బ్రాడీపేట, అరండల్‌పేట మొదలైన పేటలను చుట్టి నాజ్ టాకీస్ మీదుగా గాంధీ పార్కుకు చేరుకున్నది.

శాంతియుత సహజీవన ప్రాముఖ్యత

నెహ్రూ - ఇందిరాగాంధీల సంయుక్త ప్రకటన

కైరో, జూలై, 10

సుస్థిర శాంతి ఏర్పడటానికి, ప్రపంచంలో ఉద్రిక్తత సడలటానికి, శాంతియుత సహజీవనం, వివిధ దేశాల మధ్య పరస్పర సహకారం, ఒకరి అంతర్గత వ్యవహారాలలో మరొకరు జోక్యం చేసుకోకుండా వుండడం అత్యవసరమని ప్రధాని ఇందిరాగాంధీ, తాజీపు అధ్యక్షులు నాజర్ సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు.

భారత ప్రధాని తాజీపు అధ్యక్షుల మధ్య రెండురోజులు జరిగిన చర్చల అనంతరం ఈ ప్రకటన వెలువడింది.

ప్రస్తుత పరిస్థితిలో ఇరు పక్షాలమధ్య జరిగిన చర్చలు ప్రాముఖ్యత వున్నదని, సంయుక్త ప్రకటన స్పష్టం చేసింది.

ప్రపంచ శాంతికి విఘాతం కల్గిస్తున్న ముఖ్యతరాలైన ఇరువురు నాయకులమధ్య చర్చలు జరిగాయి. శాంతి సాధనకు శక్తి వంచనలేకుండా కృషిచేయాలని నిశ్చయించారని ప్రకటన తెలిపింది.

తిరిగి సంప్రతింపులు జరిపేందుకు అక్టోబరు 21 వ తేదీన కైరోలో సమావేశం కావాలని నిశ్చయించుకున్నారు.

ఆర్థిక, వాణిజ్య, సాంస్కృతిక, శాస్త్రీయ రంగాలలో ఈ ఇరు దేశాలకు ప్రయోజనకరంగా వుండే విధంగా సహకారాన్ని పెంపొందించుకోవాలని ఇరు దేశాల నాయకులు నిర్ణయించుకున్నారు.

వివిధ స్థాయిల్లో అప్పుడప్పుడు ఇరు దేశాల మధ్య సంప్రతింపులు జరుపుకుంటాలని అంగీకరించారు.

తాజీపు ప్రభుత్వం అవలంబించుకున్న అభివృద్ధికర విధానాలకు ఇందిరాగాంధి హర్షం వెలిబుచ్చారు.

హానోయ్‌పై అమెరికా బాంబుల దాడికి రాజగోపాలాచారి సమర్థన, భారత ప్రజాతంత్రానికే ప్రమాదకరం

తమిళనాడు రాష్ట్ర కమ్యూనిస్టు కార్యవర్గం ఖండన

మదురై, జూలై 10

ఉత్తర వియత్నామ్‌పై అమెరికా బాంబులు వేయడాన్ని హర్షిస్తూ శ్రీ రాజగోపాలచారి చేసిన ప్రకటనను ఖండిస్తూ, తమిళనాడ్ కమ్యూనిస్టు సమితి కార్యవర్గం నిన్న ఒక తీర్మానం చేసింది. అలాంటి ప్రకటన, భారత స్వాతంత్ర్యానికి, ప్రజాతంత్రానికిప్రమాదం, ఇది పూర్తిగా గర్హనీయంఅని ఈతీర్మానంలో రాష్ట్ర కమ్యూనిస్టు కార్యవర్గం హెచ్చరించింది.

తమిళనాడు కమ్యూనిస్టు సమితి కార్యవర్గం మూడురోజుల పాటిక్కడ జరిగింది. అసియాగడ్డపై విదేశీసైన్యాలేవీ ఉండరాదన్న పార్టీ వైఖరికార్యవర్గం పునరుద్ఘాటించింది. దక్షిణ వియత్నాం నుండి అమెరికా సేనలు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేసింది.

తమిళనాడు రాష్ట్ర కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ యం. కళ్యాణ సుందరం పత్రికా విలేకరులతో మాట్లాడుతూ జూలై 20 న వియత్నాం దినోత్సవం జరుపుతామనీ, మద్రాసులోని అమెరికా రాయబార కార్యాలయం ముందు ప్రదర్శన జరుపుతామనీ చెప్పారు. (జూలై 20 జెనీవా ఒప్పందంపై సంతకాలు జరిగిన దినం)

అడ్వొకేట్ జనరల్‌గా నియమించబడిన మోహన్‌కుమార మంగళం పార్టీకి ఇచ్చిన రాజీనామాపై కార్యవర్గం ఇలా తీర్మానించింది:

"మోహన్‌కుమార్ మంగళం ఈ పదవిని పార్టీతో సంప్రతించకుండానే అంగీకరించారు. ఈ పరిస్థితులలో ఆయన ఇం పార్టీ సభ్యులు కారు."

ప్రధాని ఇందిరాగాంధి ఇటీవల మద్రాసు వచ్చినపుడు ప్రభుత్వం అవలంబించిన నిర్బంధ విధానాన్ని పరోక్ష తీర్మానంలో కార్యవర్గం ఖండించింది. ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా సల్లజెండాలు ప్రదర్శించిన కమ్యూనిస్టుపార్టీ సభ్యులను మద్రాసు, తిరుచ్చిలలో ప్రభుత్వం అరెస్టు చేయడాన్ని ఖండించింది. కొంతమంది పార్టీముఖ్యులపై మద్రాసులో పోలీసులు దురుసుగా వ్యవహరించారనీ, ఆ పోలీసుల ప్రవర్తనపై విచారణ జరపాలనీ ప్రభుత్వాన్ని కార్యవర్గం డిమాండ్ చేసింది.

ఆగ్రాలో ధరల పెరుగుదల

లారీ సర్వీసు సమ్మె ఫలితం

ఆగ్రా, జూలై 10

నిన్నటివరకు సాగిన లారీ, ట్రక్కుల రవాణా సమ్మె ఫలితంగా నగరంలో జీవితావసర వస్తువుల ధరలన్నీ విపరీతంగా పెరిగిపోయాయి.

కూరగాయలు, పండ్ల ధర 25 మొదలు 50 శాతం వరకు, అగ్గిపెట్టెల ధర రెట్టింపు అయింది.

ఈ సమ్మె ఫలితంగా యీ వారాంతపు చమురుదాడులు రోజుకు పది లక్షల రూపాయల ఆదాయం నష్టమైంది. రాష్ట్ర ప్రభుత్వానికి మాత్రం చాలా రిపిన్యూ నష్టమైంది.

ప్రధాని ఇందిరాగాంధి బెల్గ్రేడ్ రాక

విమానాశ్రయంలో టిటో ప్రభృతుల స్వాగతం

బెల్‌గ్రేడ్, జూలై 10

వియత్నాం సమస్యపైనా, యితరప్రపంచ సమస్యలపైనా యుగోస్లావియా అధ్యక్షులు టిటోతో రెండు రోజులు చర్చలు జరపడానికి భారత ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి, కైరో నుండి విమానంలో నేడిక్కడకు వచ్చారు. కైరోలో నాజర్‌తో రెండు రోజులు చర్చలు జరిపిన అనంతరం భారత ప్రధాని యిక్కడకు వచ్చారు.

పూలా సైనిక విమానాశ్రయంవద్ద అధ్యక్షులు టిటో, ఆయన భార్య తోవంకా, యుగోస్లావియా ప్రభుత్వ ఉన్నతాధికారులు శ్రీమతి ఇందిరాగాంధికి స్వాగత మిచ్చారు.

విమానాశ్రయంనుండి ప్రధాని ఇందిరాగాంధి, అధ్యక్షులు టిటో, బ్రియూనీ ద్వీపానికి బయలుదేరి వెళ్ళారు. కైరో చర్చలవలనే బ్రియూనీలో గూడా శ్రీమతి ఇందిరాగాంధి వియత్నాం సమస్యలపై చర్చలు జరుపగలరని భావిస్తున్నారు.

ఇంతో - చైనా సమస్యపై జెనీవా మహాసభ జరపాలన్న తన ప్రతిపాదనపై యుగోస్లావియా అధ్యక్షునితో చర్చలు జరుపగలరని గూడా తెలుస్తున్నది.

బ్రియూనీకి వెళ్ళిన ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి అధ్యక్షులు టిటోలతో, యుగోస్లావియా ప్రధానమంత్రి పీటర్ స్టాంబాలిక్ విదేశాంగ మంత్రి మార్కోవిచ్‌లతో చర్చలు జరిపారని తెలుస్తున్నది.

వారి చర్చలు ప్రపంచ సమస్యలతో పాటు భారతయుగోస్లావ్ సంబంధాలపరామర్శ వచ్చినట్టు.

మనూభాయ్‌షా స్వదేశాగమనం

వాయిదా

మాస్కో, జూలై 9

భారత వాణిజ్యమంత్రి మనూభాయ్‌షా స్వదేశానికి తిరిగిరాక సోమవారం వరకు వాయిదా వేసికొన్నారు. సోవియట్ వర్తక అధికారులతో ఆయన సంప్రతింపులు జరిపారు. ఆ సందర్భంగా ఈ మార్పు జరిగింది. ఇక్కడ ఆయన సోవియట్ అధికారులతో షా కర్మల గురించి చర్చిస్తున్నారు.

అలహాబాదులో ముగ్గురు సోషలిస్టు నాయకుల అరెస్టు

అలహాబాదు, జూలై 9

నేటి ఉదయం అలహాబాదులో ముగ్గురు ప్రముఖ సోషలిస్టు నాయకులను ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టంక్రింద పోలీసులు అరెస్టు చేశారు. జూలై 12 న జరుగనున్న ఉత్తర ప్రదేశ్ బంద్ సందర్భంగా ఈ అరెస్టులు జరిపారు.

శాసనసభ్యులు శ్రీ కల్యాణచంద్ మోహ్లీ, అలియాస్ మున్నన్‌గురు, అలహాబాద్ జిల్లా బంద్ కార్యాచరణ కమిటీ కన్వీనర్ శ్రీ స్వరాజ్యప్రకాష్ శ్రీవాస్తవ, శ్రీ కె. పి. మోహిలు అరెస్టయిన సోషలిస్టు నాయకులు సోషలిస్టుపార్టీ, తదితర వామపక్షాలకు చెందిన పలువురు నాయకులు, అనేక మంది కార్యకర్తలు అరెస్టయిన వారిలో వున్నారు.

బరేలి నగరంలో 144 వ సెక్షన్‌ను విధించారనే ఆరోపణపై పోలీసులు నలుగురు జాతీయ కార్యకర్తలను నిర్బంధించారు.

లక్నోలో నిన్న ముగ్గురు కమ్యూనిస్టులతో ముగ్గురు ఎస్. ఎస్. పి. ప్రముఖులు అరెస్టు చేయబడ్డారు. అలహాబాద్‌లో నలుగురు ఎస్. ఎస్. పి. ప్రముఖులు ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టంక్రింద అరెస్టు గావింపబడ్డారు.

ఉత్తరప్రదేశ్‌లో 227 మంది రాజకీయ కార్యకర్తల అరెస్టు

లక్నో, జూలై 10

రాష్ట్రీయ సంయుక్త సమితి ఎత్తుండి తలపెట్టిన ఉత్తరప్రదేశ్ బంద్‌ను పురస్కరించుకొని నిన్న మొన్న రాష్ట్రంలో 227 మంది వ్యక్తుల్ని పోలీసులు అరెస్టుచేశారు.

ఈ బంద్‌ను అణగదొక్కే చేస్తున్న కమ్యూనిస్టుపార్టీ, ప్రజా సోషలిస్టుపార్టీ, సంయుక్త సోషలిస్టుపార్టీ, తదితర వామపక్షాలకు చెందిన పలువురు నాయకులు, అనేక మంది కార్యకర్తలు అరెస్టయిన వారిలో వున్నారు.

అస్సాంలో 145 మంది కమ్యూనిస్టుల అరెస్టు

వరదబాధితుల సహాయానికై సాగిస్తున్న సత్యాగ్రహ పోరాటంలో

షిల్లాంగ్, జూలై 8

అస్సాంలోని కామరూప్ జిల్లా సలదారీ మేజస్ట్రేట్ కార్యాలయం ముందు వరద బాధితులకు తగిన సహాయం చేయాలని కోరుతూ సత్యాగ్రహం చేసిన 145 మంది కమ్యూనిస్టులను పోలీసులు అరెస్టు చేశారు.

కమ్యూనిస్టు నాయకుడు శ్రీ తరుణసేన్ దేకా నిరాహార వ్రతం సాగిస్తున్నారు.

వరద బాధితులకు తగినంత సహాయం చేయాలన్న అంశాలను తీవ్రమైన దాన్చుకున్నవని "ప్రెస్ ఆఫ్ ఇండియా" ఎలేకరి తెలుపుతున్నారు.

బరెల్లి నగరంలో 144 వ సెక్షన్‌ను విధించారనే ఆరోపణపై పోలీసులు నలుగురు జాతీయ కార్యకర్తలను నిర్బంధించారు.

లక్నోలో నిన్న ముగ్గురు కమ్యూనిస్టులతో ముగ్గురు ఎస్. ఎస్. పి. ప్రముఖులు అరెస్టు చేయబడ్డారు. అలహాబాద్‌లో నలుగురు ఎస్. ఎస్. పి. ప్రముఖులు ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టంక్రింద అరెస్టు గావింపబడ్డారు.

బొందాయిలోని ప్రదేశేటు సంస్థలు, స్టోర్ల సామాన్యం అమ్మడానికి అనుమతి ఇచ్చేందుకు పి. టి. ఉష్ణ అంగీకరించింది.

వారణాసిలో శ్రీ జ్యోతిబాసు ప్రభృతుల అరెస్టు

జూలై 12 న జరుగనున్న యు. పి. బంద్ సందర్భంగా

వారణాసి, జూలై 10

మార్క్సిస్టు కమ్యూనిస్టు నాయకులు, శ్రీ జ్యోతిబాసు, యస్. యస్. పి. రాజ్యసభ సభ్యుడు ఉత్తర ప్రదేశ్‌బంద్ సంయుక్త కార్యాచరణ కమిటీ కన్వీనరు, శ్రీ రాజ్ నారాయణ 41 మంది, కమ్యూనిస్టు, యస్. యస్ పి. ల కార్యకర్తలను ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టంక్రింద నేడిక్కడ అరెస్టు చేశారు.

జూలై 12 న జరుగనున్న ఉత్తరప్రదేశ్ బంద్ సందర్భంగా భద్రతా చర్యలకంటూ నమస్తవ్వం యీ చర్యకు పాల్పడింది. శ్రీ జ్యోతిబాసు తో సహా 27 మంది కమ్యూనిస్టు కార్యకర్తలను వారణాసి, కంటోన్మెంట్ స్టేషన్ వద్ద అరెస్టు చేశారు. వారణాసికి 37 మైళ్ళ దూరంలో గోధి గంజ్ వద్ద శ్రీ రాజనారాయణుని అరెస్టు చేశారు.

బంద్ సందర్భంగా యిక్కడ పికెటింగు సభలో ప్రసంగించడానికి జ్యోతిబాసు యిక్కడకు వచ్చారు.

విశాలాంధ్ర

ప్రజలపట్ల విద్యుక్తధర్మం విస్మరించిన మంత్రులు

మంత్రి పదవి లధిష్ఠించిన కాంగ్రెస్ నాయకులు అసాధారణమైన మతిమరపైనా వుండాలి, నిన్న తామన్న మాటలు నేడెవరికి జ్ఞాపకం ముంటుందిలెమ్మనే ధీమా అయినా వుండాలి. ఈ రెంటిలో ఏదో ఒకటి లేకుంటే, లక్షలాది ప్రజలకు సంబంధించిన ముఖ్య విషయాలపైన నైతం వాళ్లు రోజు కొకటి చొప్పున చేసే ప్రకటనలు సమన్వ యించుకోలేము.

జాయింట్ పట్టాల విభజన బిల్లునుశాసనసభలోప్రవేశపెడుతూ రెవెన్యూమంత్రి శ్రీ రామచంద్రారెడ్డి శాసనసభకు చేసిన వాగ్దానమేమి? అదే సమస్యపై నిన్న శాసనసభలో కమ్యూనిస్టు సభ్యులడిగిన ప్రశ్నలకు ఇచ్చిన సమాధానమేమి?

జాయింటు పట్టాలవల్ల వేలాది రైతాంగానికి, తక్కావీ అప్పుల విషయంలోను, పన్నుల వసూలులోను జరుగుతున్న అన్యాయాన్ని గురించి, వారుపడుతున్న ఇబ్బందులనుగురించి ఎన్నోసంవత్సరాలుగా సాగుతున్న ఆందోళన ఫలితంగా ప్రభుత్వం జాయింట్ పట్టాల విభజనబిల్లును శాసనసభలో ప్రవేశపెట్టిందిఇందుకుఅన్నిపార్టీలుహర్షం ప్రకటించాయి; అయితే దాన్ని సత్వరంగా అమలు జరపడమనేదే ప్రధాన విషయమనీ, ఇందుకు ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని కోరాయి. మొత్తం రాష్ట్ర మంతటా జాయింట్ పట్టాలను విడగొట్టే పని రెండేళ్ళలో పూర్తి చేస్తామనీ, ఇందుకుఅదనపు సిబ్బందిని త్వరలో నియమిస్తామనీ, శ్రీరామచంద్రారెడ్డి వాగ్దానం చేశారు. ఈ మాటలు ఏదోబహిరంగ సభల్లో అన్నవికాదు శాసనసభలో అన్నమాటలు, శాసనసభ రికార్డులో వున్న మాటలు.

మంత్రి సూచించిన వ్యవధినిబట్టి ఇప్పటికి సగం పని పూర్తి కావలసివుంది. కాని నిన్న శాసనసభలో మంత్రి ఇచ్చిన సమాధానం విన్న తరువాత ఈ పథకం ఇంకా బాల్యారిష్టాలదశను దాటలేదని రూఢిఅవుతున్నది. ఎందుకంటే,ఈ సమస్య ఇంకా రెవిన్యూబోర్డుకు మంత్రికి జరుగుతున్న ఉత్తర ప్రత్యుత్తరాల నడుమ చిక్కుపడి వుంది.ఈ పథకాన్ని ప్రయోగాత్మకంగా రెండుజిల్లాలలోఅమలుజరపాలనిరెవిన్యూబోర్డుసూచించగా,తాను ఆంధ్ర ప్రాంతంలో అన్ని జిల్లాలలోనూ, మెదక్ జిల్లాలోనూ ఈ పని జరగాలనీ అందుకు అవసరమయిన ప్రతిపాదనలు పంపవలసిందిగా రెవిన్యూబోర్డును ఆదేశించారట.

తుదకు మంత్రిగారు తేల్చిందేమంటే, ఈపనిఇప్పట్లో అయ్యేది కాదు; పని పూర్తిచేయడానికికనీసం నాల్గు సంవత్సరాలు పడుతుంది.

"ఇదిగో అదనపు సిబ్బందిని నియమిస్తున్నాం, పని ప్రారంభం కాబోతున్నది"ని కొన్ని నెలల క్రితం బల్లగుద్ది చెప్పిన మంత్రి "ఈపనికి పూనుకొనడానికి అదనపు సిబ్బంది ఎంతమంది కావాలో అంచనా వేయవలసివుంది" అనే దాపుడుమాట చల్లగాచెప్పు తున్నారు.

ఉక్కు ఫ్యాక్టరీ విషయంలోనూ, జల విద్యుత్ ప్రాజెక్టుల విషయంలోనూ బాధ్యతను కేంద్ర ప్రభుత్వంపైననో, లేక విదేశీ మారకద్రవ్యలోపంపైననో, రేపు సాంకేతిక నిపుణులకొరతపైననో నెట్టివేయుచున్నారు. కాని కేవలం రెవిన్యూశాఖలోని మా మామలు సిబ్బందిని పెంచుకోవడంద్వారా, సులభంగా నెరవేర్చగల ఈ పనికి అదిలోనే హంసపాదు తెచ్చుకోవడం ఇంత జాప్యమెందుకు? ప్రభుత్వ అసమర్థతా, ప్రజల ఇబ్బందుల పట్ల ప్రభుత్వ ఉపేక్షత ప్పఇందుకు మరేకారణం కనిపించదు

ఇప్పుడీ పథకాన్ని పాక్షికంగా అమలు జరపడానికి మంత్రి ప్రతిపాదిస్తున్న చతుర్వర్ష ప్రణాళిక మాత్రం వాస్తవ రూపం ధరిస్తుందనేందుకు హామీ ఏముంది?

రాష్ట్ర ప్రభుత్వాలు తమ పరిపాలనావ్యయంలో పదిశాతం తగ్గించుకోవలసిందిగా కేంద్ర ప్రభుత్వం సూచిస్తున్న ప్రస్తుత పరిస్థితుల్లో మంత్రిగారు చెప్పుతున్న అదనపు సిబ్బంది నియామకం జరుగుతుందా అనే అనుమానాలు కలగడం సహజం.

అందువల్ల శాసనసభలో ఒక సభ్యుడుచెప్పినట్లు ప్రజల కన్నీళ్లు తుడవడానికి మాత్రమే ఈ చట్టం తయారు అయినట్లు కనిపిస్తున్నది

జాయింటు పట్టాల సమస్యను నే డెదుర్కొంటున్నవారు కరణాలకు,రెవిన్యూ ఉద్యోగులకు ముడుపులు ముట్టజెప్పలేని పేద, మధ్య తరగతి రైతాంగమే.

కాబట్టి ఇదివరకు లాగానే ఇకముందుకూడా, బాధుల సబ్సిడీ పథకాలు, తక్కావీ రుణాలు వీరికి అందకూడని మానిపండ్లై, ఘాస్వాములకు కల్పతరువులుగా వుంటాయి. ఈలోగా(అంటే, జనరల్ ఎన్నికల వరకు) రెవిన్యూమంత్రీ, రెవిన్యూ బోర్డూ జాయింటు పట్టాల విభజన పథక స్వరూప స్వభావాలపై పరస్పరం తీరికగా, ఉత్తర ప్రత్యుత్తరాలు సాగిస్తూ వుంటారు.

క్షణక్షణమూ మారే సంజీవరెడ్డి, సంజీవయ్య, బ్రహ్మానంద రెడ్డి ముతాల బలాబలాను అంచనా వేసుకొంటూ, ఎవరికోపు తొక్కితే తమకు లాభదాయకమనే ఆలోచనలో మునిగి తేలుతూ, ప్రజలపట్ల తమ విధ్యుక్త ధర్మం విస్మరించిన మంత్రుల నుండి ఇంతకన్నా ఎక్కువ ఆశించలేము.

మాక్ మోహన్ రేఖకు దక్షిణాన గల భూభాగం తనదేనని చైనా

పాక్‌లోని పెకింగ్ రాయబార కార్యాలయం ప్రకటన

రావల్పిండి, జూలై 9

మాక్ మోహన్ రేఖకు దక్షిణంగా గల 90 వేల చదరపు కిలో మీటర్ల ప్రాంతం తమదేనన్న వాదనను చైనా విరమించలేదని చైనా రాయబార కార్యాలయం నిన్న ఇక్కడ ప్రకటించింది.

సిక్కిం, భూటాన్లను చైనా భూభాగాలుగా చూపుతూ చైనా తాజాగా దేశపటాలను ప్రచురించినన్న పత్రికా వార్తలను ఈ ప్రకటన ఖండించింది.

'డాల్డిమోర్నింగ్' పత్రిక సంపాదకుడు ప్రచురించిన ఈవార్త "భారతదేశ స్వీయ విస్తరణ వాద ఉద్దేశ్యాలను కప్పిపుచ్చడానికి అమెరికా సామ్రాజ్యవాదులు భారత అభివృద్ధి నిరోధకులూ కల్పించిన ఆహాత కల్పన" అని ఆ పత్రిక పేర్కొన్నది.

ఈ ప్రకటనలో ఇంకా యిలా వుంది:

"మాక్ మోహన్ రేఖకు దక్షిణాన గల భూభాగం భారతదేశ అక్రమ ఆక్రమణక్రింద ఉన్నది. ఈ ప్రాంతంపై చైనా తన సార్వభౌమాధికారాన్ని ఎన్నడూ విడనాడలేదు. ఈ భూభాగాన్ని చైనా తన భూభాగంలో చేర్చడం సహజమే. చైనా పై భారీ పాకిస్తాన్‌కు పూర్తిగా తెలుసు" అని వుంది.

అమెరికాలో ముగ్గురు భారతీయ డాక్టర్ల మృతి

హూస్టన్ (అరిజోనా), జూలై 9

గతరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన 7 గురిలో యిద్దరు చైనా మగ్గురు భారతీయశాస్త్రజ్ఞులు, వారి భార్యలు వున్నారు.

నాగార్జునసాగర్, శ్రీశైలం ప్రాజెక్టులకు మారక ద్రవ్యం కొరత:

శాసనసభలో ముఖ్యమంత్రి వెల్లడి

హైదరాబాద్, జూలై 9

నాగార్జునసాగర్, శ్రీశైలం ప్రాజెక్టుల పనికి విదేశీమారక ద్రవ్యం కొరత ప్రధానమైన యిబ్బందిగావుందని,ఈప్రాజెక్టులు అవసరమైనంత మారకద్రవ్యం విడుదలచేయడం జరుగుతుందని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి నమ్మచెబుతున్నదని అని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నిన్న ఆంధ్ర శాసనసభలో ఒక సమస్యకు ప్రశ్నకు జవాబిచ్చారు.

ఆసంఘ సభ్యులొకరు యేయే సంస్థల కార్యకలాపాల్లో ఉద్యోగులు పాల్గొనకుండా ప్రభుత్వం నిషేధించింది అని అడిగారు.

ముఖ్యమంత్రి ఆ సంస్థల పేర్లు బయట పెట్టడానికి నిరాకరించారు.

ఆగస్టు మొదటివారంలో నాగార్జునసాగర్ నీరు విడుదల

హైదరాబాద్, జూలై 9

వర్షం పడితే, జూలై చివరివారంలోగాని, లేక ఆగస్టు మొదటి వారంలోగాని, నాగార్జునసాగర్ ప్రాజెక్టుకింద నీటి వదులుతామని రాష్ట్రముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడిక్కడ శాసనమండలి సమావేశంలో ప్రశ్నోత్తరాల సమయంలో చెప్పారు.

ఒరిస్సాలో కరువు పనులు

రు. 13 కోట్ల మంజూరు

భువనేశ్వర్, జూలై 10

వర్షాభావానికి గురైన ప్రాంతాల్లో కరువు పనులకోసం ఒరిస్సాప్రభుత్వం యిప్పటి వరకు 13 కోట్ల రూపాయలు మంజూరు చేసింది అని నిన్న యిక్కడ అధికారవర్గాలు ప్రకటించాయి.

రాష్ట్ర కరువు నివారణ కమిటీ సమావేశం ముఖ్యమంత్రి అధ్యక్షతన సమావేశమైంది. ఈరోజు ముఖ్యమంత్రి రాష్ట్రంలో స్థితి గతులను యింతవరకు జరిగిన సహాయ కార్యక్రమాలను సమీక్షించారు.

కేంద్ర ప్రభుత్వం ఇప్పటికి యిచ్చిన 14 వేల టన్నుల గోధుమను కరువు ప్రాంతాల్లో పంపిణీకి ఉపయోగించాలని సమావేశం నిర్ణయించింది.

రాష్ట్రంలో ధాన్యం నిలవలు పరిస్థితి సంతృప్తికరంగానేవుందనీ గత నెలలో 2112 టన్నుల ధాన్యం కేంద్రం ద్వారా 30 వేల టన్నుల ధాన్యం అమ్మకం జరిగిందనీ, ఉపముఖ్య మంత్రి యీ సమావేశంలో తెలియజేశారు.

కనీస వేతనాలపై ఐక్య ఆందోళన

కేరళ మెయిన్ పరిశ్రమ కార్మికుల నిర్ణయం

త్రిచూర్, జూలై 9

మెయిన్ పరిశ్రమలో కనీస వేతనాలు అమలు జరిగించే రోజు ఐక్య ఆందోళన జరిపేటందుకు నిన్న జరిగిన ఆ పరిశ్రమలోని వివిధ సంఘాల ప్రతినిధుల సమావేశంలో తీర్మానించారు.

ఒక వారం లోగా తమ యా కోర్కెలన్నింటినీ తీర్చాలనీ యా సమావేశం ఆంధ్రప్రభుత్వాన్ని కోరింది. ఏనమ్ పంచాయతీ లోపున కార్మికులకు కనీస వేతనాలు చెల్లించవలసినదిగా యీ సమావేశం తీర్మానం చేసింది.

కేరళ మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ కమిటీ సమావేశ ప్రారంభం

ఎర్నాకులం, జూలై 10

కేరళ మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కమిటీ సమావేశం ఆల్వేలో నేడు ప్రారంభమయింది ఈ సమావేశం నాలుగు రోజులపాటు జరుగుతుంది.

ఈ సమావేశానికి శ్రీ నంబూద్రిపాద్ అధ్యక్షత వహించారు.

శ్రీ ఎ. కె. గోపాలన్ కూడా హాజరయ్యారు.

శ్రీ చెన్నారెడ్డికి శ్రీకృష్ణ ప్రభృతుల మెమోరాండం

పీవర్సు కో - ఆపరేటివ్ సొసైటీల ఆర్థికఇబ్బందులపై

హైదరాబాద్, జూలై 9

గుంటూరు జిల్లా పీవర్సు కో-ఆపరేటివ్ సొసైటీలు ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులపై శాసనసభ్యులు శ్రీయుతులు వేదుల పల్లి శ్రీకృష్ణ, బాపిశాల గోపాలకృష్ణయ్య, కొరవాల సత్యనారాయణగారలు సంయుక్తంగా ఆంధ్రప్రదేశ్ ఆర్థిక మంత్రికి ఇటీవల ఒక మెమోరాండం సమర్పించారు.

ఆ మెమోరాండంలో వారు ఇలా తెలియజేశారు.

"గుంటూరు జిల్లా రాష్ట్రంలోని ముఖ్యమైన పీవర్సు కేంద్రాలలోఒకటి ఈ జిల్లాలో నున్న 107 సొసైటీలు దాదాపు 20 వేల అప్పులుకలిగిఉన్నాయి.ఈసొసైటీలన్నింటిలోను, 15 లక్షల విలువ గలిగిన నిల్వలు మిగులవలసి వున్నాయి. 1955 ఏప్రిల్‌నుంచి ఈ సొసైటీలకు ప్రభుత్వం చెల్లించాల్సిన సుమారు 5 లక్షల రిబేటు చెల్లించలేదు. ఈ సొసైటీలు మంజూరైన రుణాలలో రిజర్వు బ్యాంకు కోత పెట్టింది.

"ఈ కిస్తీ సర్దుబాటే పెట్టుబడిదారులూ, రిజర్వుబ్యాంకును తీసుకోవడానికిగాను సొసైటీలు అనుమతించకూడదు. పీవర్సుకు చేతనాలు చెల్లించడానికి, దాదాలను కొనుగోలు చేయడానికి ఈ సొసైటీలు తగిన పరిస్థితిలో లేవు.

"సొసైటీలు వ్యాపారస్తులు ఈ పరిస్థితిని అవకాశంగా తీసుకొని చేతనాలకో శ్రీ వంతు కోతపెట్టారు. అందువల్ల చేనేత పరిశ్రమ మొత్తంగా ఆర్థిక సంక్షోభంలో పడిందని తెలుపుతూ, ఈ క్రింది బాటిని తక్షణమే అమలు జరపాలని కోరారు.

సొసైటీలకు బకాయిపడ్డ రు. 5 లక్షల రిబేటును సత్వరమే చెల్లించాలని, నిల్వలపై 50 శాతం అప్పును మంజూరు చేయాలని, రిజర్వు బ్యాంకు కోతపెట్టిన రుణాలను పునర్వినియోగించడానికి రిజర్వు బ్యాంకును అనుమతి అడగాలని, ఆగస్టు 1 నుంచి 15 వరకు అప్పులకు బాకీ నిల్వలు విడుదలకై సత్వరమే జీవోలను ప్రత్యేకరిబేటు మంజూరు చేయవచ్చునని, రిజర్వు నిధులనుంచి 50 శాతం తీసుకోవడానికి సొసైటీలను అనుమతించవచ్చునని, సొసైటీలనుంచి నిల్వలను కొనుగోలు చేయడానికి ఆంధ్రప్రదేశ్ చేనేత సహకార సొసైటీకి అప్పు మంజూరు చేయవచ్చునని వారు ఆ మెమోరాండంలో కోరారు.

రు. 14 లక్షల రిబేటు విడుదల అయినదని మరో రు. 10 లక్షల మొత్తం త్వరలో విడుదల కావచ్చునని తెలుస్తున్నది.

కేరళపడవల కార్మికుల ఆందోళన

ఆలెప్పీ, జూలై 10

ప్రభుత్వ ఆధీనంలోని పడవల రవాణా సర్వీసు పనివారికి యిటీవల మంజూరు చేయబడిన తాత్కాలిక భృతిని తిరస్కరించాలని, ఐ. యన్. టి. యు. సి. నాయకత్వాన వున్న తిరువాన్‌కూరు - కొచ్చిన్ మోటార్ బోట్ ఎంప్లాయీస్ యూనియన్ నిర్ణయించింది.

ప్రభుత్వం మంజూరుచేసిన తాత్కాలిక భృతి అతి స్వల్పమని యూనియన్ ప్రకటించింది. వచ్చేనెల 20 వ తేదీనుండి సత్యాగ్రహం ప్రారంభించాలని తీర్మానించింది.

ఇంజనీరింగ్ ఎగుమతులకు నష్టం

రూపాయి విలువ తగ్గింపు ఫలితంగా

కలకత్తా, జూలై 9

రూపాయి విలువ తగ్గింపు ప్రకటన జరిగి ఎగుమతి ప్రోత్సాహక పథకాలు విరమింపబడిన ఫలితంగా దేశీయ యింజనీరింగ్ సరుకుల ఎగుమతికి, పెద్ద విఘాతం యేర్పడింది అని ఆ పరిశ్రమకు సంబంధించిన ఎగుమతుల ప్రోత్సాహక సమితి అధ్యక్షులు శ్రీ రాజ్‌ఘరియా నిన్న యిక్కడ చెప్పారు.

రూపాయి విలువ తగ్గింపు అమలులోకి వచ్చి నెలరోజు లవుతున్నా, యింజనీరింగ్ పరిశ్రమ ఎగుమతులకోసం ప్రత్యామ్నాయ పథకమేదీ రూపొందింపబడలేదు. ఇందువల్ల మన ఎగుమతి లక్ష్యానికి పెద్ద దెబ్బ తగులుతుంది అని ఆయన చెప్పాడు.

(8 వ కాలం తరువాయి)

చేయుటకు ప్రభుత్వం తక్షణచర్యలు తీసుకోవాలి.

3. జిల్లాప్యవసాయ శాఖవారి వద్దనున్న బోరింగు పెట్టులు, ప్రవేటు బోరింగు పెట్టులను సమీకరించి ప్రతిగ్రామంలోను కొన్ని దాపుల బోరింగు చేయుటకు పూనుకోవాలి. ఇది అత్యవసర కార్యక్రమంగా చూడాలి.

4. వ్యవసాయ మోటారులకు పనులు మానుటకు లోట్టు నిర్మాణం, పైపుల ఇరిగేషన్ పనులు, వరదకట్టలు బలపరచు కార్యక్రమం చేపట్టాలి.

5. మారుమూల ప్రాంతాలలో ఎరువుల సప్లయి చేయుటకు చర్యలు తీసుకోవాలి.

6. రైతులకు, వ్యవసాయ కూలీలకు దీర్ఘకాలికమైన అప్పులివ్వాలి.

7. శిస్తులను, పాత బకాయిలను వాయిదా వేయాలి.

8. ప్రతి గ్రామంలో చౌక డిపోలు యేర్పాటు చేయాలి.

9. మూసార పరిశోధనకు యేర్పాటు.

10. పెట్టు ప్రాంతాలకు విద్యుచ్ఛక్తిని వ్యాపింప చేయుట.

మైసూరు-మహారాష్ట్రసరిహద్దు సమస్యపై ట్రిబ్యునల్ ఏర్పాటు

మహారాష్ట్ర అఖిలపక్ష సభ సూచన

పూనా, జూలై 9

నేడిక్కడజరిగిన ఇష్టాగోష్ఠి సమావేశంలో మహారాష్ట్రలోని ప్రతిపక్షాల అగ్రనాయకులు ఏకాభిప్రాయానికి చెందని ప్రముఖులు, మైసూరు, మహారాష్ట్ర సరిహద్దు వివాదాన్ని సత్వరమే మధ్యవర్తిత్వానికి నివేదించాలనే అభిప్రాయాన్ని ఏకగ్రీవంగా వ్యక్తంచేశారు.

ఈ సమస్యను కాంగ్రెస్‌పార్టీ స్థాయిలో గాక, కేంద్రప్రభుత్వ స్థాయిలో పరిష్కరించాలనే అభిప్రాయాన్ని ఈ సమావేశం వ్యక్తం చేసింది.

భారతదేశం ఫెడరల్ రాజ్యాంగమైన కారణంగా అంతర్రాష్ట్ర వివాదాలన్నింటినీ ఫెడరల్ స్థాయిలో పరిష్కరించాలని సభ్యులు గట్టిగా అభిప్రాయపడ్డారని తెలుస్తున్నది.

సరిహద్దు వివాద పరిష్కారానికి నియమించబడే ఏకసభ్య కమిషన్ ఏ ఏ అంశాలను పరిశీలించవలసి వుంటుందో ఒక అంగీకారానికి రావలసిందిగా మహారాష్ట్ర మైసూరు ముఖ్యమంత్రులను ఆహ్వానిస్తూ కాంగ్రెస్ పార్లిమెంటరీ కమిటీ చేసిన నిర్ణయాన్ని గురించి చర్చించేందుకు సంపూర్ణ మహారాష్ట్ర సమితి రేపటినుండి ఇక్కడ రెండు రోజులపాటు సమావేశం కానున్నది. ఈ సమితి వివిధ ప్రతిపక్ష నాయకులను, ప్రముఖులను ఆహ్వానాలను పంపింది

సమితి ఆహ్వానంపై సమావేశానికి హాజరైన ప్రముఖ నాయకులలో భారత కమ్యూనిస్టుపార్టీ అధ్యక్షులు శ్రీ యస్. ఎ. డాంగే, సంయుక్త సోషలిస్టు పార్టీ అధ్యక్షులు శ్రీ యస్. యం. జోషి, ప్రముఖ మహారాష్ట్ర నాయకులు శ్రీ సేనాపతి బాపట్, మహారాష్ట్ర ఏకీకరణ సమితి ప్రతినిధులు ఉన్నారు.

ప్రజా సోషలిస్టు పార్టీ అధ్యక్షులు శ్రీ యస్. జి. గోరే సమావేశానికి రాలేకపోయినందున, ఆయన తరపున శ్రీ యస్.పి. నిమాయ్ సమావేశంలో పాల్గొన్నారు.

సమావేశానికి పూనా మేయర్ శ్రీ బి.కె. కిర్లకర్ అధ్యక్షత వహించారు. జనసంఘ ప్రతినిధు లెవ్వరూ సమావేశానికి హాజరు కాలేదు.

సమావేశానికి కాంగ్రెసు వాదులు కొందరు హాజరయినప్పటికీ, కాంగ్రెసు పార్టీ సమావేశంలో అధికార హోదాలో పాల్గొనలేదు. పూనా విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు శ్రీ డి. ఆర్. గాడ్గిల్, సర్వోదయ నాయకులు శ్రీ టి. ఆర్. దివాకర్‌లు సమావేశానికి హాజరయినవారిలో ఉన్నారు.

సమావేశానంతరం సంపూర్ణ మహారాష్ట్ర సమితి ప్రధాన కార్యదర్శి శ్రీ కె. యస్. తిలక్ ఒక అధికార ప్రకటన విడుదలచేస్తూ 1956 రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ కమిషన్‌ను సంయుక్త మహారాష్ట్ర పరిషత్ సమర్పించిన విజ్ఞప్తి పత్రంలో సూచించిన పద్ధతుల్లో రాష్ట్రాల సరిహద్దు వివాదాలను కేంద్ర ప్రభుత్వం పరిష్కరించాలనే అభిప్రాయాన్ని సమావేశం ఏకగ్రీవంగా వ్యక్తం చేసిందని తెల్పారు.

మైసూరు ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్పతో చర్చలు జరిపేటప్పుడు మహారాష్ట్ర ముఖ్యమంత్రి సంయుక్త మహారాష్ట్ర పరిషత్ సూత్రీకరణలను అమలు పరచాలని పట్టుపట్టాలని సమావేశం నిర్ణయించినట్లు ఆయన తెల్పారు.

మైసూరులో వున్న మరాఠీ భాష మాట్లాడే ప్రాంతాలను మహారాష్ట్రలో, మహారాష్ట్రలో ఉన్న కన్నడ భాష వాడుకలో వున్న ప్రాంతాలను మైసూరులో చేర్చాలని కేంద్ర ప్రభుత్వాన్ని అర్థించేందుకై మహారాష్ట్ర శాసనసభ ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటుచేయాలని సమావేశం కోరిందన్నారు.

మహారాష్ట్రలోని కన్నడ ప్రాంతాలను వెన్వెంటనే మైసూర్‌లో చేర్చాలని కేంద్రాన్ని రాష్ట్రప్రభుత్వంకోరాలని సమావేశంకోరింది అని ఆయన చెప్పారు.

సరిహద్దు వివాదంపై శ్రీసేనాపతి బాపట్‌కు ప్రధాని లేఖ

బొంబాయి, జూలై 9

మహారాష్ట్ర - మైసూరు సరిహద్దు వివాదంపై ఏకసభ్య కమిషన్ తన పనిని త్వరలోనే ప్రారంభిస్తుందని తాను ఆశిస్తున్నానని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి, ప్రముఖ మహారాష్ట్ర నాయకులు శ్రీ సేనాపతిబాపట్‌కు పంపిన లేఖలో తెలిపారు. ప్రధాని ఈ లేఖను ఆయనకు జులై 7 న పంపారు.

కమిషన్ నిర్ణయంలో మార్పు సమస్య లేదనికూడా తెలిపారు.

వర్షాభావంవల్ల వరంగల్ జిల్లాలో కాటక పరిస్థితి

తక్షణం జిల్లా పరిషత్‌ను సమావేశపర్చాలని

ఛైర్మన్‌కు శాసన సభ్యులు శ్రీ మోహనరావు లేఖ

వరంగల్, జూలై 9

వర్షాభావం మూలంగా జిల్లాలో ఏర్పడిన కాటక పరిస్థితుల నివారణకు తగు చర్యలు గైకొను నిమిత్తం వెంటనే జిల్లాపరిషత్ సభను సమావేశపరచాలని ఛైర్మన్‌ను కోరుతూ శాసనసభ్యులు శ్రీ ఎస్. మోహనరావు కోరారు.

వారు ఛైర్మన్‌కు వ్రాసిన ఉత్తరంలో యిలా వుంది:

"మనజిల్లాలో భీకరమైన క్షామపరిస్థితులు ఏర్పడినవనే సంగతి మీరు గుర్తించే వుంటారనుకుంటాను. పశువులు మేతలేక పంచల సంఖ్యలో చస్తున్నవి. మనుష్యులు పనులులేక తిండిలేక కటకట మాడుతూ వస్తులుంటున్నారు.

వేసిన విత్తనం భూమిలోనే పొట్లుపోయినది. మొక్కలు మాడిపోయినవి. ఇప్పటి వరకు వర్షాలు లేవు. మనకు విత్తనంమాత్రమే కాని ప్రాంతాలు చాలా వున్నవి. అనేక గ్రామాలలో త్రాగటానికి దాపుల్లో నీరు లేదు. నాట్లు ఎండిపోతున్నవి. కిర్సనాయిల్ ఇంజన్లకు దొరకటంలేదు. కరెంటు కొరత చెప్పనలవి కాకుండావుంది. ఎటు చూచినా అగమ్య గోచరంగా వుంది. ప్రజలు నిరాశ నిస్పృహలతో ఆరుచేతిలో ప్రాణాలు పెట్టుకొని ఆకాశంవైపు ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం తమను రక్షించే భాధ్యత పెద్దఎత్తునతీసికొని పశువులు, ప్రజలు దావకుండా తిండికి ఇబ్బంది లేకుండా చేస్తుందనే ఆశతో చూస్తున్న సమయంలో మన జిల్లాపరిస్థితి యీ తీవ్రమైన పరిస్థితులను గమనించి తాచే అత్యవసర సమావేశాన్ని పిలువగోరుతాను.

పరిస్థితుల నివారణకు ప్రభుత్వం వెంటనే కదిలి తగినసహాయ చర్యలను తీసుకోవాలనికోరుతూ శాసన సభ్యులు శ్రీ వెల్లంకి విశ్వేశ్వరరావు ముఖ్యమంత్రికి ఒకవిజ్ఞప్తి నందజేశారు.

"కృష్ణాజిల్లాలో ఏజయవాడ తాలూకా పశ్చిమ నందిగామ, జగ్గయ్యపేట, నూజివీడు, తిరువూరు తాలూకాలు, గన్నవరం తాలూకాలో కొంతభాగం వర్షాభావంపై ఆధారపడియున్నవి. ఈ తాలూకా భూములన్ని చెరువులక్రింద నే సాగుఅవుతాయి. ఈతాలూకాలో నీటిపారుదల ప్రారంభంలో చెరువుగా అక్కడక్కడ కొట్టిపాటి వర్షం పడింది. కొన్ని ప్రాంతాలలో యింతవరకు ఒక్క వర్షపు చినుకుకూడా రేయ. చాలా ప్రాంతాలలో పునాస పంటలు వేయలేదు. ప్రారంభంలో పడిన జల్లులకు అక్కడక్కడ వేసిన వేరుశనగ మొలకలు పైపులు పొట్టగా మాడిపోతున్నవి. పని విత్తనాలన్నీ పుట్టిపోయాయి. మొలకెత్త లేదు. బోరింగు దాపుల క్రింద పోసిన నారుమడ్లు ఎలక్ట్రిసిటీ సప్లయిలేక పోవుట వలన పూర్తిగా ఎండి పోయాయి.

పోరంగా వున్న పెట్టుప్రాంతాల పరిస్థితులను ఆదుకొనుటకు ప్రభుత్వం వెంటనే కదలి తక్షణచర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

1. ప్రభుత్వం విత్తనాలు సేకరించి సమితులద్వారా రైతాంగమునకు విత్తనాలు సరఫరా చేయుటకు సిద్ధంగా వుంచాలి.

2. శక్తిగ్రామం పెట్టుగ్రామాలు అందమీగత 6 కొ రాలుపై

కృష్ణాజిల్లా పెట్ట ప్రాంతాల్లో:

తక్షణ సహాయ చర్యలను ప్రభుత్వం చేపట్టాలి

ముఖ్యమంత్రికి శాసనసభ్యులు శ్రీ విశ్వేశ్వరరావు విజ్ఞప్తి

హైదరాబాద్, జూలై 9

కృష్ణాజిల్లా పెట్ట ప్రాంతాలలో వర్షాభావం మూలంగా ఏర్పడిన

విశాలాంధ్ర

ప్రజలపట్ల విధ్యుక్తధర్మం విస్మరించిన మంత్రులు

మంత్రి పదవి లధిష్ఠించిన కాంగ్రెస్ నాయకులు అసాధారణమైన మతిమరపైనా వుండాలి, నిన్న తామన్న మాటలు నేడెవరికి జ్ఞాపకం ముంటుందిలెమ్మనే ధీమా అయినా వుండాలి. ఈ రెంటిలో ఏదో ఒకటి లేకుంటే, లక్షలాది ప్రజలకు సంబంధించిన ముఖ్య విషయాలపైన నైతం వాళ్లు రోజు కొకటి చొప్పున చేసే ప్రకటనలు సమన్వ యించుకోలేము.

జాయింట్ పట్టాల విభజన బిల్లునుశాసనసభలోప్రవేశపెడుతూ రెవెన్యూమంత్రి శ్రీ రామచంద్రారెడ్డి శాసనసభకు చేసిన వాగ్దానమేమి? అదే సమస్యపై నిన్న శాసనసభలో కమ్యూనిస్టు సభ్యులడిగిన ప్రశ్నలకు ఇచ్చిన సమాధానమేమి?

జాయింటు పట్టాలవల్ల వేలాది రైతాంగానికి, తక్కావీ అప్పుల విషయంలోను, పన్నుల వసూలులోను జరుగుతున్న అన్యాయాన్ని గురించి, వారుపడుతున్న ఇబ్బందులనుగురించి ఎన్నోసంవత్సరాలుగా సాగుతున్న ఆందోళన ఫలితంగా ప్రభుత్వం జాయింట్ పట్టాల విభజనబిల్లును శాసనసభలో ప్రవేశపెట్టింది.ఇందుకుఅన్నిపార్టీలుహర్షం ప్రకటించాయి; అయితే దాన్ని సత్వరంగా అమలు జరపడమనేదే ప్రధాన విషయమనీ, ఇందుకు ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని కోరాయి. మొత్తం రాష్ట్ర మంతటా జాయింట్ పట్టాలను విడగొట్టే పని రెండేళ్ళలో పూర్తి చేస్తామనీ, ఇందుకుఅదనపు సిబ్బందిని త్వరలో నియమిస్తామనీ, శ్రీరామచంద్రారెడ్డి వాగ్దానం చేశారు. ఈ మాటలు ఏదోబహిరంగ సభల్లో అన్నవికాదు శాసనసభలో అన్నమాటలు, శాసనసభ రికార్డులో వున్న మాటలు.

మంత్రి సూచించిన వ్యవధినిబట్టి ఇప్పటికి సగం పని పూర్తి కావలసివుంది. కాని నిన్న శాసనసభలో మంత్రి ఇచ్చిన సమాధానం విన్న తరువాత ఈ పథకం ఇంకా బాల్యారిష్టాలదశను దాటలేదని రూఢిఅవుతున్నది. ఎందుకంటే,ఈ సమస్య ఇంకా రెవిన్యూబోర్డుకు మంత్రికి జరుగుతున్న ఉత్తర ప్రత్యుత్తరాల నడుమ చిక్కుపడి వుంది.ఈ పథకాన్ని ప్రయోగాత్మకంగా రెండుజిల్లాలలోఅమలుజరపాలనిరెవిన్యూబోర్డుసూచించగా,తాను ఆంధ్ర ప్రాంతంలో అన్ని జిల్లాలలోనూ, మెదక్ జిల్లాలోనూ ఈ పని జరగాలనీ అందుకు అవసరమయిన ప్రతిపాదనలు పంపవలసిందిగా రెవిన్యూబోర్డును ఆదేశించారట.

తుదకు మంత్రిగారు తేల్చిందేమంటే, ఈపనిఇప్పట్లో అయ్యేది కాదు; పని పూర్తిచేయడానికికనీసం నాల్గు సంవత్సరాలు పడుతుంది.

"ఇదిగో అదనపు సిబ్బందిని నియమిస్తున్నాం, పని ప్రారంభం కాబోతున్నది"ని కొన్ని నెలల క్రితం బల్లగుద్ది చెప్పిన మంత్రి "ఈపనికి పూనుకొనడానికి అదనపు సిబ్బంది ఎంతమంది కావాలో అంచనా వేయవలసివుంది" అనే దాపుడుమాట చల్లగాచెప్పు తున్నారు.

ఉక్కు ఫ్యాక్టరీ విషయంలోనూ, జల విద్యుత్ ప్రాజెక్టుల విషయంలోనూ బాధ్యతను కేంద్ర ప్రభుత్వంపైననో, లేక విదేశీ మారకద్రవ్యలోపంపైననో, రేపు సాంకేతిక నిపుణులకొరతపైననో నెట్టివేయుచున్నారు. కాని కేవలం రెవిన్యూశాఖలోని మా మామలు సిబ్బందిని పెంచుకోవడంద్వారా, సులభంగా నెరవేర్చగల ఈ పనికి అదిలోనే హంసపాదు తెచ్చుకోవడం ఇంత జాప్యమెందుకు? ప్రభుత్వ అసమర్థతా, ప్రజల ఇబ్బందుల పట్ల ప్రభుత్వ ఉపేక్షత ప్పఇందుకు మరేకారణం కనిపించదు

ఇప్పుడీ పథకాన్ని పాక్షికంగా అమలు జరపడానికి మంత్రి

పారిశ్రామిక పట్టణం ఆదోనిలో అనధికార రేషనింగ్‌ను పెట్టాలి

కర్నూలుజిల్లా కలెక్టర్‌కు వివిధ రాజకీయపక్షాల సంయుక్త విజ్ఞప్తి

ఆదోని, జూలై 8

పారిశ్రామిక పట్టణమైన, లక్ష జనాభాను మించిన, ఆదోనిలో అనధికార రేషనింగును తక్షణం ప్రవేశ పెట్టాలని పట్టణంలోని వివిధ రాజకీయ పక్షాలవారు జిల్లా కలెక్టర్‌కు విజ్ఞప్తి సందజేశారు.

కర్నూలుజిల్లా కలెక్టరు శ్రీ నటరాజన్ గారు ఆదోనికి జూలై 1 వ తేదీన వచ్చిన సందర్భంగా తాలూకాఫీసులో పట్టణ రాజకీయ పార్టీలు, కార్మిక సంఘాలు కలసి సంయుక్తంగా మెమోరాండమును ఇచ్చినవి.

మెమోరాండంలో జిల్లా రైతు సంఘ కార్యదర్శి శ్రీ ఎస్. రామకృష్ణారెడ్డి (అడ్వకేట్), పట్టణ కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ కె. అంజనేయులు, లేబర్ యూనియన్, కాటన్‌మిల్ వర్కర్సు యూనియన్‌లకు అధ్యక్షులైన శ్రీ యస్. రామచంద్రారెడ్డి (అడ్వకేట్), మార్చిస్టు కమ్యూనిస్టుపార్టీ నాయకులు, వర్కర్సు యూనియన్ అధ్యక్షులు అయిన శ్రీ యం. వీరన్న, పట్టణ స్వతంత్రపార్టీ కార్యదర్శి శ్రీయం. పరశేగౌడ (అడ్వకేట్), స్టాటిక్ ఎస్. ఎస్. పి. నాయకులు దాక్షరు లక్ష్మణ్, పాత కాంగ్రెసు వాది శ్రీ కె. బలరామ్‌సింగ్‌గార్లు సంతకాలు చేశారు. అందరూ స్వయంగా పాల్గొని మెమోరాండం సమర్పించారు.

పట్టణంలో అనధికార రేషనింగును సక్రమంగా పెట్టాలని, యిప్పుడున్న చక్కెర కార్డులు సక్రమంగా అందరికీ అందలేదని, డీలర్ల వద్దనే కొన్నికార్డులు పుంచుకొని వాటికి యివ్వనట్లుగా బిల్లు వేసుకొని ఆ ధాన్యమును బ్లాకులో అమ్ముకున్నారని తెలియజేశారు. బాడుగ ఇండ్లలో వున్నవారికి కార్డులు యివ్వక స్వంత యింటివారే ఉపయోగించుకొంటున్నారని, గుడిసెలలో వున్నవారికి అసలే కార్డులులేవనీ, అదేగాక కిరసనాయిలు కూడా సక్రమపంపిణీ జరుగుటలేదని విన్నవించారు. అందువల్లయిస్తున్నచక్కెరకార్డులను రద్దు పరచి వేరేకొత్తకార్డులమయిచ్చి అనధికార రేషనింగును అమలుజరపాలని. ఆ కార్డులపైన నేకిరసనాయిలు కూడా సప్లయిచేయించాలనికోరారు.

మెమోరాండమునకు సమాధానంచెబుతూ, కొత్తకార్డులు ప్రింట్ చేయుచున్నామని అంతవరకూ ప్రతి డిపోలోను, ప్రతి పనికి రోజుకు 2 కిలోల వంతున వచనలో వచ్చిన చక్కెరను పంచుతామని, ఇప్పుడున్న 20 డిపోలు కాక ఇంకా 10 డిపోలుపెంచి బ్లాక్కు బ్లాక్కు డిపోచొప్పున, పెట్టిస్తానని ప్రతినిధివర్గానికి కలెక్టరు తెలియజేశారు.

తాలూకా ఆఫీసువద్దకు 5 వందల మంది ప్రజలువచ్చి కార్డులు యిప్పించమనికోరారు.

కరెంటు కోతవల్ల ఆదోని మిల్లు కార్మికుల నిరుద్యోగ భయం

ఆదోని, జూలై 8

కర్నూలుజిల్లా ఆదోనిలో పెద్ద నూలు మిల్లులు మూడూ. పనికొన్ని జిన్నింగ్ ఫ్యాక్టరీలు, అయిలుమిల్సు వగైరాలు వున్న సంగతి అందరికీ తెలుసు. దాదాపు 20 వేల మంది పిటిలో పని చేస్తూ జీవిస్తున్నారు. రోజురోజుకు కరెంటు కోత అన్నది యీ పట్టణానికి విపత్సమపరిస్థితినితెచ్చి చేయుచున్నది.

ఇప్పుడు కొత్తగావచ్చిన ఆర్డరుప్రకారం నూటికి నూరుశాతం కరెంటు కోత అన్నది ఒకటి. అది అన్నట్లే వెంబా మిల్లులో అసలు జరుపుతున్నారు. నిన్న కోటారి, రాయలసీమ మిల్లులలో 2 వ షిఫ్టు, 3 వ షిఫ్టు పనిచేయక ఆగిపోయాయి. ఇలా ఆయితే బాలామందికార్మికులునిరుద్యోగంపాలవుతారు

ఇ.ఎస్.ఐ. ఉద్యోగుల సమ్మె: కార్మికులకు కలిగే ఇబ్బందులు

ఆదోని, జూలై 8

కర్నూలుజిల్లా ఆదోనిలోని స్టేటుఇన్సురెన్సు కార్పొరేషన్ లోకల్ ఆఫీసులోని కేంద్రప్రభుత్వ ఉద్యోగులు వారి సంఘ పిలుపుననుసరించి ఒకవారం నిరాహారదీక్షపూనారు. ఆఫీసులోయున్న 14 మందిలోపనగా 7రోజులు క్రమము ప్రకారం నిర్ణయించుకొని 13 మంది నిరాహారదీక్ష కొనసాగిస్తున్నారు.

దీనివల్ల రోజుకు 35 మందికంటేఎక్కువమంది కార్మికులకు సిక్‌లీవు జీతం బట్టాలు జమగుటలేదు. అందువల్ల రోజూ లోకల్ ఆఫీసువద్ద చాలా అలజడి జరుగుచూపుంది.

రాయలసీమ కంటూ యిదే లోకల్ ఆఫీసుపుంది కార్మికులకు బట్టాలు జరుగాలి. అందువల్ల బట్టాలు అగిపోవుటవల్ల గుంతకల్లు, రేణిగుంట, పట్టణాలోట్లనుండి బయలుదేరివచ్చిన కార్మికులు చాలా దాపరిపడుచున్నారు. రెండు మూడు రోజులున్నా పనులు చేతికి రావు. అక్కడి పరిస్థితుల్లో కార్మికులు గైరుహాజరుగుట జీతం కోత.

కావున ప్రభుత్వం వెంటనే వారికోర్కెలు సున్నింపి త్వరలో యీ లోకల్ ఆఫీసులో పని త్వరగా జరుగేట్లు చూడాలి. లేదంటే కార్మికులు రోజుల తరబడి ఆఫీసుముట్టా తిరిగి నిరాశచెందుట చేతికి రాకుండానే వెళ్ళిపోతున్నారు. ఏకీకాలు ఏలాంటి పరిస్థితి కలుగుచున్నదో చెప్పనక్కరలేదు.

'కత్తెర' జాతివారిని విముక్త జాతుల పట్టిలో చేర్చాలి

రిక్లమేషన్ ఆఫీసర్‌కు 'కత్తెర' జాతి వినతి

కావలి, జూలై 8

నెల్లూరు జిల్లా రెవిన్యూ రిక్లమేషన్ ఆఫీసరు శ్రీ పుంతా నరసింహారావుగారు ప్రజల కోరికపై దాగోలు పజనాకప్పు రాళ్ళు తిప్పు సెటిల్‌మెంటునందు నివసిస్తున్న మాజీ నేరస్థ జాతుల యిక్కట్లను పరిశీలించుటకు జూలై 2 న విచ్చేశారు. మాజీ నేరస్థ జాతులైన కత్తెర, ఎఱకల కులాలవారు (పమారు నాల్గువందల వైబడి తమ కోర్కెలను తగ్గించివిధంగా వివరించారు.

"కత్తెర" అనునది కులముగాదు. గనుక, కేటులు కత్తిరించుటచే కత్తెరవారనివచ్చినది గాని కులంమాత్రం "దాసర".దీనికి స్వాతంత్ర్యము వచ్చిన దగ్గరనుండి యింతవరకు ఏలాంటి వ్యాధి, ఉద్యోగ సౌకర్యము లు కల్పించలేదు. దీనికి కారణము యెరుకలు, కత్తెర అను జాతులు ఒకే జాతులని అధికారులు అభిప్రాయ పడుచున్నారు. అందువలన కత్తెర అను కులమును షెడ్యూల్డు కులములు, షెడ్యూల్డు జాతులు, వెనుకబడిన జాతులు, ఆర్థికగల కమ్యూనిటీస్ జాతుల జాబితాలో చేర్చబడలేదు. కనుక యిప్పుడు విముక్త జాతుల జాబితాలో నున్న "దాసర" అను కులమున వ్రాతెట్టులో (కత్తెర) అని వ్రాసినచో పరిస్థితులు చక్కబడగలవు.

తర్వాత వారు శ్రీ ఏలేశ్వరపు రామచంద్ర శాస్త్రి, పోలీసు ఆఫీసరు, మదరాసు రాజధాని 1916 లో "క్రిమినల్ ట్రైబ్సు" అను పుస్తకమునుచ్రాసి దెబ్బొట్టి ఇనస్పెక్టరు జేటు శ్రీ సి. బి. థామస్‌గారికి అంకితముచేసిన పుస్తకమును యిచ్చి దానిలో, దొంగ - దాసరులు, కత్తెరల చరిత్రను అవగాహన చేసుకొని జిల్లాకలెక్టరుకు నివేదింపగోరారు.

"యీయన సంవత్సరం కష్టపడ్డాక తిప్పు సంపున్న నిత్రగుంట రిహర్సెటరీ సెటిల్‌మెంటు స్కూలులో పిల్లలకు గుర్తులు, ప్రభుత్వ నిర్ణయ పాఠ్యపుస్తకములు. నోటు పుస్తకాలు, పలకలు, బలపాలు ఇవ్వలేనని ఈనిర్లక్ష్యతకు కారణం వివరించగోరినారు. ఈ సంవత్సరం వెంటనే పై పుస్తకములు సకాలముగా యిచ్చి, ప్రభుత్వం మా జీ నేరస్థజాతుల పురోభివృద్ధికి కేటాయించుచున్న ధనమును సక్రమ కార్యాచరణలో వినియోగించ గోరినారు.

స్వాతంత్ర్య వచ్చి 19 సంవత్సరాలు అయినా మాజీ నేరస్థ జాతులకు కలిగించుచున్న సమపాయములు — గృహ వసతి, భూవసతి, ఎద్దులు, ఇండ్లు, నాగళ్ళు, గడ్డపారలు మొదలగునవి యింతవరకు కల్పించబడలేదని, కనుక తక్షణం పై వాటిని సంజూరు చేయగలందులకు కోరినారు. మాజీ నేరస్థజాతులకు యివ్వబడిన శివాయి భూములకు ఎత్తున పున్న నిల్లివాగు, రామన్న చెర్వు వానలవలన నిండి కట్టలుతెగి నాకు 15 రోజుల నుండి 25 రోజులవరకు మునిగి వుంటుటచే నాకు బుర్రిపోతున్నదని అయినా శిస్తులు కట్టుట తప్పులేదని తెలిపారు.

అందువలన ప్రభుత్వం మాజీనేరస్థ జాతుల క్షేమం నిమిత్తం చూచుటలో శ్రద్ధ పుర్నట్లయితే యిచ్చట ప్రభుత్వ మోటారు ఫ్యాక్టరీని కట్టించి అందులో మాజీనేరస్థ జాతులకు పని కల్పించినచో ఇటు సంఘమునకు అనర్థకం. అటు ప్రభుత్వమునకు శ్రమ తప్పుటకుంనని కోరారు.

ఈ విషయములను రిక్లమేషన్ ఆఫీసరు శ్రద్ధగా వ్రాసుకొని జిల్లా కలెక్టరుకు, ప్రభుత్వమునకు వెంటనే సంపెదనని. ఈ విషయంలో శాయశక్తులా కృషి చేయుచునని వాగ్దానం చేశారు.

రిక్లమేషన్ ఆఫీసువద్దకు శ్రీ వసంతం, శ్రీ చుట్ల కొండయ్య, శ్రీ కె. ప్రభాకరావు గారల నాయకత్వాన 400 మంది స్త్రీ పురుషులతో రాయబారం జరిగింది.

యనమదుర్రు నావ ప్రమాదం వివరాలు

భీమవరం, జూలై 8

భీమవరం తాలూకా యనమదుర్రు మధుగుగుల్వాలో మొన్న జరిగిన పడవ ప్రమాదంగురించి మరికొన్ని వివరాలు ఇప్పుడు తెలుస్తున్నాయి.

భీమవరం సంచితోక తిప్పు గ్రామమునకు వెళ్ళే పడవమీద కూలీలు, బుధవారం సంత చేసుకొనివెళ్లి మరికొందరు బ్రతికృష్ణమూర్తి నావమీద ప్రయాణిస్తున్నారు. నావ కొంత దూరం వెళ్ళేసరికి గాలివాన వచ్చుచున్నందు వలన తెరచాప దింపివేశారు. తాడుపట్టుకొని ఒడ్డునుండి ఒకడు లాగుకొని వెళ్ళుచున్నారు. సుడిమొకడు చుక్కాని పట్టుకొని నావనుసరుపుచుండగా, గాలి, వర్షం ఎక్కువైనదట. నావ ఒడ్డుకుపట్టి పనుష్యులను దింపివేయుటకు ప్రయత్నించుచుండగా పెద్ద సుడిగాలి వీచి నావ మునిగిపోయినది. దానిని నడిపే పనుష్యుల కంట్రోలు సుంచి నావ తప్పిపోయినది. నావ మునిగిపోయినందున మొత్తం 12 మంది పనుష్యులు చనిపోయారు. అందులో 30 మంది వరకు వున్నారు. మిగిలిన వారు ఒడ్డు చేరుకొన్నారు. చనిపోయిన వారిలో 7 గురు స్త్రీలు, పురుషులు ముగ్గురు. పిల్లలు ఇద్దరు నర్సాపురం సబ్ కలెక్టరు, డిప్యూటీ పోలీసు సూపరింటెండెంటు తణుకు ఎస్. డి. ఓ. లు జరిగారంగ విచారణ జరిపినారు.

మధుగుగుల్వాలోని శవములను వలలువేసి వెదకించి లైదు తీయించారు. ప్రయాణీకుల సామానులు, శవముల మీదనున్న వస్త్రములు నావను కూడా పోతిమువారు స్వాధీనపరచుకొన్నారు. పడవ నడిపే ఆసామీలను అరెస్టు చేశారు.

నావ మునిగిపోయిన సమయం 6 వ తేదీ మధ్యాహ్నం 3.4 గంటల మధ్య. యనమదుర్రు రేవుకి ఒక ఫర్లాంగు దూరంలో నావ మునిగిపోయింది.

శవములను గుర్తుపట్టినబంధువులకు వాటి నిచ్చారు.

పడవ మునిగి పోయినప్పుడు ప్రమాదం నుండి ఒక పల్లెయుకు బావాపు 16 మందిని రక్షించినదని చెప్పుకొంటున్నారు. పడవ ఆసామీ కూడా రెండు చేతులపైన ఒక స్త్రీని పట్టుకొని ఈదుకొంటు వస్తున్న దేల్చి కాపాడినాడు. (వి. వి.)

బస్ ప్రొడక్ట్స్ ఎంప్లాయీస్ యూనియన్ స్థాపన

హైదరాబాద్, జూలై 8

స్థానిక బస్సు ఉత్పత్తి కార్మికులు జూలై 6 వ తేదీన సమావేశమై హైదరాబాద్ బస్ ప్రొడక్ట్సు ఎంప్లాయీస్ యూనియనుస్థాపించుకున్నారు. శ్రీ కె. యస్ మహేంద్ర అధ్యక్షులుగాను, శ్రీ మహమ్మద్ సర్దార్ ఉపాధ్యక్షులుగా, శ్రీ పి. రాజన్‌బాబు ప్రధాన కార్యదర్శిగా, శ్రీ రాణి సంయుక్త కార్యదర్శిగాను, శ్రీ బాబుమియా అర్థసాధకుడు కార్యదర్శిగా, శ్రీ మహమ్మద్‌ఖాన్ కోశాధికారిగా కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు. యూనియన్ రిజిస్ట్రేషన్ కొరకు దరఖాస్తు పెట్టుకున్నారు.

వెంటనే ప్రభుత్వం కనలి యీ సమస్యను పరిష్కరించాలి అని పట్టణ కార్మిక సంస్థలు కోరుకున్నాయి. (వి. వి.)

ఆర్.టి.సి. సిబ్బందిపై అధికారుల ఒత్తిడి

శాంతియుత ఆందోళనను దిగక తప్పదని కాచిగుడ సభలో పలువురి హెచ్చరిక

హైదరాబాదు, జూలై 8

ఆర్. టి. సి. సిబ్బందిపట్ల అధికార్లు ఒత్తిడి విధానాన్ని అవలంబిస్తూ, ఒప్పందాలను క్రమశిక్షణా నిబంధనావళినికూడా అమలు జరుప నిరాకరిస్తున్నారనీ, ఈ విధానాన్ని తిప్పికొట్టడానికి కార్మికులు శాంతియుత ఆందోళనను చేపట్టక తప్పదనీ హైదరాబాద్ సిటీ యూనియన్ జూలై 15 వ తేదీన జరిపిన నిరసన దిన సందర్భంగా కాచిగుడ సభలో పలువురు వక్తలుద్ఘాటించారు.

సభను యూనియన్ అర్థసాధకుడు కార్యదర్శి శ్రీ దాసాజీ ఆఫీసు అధ్యక్షత వహించారు.

ఆర్. టి. సి. అధికారులు సహాయ నిరాకరణ పైఖరి అవలంబిస్తున్నారనీ. రోజువారీ అవసరాలకు కూడా కార్యాలయ ఆందోళన చెయ్యవలసిన వస్తూందనీ సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ ఆర్. వి. రంగారావు తెలియజేశారు. సాధారణంగా డిపో మేనేజర్లు అధికారాన్ని దుర్వినియోగ పరచి, కార్మికుల్ని శిక్షిస్తున్నారనీ డిపో మేనేజర్లను యిష్టమైన అసాధారణ అధికారాలకు వ్యతిరేకంగా ఆర్. టి. సి. యూనియన్ రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాన్ని సదస్సునానికి నిర్ణయించబోతున్నదనీ ఆయన చెప్పారు. ఆర్. టి. సి. పట్టణోద్యోగుల న్యాయ సమ్మతమైన కోర్కెలను సాధించడానికి అవసరమైన దర్యాప్తుండనీ, కేంద్ర సంఘం తీసుకొంటుందని కూడా చెప్పారు.

అధికార్లు ప్రమోషన్ నిబంధన్లిని అనుసరించక, సీనియర్ కండక్టరును ప్రమోషను నిరాకరించి, జూనియర్లని జిల్లాల్లో ప్రమోషన్ ఉద్యోగాల్లో నియమిస్తున్నారనీ ప్రచార కార్యదర్శి శ్రీ యం. యం. హుస్సేన్ తెలియజేశారు. ఆఫీసు ప్రవర్తనకారి అంటే పుష్కలమైన వ్యవహరించడమే అందుకు కారణమనికూడా ఆయన అన్నారు.

అధికారుల వైఖరిలో మార్పురాకపోతే, ఆర్. టి. సి. యితర రివిజన్లలోకూడా ఆందోళన ప్రారంభించాల్సి వస్తుందని ప్రాంతీయ ఉపాధ్యక్షులు శ్రీ.యస్. అబ్రహాంఅన్నారు.

గుర్తింపబడిన సంఘాన్ని బలహీన పరచాలనే ఉద్దేశంతో ప్రజాస్వామిక ట్రేడ్ యూనియన్ హక్కులు కూడా లేకుండా చెయ్యాలని అధికార్లు ప్రయత్నిస్తున్నారని చెప్పారు.

ప్రభుత్వ రంగంలోని యీ పరిశ్రమలో ఒప్పందం గడువు సమ్మె జరిగినప్పటి నుండీ, పరిస్థితులు ఏ విధంగా దిగజారిపోతున్నదో వెలుగులోకి తీసుకు రావడానికి వీలుగా కార్మికులంతా ఐక్యతతో నిరసన ఉద్యమంలో పాల్గొన్నారని సిటీ ప్రాంతి కార్యదర్శి శ్రీ పి రామమోహనరావు తెలియజేశారు.

హైదరాబాదు పట్టణంలో పెరిగిపోతున్న ప్రయాణాపసరాల దృష్టితో చూసి సప్పుడు బస్సు రవాణా చాలా తక్కువగా వుంది. బస్సుల్లో నిలబడ్డానికి తొమ్మిది మంది పాసెంజర్లకి మాత్రమే సీటు వుంటగా, నిబంధనలకు వ్యతిరేకంగా కూడా 60, 70 మంది ప్రయాణీకుల్ని బస్సుల్లో అడ్డంగా ఎక్కించుకోవలసివస్తోందనీ. ఫలితంగా కండక్టర్లకు, డ్రైవర్లకు ఎంతో శ్రమ కలుగుతోందనీ తెలియజేశారు. అందువల్ల ప్రయాణీకులకు కూడా ఎంతో అసౌకర్యం కలుగుతోందని చెప్పారు. బస్సుల సంఖ్య పెంచాలనీ, అనధికారికంగాను, చట్ట వ్యతిరేకంగాను జరిపే ఓవర్‌లోడ్‌ను తగ్గించాలనీ, ఆర్. టి. సి. సిబ్బంది, ప్రయాణీకులు ప్రభుత్వాన్ని డిమాండు చెయ్యవలసిన సమయం ఆసన్నమైందని చెప్పారు.

క్రమ శిక్షణా నిబంధనావళిని. యూనియన్‌తో చేసుకున్న ఒప్పందాలను కార్పొరేషన్ మేనేజ్‌మెంటు కావాలని అతిక్రమిస్తోందని తెలియజేశారు. ప్రమాదాలు జరిగినప్పుడు కోర్టుల్లో కేసులను డిఫెన్సు ఖర్చుల క్రింద డైవర్లకు రు. 200 లు కార్పొరేషన్ యిచ్చాలనే ఒప్పందాన్ని అధికార్లు అపుడు జరపవలసివుందనీ, కాని డ్రైవర్లకుప్రమాదం సంభవించినప్పుడు మాత్రమే యివ్వాలిదాని. లేనప్పుడు యివ్వవసరంలేదనే సాకుతో యివ్వ నిరాకరిస్తున్నారనీ అన్నారు.

హైదరాబాదు సిటీలో పని చేస్తున్న డ్రైవర్లకు మెడికల్ గ్రేడు యివ్వాలని ఒప్పందం ఉన్నప్పటికీ. దాన్ని అమలు జరపకుండా రెండవగ్రేడు డ్రైవర్ల చేతనే నడిపిస్తున్నారనీ చెప్పారు.

మెకానికల్, ఇంజనీరింగు, ట్రాఫిక్ సెక్షన్లలో అంగీకృత పద్ధతులకు తప్పుగా నిబంధనలు వుండనీ అవసరమైన నిబంధనలు రిపీలు చేయవలసినవనీ, ఎన్నో సంవత్సరాలుగా పనిచేస్తున్నా. కాజువల్ నిబంధనలు పర్మనెంటుకి తీసుకోవడంలేదనీ అన్నారు.

కండక్టర్లకు, డ్రైవర్లకు తీవ్రమైన డ్యూటీలువేసి వేధించుకు తింటున్నారు. వివిధరూట్లలో కన్వింగు పైపు చాలా తక్కువగా నిర్ణయించి, వివిధ కేంద్రస్థలాల్లోకూడా అవసరమైనంత పనుపయం ఆగనివ్వడం లేదు. 1965 సంవత్సరంలో ఆర్. టి. సి. సిబ్బంది 26 రోజుల మొదలు 40 రోజుల వరకు సెలవులు వాడుకున్నారనే కారణం చూపి. బరఖత్‌పురా డిపో మేనేజరు అనేకమంది కార్మికులని ఉద్యోగంలోంచి తొలగించి వేస్తానని పంపిన శ్రీయుతులను స్పష్టమైన ఉదాహరణగా పేర్కొనవచ్చు. ఈ సందర్భంలోనే ఆర్. టి. సి. ఉద్యోగులందరికీ నిబంధనల ప్రకారం సంవత్సరానికి 45 రోజులు సెలవులు వున్నాయి. ఈ నిబంధనలను గూడా ఉల్లంఘించి, అధికార్లు సిబ్బందిని ఎన్నో బాధలకు గురిచేస్తున్నారు.

అందుచేత కార్మికులను అధికార్లు వెట్టి చాకిరీనుండి విముక్తి పొందుటకు, ఒప్పందాల, క్రమ శిక్షణా నిబంధనావళి అమలుకు, బస్సులనుపెంచి, ఓవర్‌లోడుతగ్గించుటకు న్యాయమైన, ఆచరణయోగ్యమైన కన్వింగు పైపులకోసం, కాజువల్ లేబర్‌ని సిబ్బందిలో యిమిడ్చుకోడానికి, ప్రమోషన్ల కొరకు శాంతియుతంగా ఆందోళన చేయడం తప్ప మరో మార్గంలేదు. అధికార్లు తమ పైఖరిని మార్చుకొని, సక్రమ నిర్వహణకు లోబడుతానికిగాను సమస్యలను పరిష్కరిస్తారనే ఆశాభావం వెలిబుచ్చారు.

సర్వాపురంలో అధిక ధరల నిరోధక కమిటీ

నర్సాపురం, జూలై 8

పశ్చిమ గోదావరిజిల్లా నర్సాపురంలో అధికధరల నిరోధానికై ఒక యాక్షన్ కమిటీ ఎన్నుకోబడింది.

75 కిలోలఅక్కుగార్ల బస్తాఖరీదు రు.48-10 పైసలు, ఇది రు. 53-00 అమ్ముచున్నారు. కంట్రోలు ధరలను అమ్మవలెనని ఆందోళన చేస్తే సివిల్ సప్లయి ఆఫీసర్ల వత్తిడివల్ల గిరికలు. సి.టి.లు మాత్రం కంట్రోలు రేట్లను, ప్రజలు బాగా అలవాటు పడిన అమ్మకపుమాత్రంపెచ్చుధరకమ్ముచున్నారు.

నియ్యం మాత్రమే కాకుండా యింకా కంట్రోలు రేట్లను అమ్మవలసిన సరుకు నిమ్మెంటు, పాలపౌడ్రాలు, ఇసుము, మైదా, గోధుమపిండి, బస్సులు, వగైరాలు కూడా బ్లాక్ రేట్లకే బాహాటంగా అమ్ముచున్నారు.

నర్సాపురంలో వివిధ ప్రజాసంస్థల నాయకులు - వివిధ రాజకీయపార్టీలవారు జూలై 7 వ తేదీన నర్సాపురం పురగోపాలస్వామి ఆలయమండపగల రత్న ట్యుటోరియల్ కాలేజీలో శ్రీ పసుమర్తి బుచ్చారాయుడుగారి అధ్యక్షతను అధికధరల నిరోధక సమస్య జరిపారు. సభలో శ్రీ బి.వి. గోపాలరాజు, పి. వాడుదేవరావు (అడ్వొకేట్). శ్రీ చక్రవాలమల సుబ్రహ్మణ్యం, శ్రీ కె. వాసుదేవరావు, శ్రీ మూరి రామచంద్రరావు, శ్రీ ఆరుపు గంగరాజు, శ్రీ ఐ ఎస్. రాజుగార్లు ఉపన్యసించారు.

ప్రభుత్వం నియ్యంపై రు. 1005 రు.ల చొప్పున నెల్సుబూస్తు విడించినది, జీవితావసర సరుకులపై అత్యవసరమైనది నియ్యం. కాబట్టి నియ్యంపై నెల్సుబూస్తు రద్దు చేయాలని కోరుకూ ఒక తీర్మానాన్ని ఆమోదించారు. ప్రభుత్వం నిల్వచేసిన నియ్యం ప్రభుత్వంవారు నిర్ణయించిన రేటుకంటే మించి ధర నిర్ణయించినట్లుగా తెలుస్తూ పున్నదనీ, కాబట్టి లోగడ నిర్ణయించిన ధరకే సప్లయి చేయాలని సమస్య ప్రభుత్వాన్ని కోరింది.

తర్వాత యా దిగువ సమస్యలను యాక్షన్ కమిటీగా పీఠగ్రీవుడుగా ఎన్నుకోవడమైనది.

శ్రీయుతులు శ్రీపసుమర్తి బుచ్చారాయుడు, శ్రీ పాలిశెట్టి వాసుదేవరావు, శ్రీ బి. వి. గోపాలరాజు. (కన్వీనరు) శ్రీ చక్రవాలమల సుబ్రహ్మణ్యం శ్రీ వర్షినేని సూర్యనారాయణ శ్రీ కోటిపల్లి వాసుదేవరావు. శ్రీ ఎ. గంగరాజు. శ్రీ మూరి రామచంద్రరావు.

కమిటీని విస్తృత పద్ధతుల గాను, యాక్షన్ వర్కర్సును కొందర్ని కో ఆప్టు చేసికొనుటకు అధికారమిస్తూ తీర్మానించడమైనది. (వి. వి.)

ఆదోని తాలూకా చేనేత గ్రామాల్లో గంజి కేంద్రాలు

తక్కావీ, శిస్తుబకాయిల వసూళ్ల వాయిదాకుకూడా రైతుసంఘం డిమాండ్

ఆదోని, జూలై 9

కర్నూలుజిల్లా, ఆదోని తాలూకా రైతు సంఘము తరఫున శ్రీ కన్నాది నీలకంఠప్ప గారు యిలా ప్రకటిస్తున్నారు:

"అనావృష్టి కారణాలతో పెట్టాపోయినది. పునర్వసు ప్రవేశించినది. అయినా ఇంతవరకూ వర్షము రాలేదు. ఇక వర్షము వచ్చినా ఎర్రనేలల్లో పంటలు సంపాదయనేది కూన్యం.

ఇప్పటికే ఆదోని పిర్కా గ్రామాలలో ఎర్రనేల ప్రాంతం అంతా రైతులు చాలా ఆందోళన చెందుతున్నారు. ముఖ్యంగా పశువులకు మేతలేక, చేపాకు, తంగేడు, చింతాకు వగైరా ఆకులు మేసిన అడవిగాడి అయిపోవచ్చినది. పశువులు పైరితిగా ఆకులు మేయడంవల్ల రోగాలకు గురియవు చున్నవి.

ముఖ్యంగా బల్లేరకల్లు, పణేకల్లు, కుప్పగల్లు తోపు, నెమ్మదికల్లు, తాలిపంచి వగైరా గ్రామాల్లో ప్రజలు ఆకాశంవైపు చూస్తున్నారు.

కావున ప్రభుత్వం వెంటనే యీ క్రింది చర్యను తీసుకోవాలని కోరుకున్నాను.

1. ప్రతి గ్రామములో ఒక చౌకడిపో వెంటనే పెట్టాలి.
2. పశువులకుమేత సప్లయి చేయించాలి.
3. వ్యవసాయ కార్మికులకు పనులు చూపించాలి.
4. తక్కావీ బకాయిలను వాయిదా వేయాలి.
5. శిస్తు బకాయిలను వాయిదావేయాలి.
6. ప్రతి గ్రామానికి సక్రమంగా కిరసనాయిలు పంపిణీ చేయించాలి.
7. ముఖ్యంగా కౌలుకాలో చేనేత కేంద్రాలైన సందపురం, నాగలదిన్నె, కోడ్డి మొదలగువోట్లు చేనేతవారికి గంజికేంద్రాలు పెట్టాలి.
8. బావులకు పిరిగా అప్పులు పంజూరు చెయ్యాలి.
9. మూడుశాతం విద్యుచ్ఛక్తి కోత ప్రజలకు కిష్టాలు తెస్తూపుంది గనుక, ప్రభుత్వం త్వరలో దీన్ని తొలగించడానికి ప్రయత్నించాలి."

అల్మూరు కో ఆపరేటివ్ సొసైటీ, నిన్నటలు జూలై 10న జరిగినవి. శ్రీ పొదుటి రామిరెడ్డిగారు సభకు అధ్యక్షత వహించారు. అన్నపరెడ్డి కోటిరెడ్డి (ప్రెసిడెంటు) పమిడి పర్వ సాంబిరెడ్డి (సెక్రటరీ) అన్నపరెడ్డి వెంకటరెడ్డి పొదుటి సత్యనారాయణరెడ్డి మొదలి వెంకటేశ్వర్లుగార్లు డైరెక్టర్లుగా ఎన్నుకొబడినారు.

* * *

జూలై 25 న ఫిల్లలో 30 వేల మంది పంటాలు రైతులు ప్రదర్శన జరుపుచున్నారు

బందరు హిందూ కళాశాల అధ్వాన్న పరిస్థితులు

మచిలీపట్టణం, జూలై 8

మచిలీపట్టణం హిందూ కళాశాలలో అధ్వాన్నమైన పరిస్థితులపై ఆంధ్ర ప్రదేశ్ అనుబంధ కళాశాలోపాధ్యాయ సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ యం. జె. మాణిక్యారావు జూలై 6 వ తేదీన ఆంధ్రప్రదేశ్ విద్యామంత్రికి, ఉన్నత విద్యాశాఖాధికారికి మెమొరాండం యిచ్చారు.

గత ఫిబ్రవరిలో ఆంధ్ర విశ్వవిద్యాలయ సిండికేటుయూనా ఒక మెమొరాండం యిచ్చారు. మచిలీపట్టణం హిందూ కళాశాల మేనేజ్‌మెంటులో ఇంప్రీతి, వివక్షత, మనుగుతనం పెరిగిపోయాయని అందులో తెలియజేశారు.

పై అరోపణలపై విచారణకు శ్రీయుతులు కె. సర్వేశ్వరశాస్త్రి అధ్యక్షతన, డాక్టరు యం. యస్. శాస్త్రి, శ్రీ ఆర్. వి. సుబ్రహ్మణ్యగార్లతో సిండికేటుచే ఒక విచారణ సంఘాన్ని నియమించింది. 1966 మే 18, 19 తేదీలలో పై సంఘం మచిలీపట్టణంలో సమావేశంకాగా హిందూ కళాశాల మేనేజ్‌మెంటుచేత అన్యాయానికి గురిచెయ్యబడ్డ సుమారు 20 మంది సీనియర్ సభ్యులు, ఉద్యోగులు మెమొరాండం యిచ్చారు. కొంతమంది పొరుగు కూడా కళాశాల మేనేజ్‌మెంటు చేస్తున్న పర్యవసానంవల్ల విద్యా సంస్థలతో చెప్పవలసిన పట్టారు. కాని హైకోర్టు జారీచేసిన ఇంజంక్షన్ ఉత్తర్వువల్లా ఆ విచారణ ఆపివేయబడింది.

తర్వాత కళాశాల మేనేజ్‌మెంటు, మేనేజింగు కమిటీ కార్యదర్శి రెండవ కొడుకు శ్రీ డి. సుబ్రహ్మణ్యశాస్త్రి నాయకత్వంక్రింద, తమ హక్కులకొరకు నిలబడిన ఉపాధ్యాయులను బెదరించడం కోసం ఎటు మనుషులున్న ఎర్రబల్లెపై పిచ్చర జరపడానికి అవకాశం ఒక సంఘాన్ని ఏర్పరచుకొనినారు.

తమ పిల్లలకు ఉద్యోగాలు యిస్తామని ఆశచూపి కొందరు రైతులు ప్రదర్శన జరుపుచున్నారు

భారత రైల్వేలలో ట్రాక్ సర్క్యూటింగ్

ప్రవేశపెట్టనున్నట్లు అమెరికాలో పాటిల్ వెల్లడి

న్యూయార్కు, జూలై 8

భారతదేశంలో డీజిలీకరణ విభాగాలను తయారు చేసే నిమిత్తం 2 కోట్ల 55 లక్షల డాలర్లు ఋణం యివ్వడానికి అమెరికా వాగ్దానం చేసిందని భారత రైల్వేమంత్రి శ్రీ యస్. కె. పాటిల్ గతరాత్రి న్యూయార్కులో చెప్పారు.

ఉపదేశాల అధికారులు యీ పథకానికి సంబంధించిన వివరాలు యీ రోజు తుదిమెరుగు పెడతారని ఆయన అన్నారు.

భారతదేశంలో రైలుప్రమాదాలు సంభవిస్తున్న దృష్ట్యా, ఆమెరికా, తదితర దేశాలలో తీసుకుంటున్న ఆధునిక నివారణ పద్ధతులను తాను పరిశీలిస్తున్నానని ఆయన అన్నారు. భారతదేశంలో పందపెద్దస్థాయిలో సేఫ్టీ సిగ్నల్లో "ట్రాక్ సర్క్యూటింగ్" పద్ధతిని ప్రవేశపెట్టబోతున్నామని యిందువల్ల రైలు మార్గం మీద యేదైనా అడ్డంకి వుంటే, ఎలక్ట్రానిక్ కంట్రోలు ద్వారా రైళ్ళను ఆపివేయవచ్చునని యిందువల్ల రైళ్ళ సిబ్బందివల్ల జరిగే ప్రమాదం జరుగదనీ, అన్నారు. ఈ పద్ధతి తర్వాత యితర సేఫ్టీల్లో యేర్పాటుచేయ జరుగుతుందనీ అన్నారు.

ఉత్తర ప్రదేశ్ గోరఖ్‌పూర్‌వద్ద ప్రారంభించబడిన ఆటోమేటిక్ సిగ్నలింగ్ పద్ధతి యితర కేంద్రాల్లోనూడా ప్రవేశపెట్టబడుతుంది.

వాషింగ్టన్ అధికారులత

రేడియో

మంగళవారం — జూలై 12
శక 1888 ★ ఆషాఢ 20

విజయవాడ

357.1 మీ. (840 కిలోసై.)

ఉదయం: 6.00 వందేమాతరం, శుభోదయం, ప్రసారవిశేషాలు; 6.10 భక్తిరంజని; 6.40 ఆం. వా; 6.45 సూక్తిముక్తావళి; 6.50 వాద్యసంగీతం; 7.00 తె. వా; 7.15 అర్థాల లలితాదేవి; 7.45 సంగీత శకల - జానియర్లకు; 8.0 ఆం.వా; 8.15 హిం.వా; 8.30 వయోలిన్; 9.00 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 11.45 హై. రిలే; 12.05 గానమధు; 12.15 దేశభక్తి గీతం; 12.30 కార్మికులకు- హై. రిలే; 1.00 వనితావాణి; 1.30 ఆం, వా; 1.40 హిం. వా; 1.50 తె. వా; 2.00 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5.30 స్థానిక ప్రకటనలు; 5.35 లలిత సంగీతం - పురాణం; 6.00 ఆం. వా; 6.05 వాద్యబృందం; 6.15 ప్రాం. వా; 6.25 ప్రస్తుతాంశం; 6.30 వంటసీమలు; 7.00 తె. వా; 7.15 దీక్ష; 7.25 ముఖ్య ప్రకటనలు; 7.30 హైద్రాబాద్ వరె; 7.45 చిత్రతరంగిణి; 8.00 ఉత్తరాలకు జవాబులు; 8.15 ఆంధ్రలో హరిజనాభ్యుదయం- ప్రసంగము; 8.30 రేడియో న్యూస్ రీల్; 8.45 విరామ సంగీతం; 8.55 ప్రస్తుతాంశం; 9.00 ఆం.వా; 9.30 శ్రీరామనుగ్రహం- హరికథ; 10.30 ఆం. వా; 10.35 జన గణ మన - ప్రసార సమాప్తి.

హైద్రాబాద్ - (ఎ)

405.4 మీ. (740 కిలోసై.)

ఉదయం: 6.00 వందేమాతరం, కార్యక్రమ వివరణ; 6.10 భక్తిరంజని; 6.40 ఆం. వా; 6.45 సూక్తిముక్తావళి; 6.50 స్వరవల్లరి; 7.00 తె. వా; 7.15 విజయవాడ వలె; 7.45 సుగం సంగీత్; 8.00 ఆం. వా; 8.15 హిం. వా; 8.30 విజయవాడ వలె; 9.00 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 11.45 ఉన్నత పాఠశాలకు; 12.05 ప్రసార సమాప్తి.

12.30 కార్మికులకు; 1.00 వనితావాణి; 1.30 ఆం. వా; 1.40 చిత్ర పత్రికే; 1.50 తె. వా; 2.00 వాతావరణ సూచన; 2.10 ఉ. వా; 2.20 హుస్సేన్ మొహమ్మద్; 2.30 హైస్కూళ్ళకు; 3.00 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5.30 స్థానిక ప్రకటనలు; 5.35 విజయవాడ వలె; 6.00 ఆం. వా; 6.05 ప్రాం. వా - ఉర్దూ; (హైద్రాబాద్, కడపలు మాత్రమే) 6.15 ప్రాం. వా; 6.25 ప్రస్తుతాంశం; 6.30 గ్రామస్థుల రేడియో గోష్ఠి; 7.00 తె. వా; 7.15 దీక్ష; 7.25 ముఖ్య ప్రకటనలు; 7.30 రేడియో వార్తా వాహిని; 7.45 టిబెట్ దేశసంస్కృతి - నేటి పరిణామం - ప్రసంగం; 7.55 విరామ సంగీతము; 8.00 మీరు కోరిన పాటలు; 8.30 రేడియో న్యూస్ రీల్; 8.40 గానమధు; 8.55 ప్రస్తుతాంశం; 9.00 ఆం.వా; 9.15 ఉ.వా; 9.30 విజయవాడ వలె; 10.30 ఆం. వా; 10.35 వాతావరణసూచన- జన గణ మన - ప్రసార సమాప్తి.

హైద్రాబాద్ - (బి)

333.3 మీ. (900 కిలో సై.)

సాయంత్రం 5.30 నుండి రా॥ 10.35 వరకు శనివారములు మాత్రము
(సా॥ 5.30 నుండి రాత్రి 11.05 వరకు)

విశాఖపట్నం

322.6 మీ. (930 కిలో సై.)

సా॥ 5.30 నుండి రా॥ 9.30 వరకు

89.42 మీ. (3355 కిలో సై.)
[హైద్రాబాద్ మాత్రమే]

ఉదయం: 6.0 హై.ఎ.వలె; 7.45 సమాప్తి.

49.02 మీ (6120 కిలోసై)

8.00 హై. ఎ. వలె; 9.00 సమాప్తి.

42.02 మీ. (7140 కిలో సై.)
[హైద్రాబాద్ మాత్రమే]

మధ్యాహ్నం: 11.45 హై. ఎ. వలె; 12.05 ప్రసార సమాప్తి.

12.30 హై. ఎ. వలె; 2.10 గానమధు; 2.20 హై.ఎ.వలె; 3.00 ప్రసారసమాప్తి.

60.12 మీ. (4990 కిలో సై.)

సాయంత్రం: 5.30 హై. ఎ. వలె; 7.00 తె. వా; 7.15 హై. ఎ. వలె; 9.15 ఆంగ్లం; 9.30 హై. ఎ. వలె; 10.35 వాతావరణ సూచన- జన గణ మన - ప్రసార సమాప్తి.

మద్రాసు - (బి)

211.3 మీ. (1420 కిలో సై)

ఉదయం: 6.00 వందేమాతరం, మంగళ గానం; 7.00 తె.వా;(193.5మీటర్లపైగూడా;) 7.15 మెట్రికై; 7.30 సంగీతామృతం; 8.00 ఆం. వా; 8.15 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నము: 11.55 ప్రాంతీయ తెయిదిగళ్; 1.00 పాశ్చాత్య సంగీతం; 1.30 ఆం. వా; 1.40 హిం. వా; 1.50 తె. వా. 2.00 ప్రసార సమాప్తి.

(5.30నుండి6.40వరకు 60.98 మీ.పైగూడ.

సాయంత్రం: 5.30 పాశ్చాత్య సంగీతం; 6.00 ఆం.వా; 6.05 ప్రాంతీయ తెయిదిగళ్; (193.5 మీటర్లపైగూడా) 6.20 వాతావరణ సూచన, స్థానిక ప్రకటనలు; 6.40 వీణ; 7.00 తె. వా; 7.15 సంగీతము-సాహిత్యము- పురాణ సాహిత్యములోని రామకథం ప్రవచనం; 7.25 శ్రోతల పరిచయం; 7.30 గీత మాలిక; 8.00 తమిళ ప్రవచనం; 8.30 రేడియో న్యూస్ రీల్; 8.40 విరామసంగీతం; 8.55 ప్రస్తుతాంశం; 9.00 ఆం. వా; 9.30 పాశ్చాత్య సంగీతం; 10.30 ఆం.వా; 10.35 వాతావరణసూచన-జన గణ మన-సమాప్తి.

గుంటూరు మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం వల్ల పూర్తిగా చెడిన నీటిపంపు

ఫలితంగా నీటి సరఫరాకు అంతరాయం మేర్పడి ప్రజల అవస్థ

గుంటూరు, జూలై 9

గుంటూరు, మున్సిపల్ కౌన్సిలర్లు శ్రీ కె. పుల్లయ్యలింగం, శ్రీ కోట వెంకటేశ్వర్లుగార్లు యిలా వ్రాస్తున్నారు ;

గుంటూరు పట్టణమునకు నీటిని సరఫరా చేసెడి నంగం తాగర్లమూడి రిజర్వాయరు వద్ద నీటిని పంపుచేసే దాదాపు లక్షరూపాయల విలువగల పంపింగ్ మిషన్, ఉద్యోగుల నిర్లక్ష్యం వలన పాడైపోయి పనికి రాకుండ పోయింది.

ఈ రిజర్వాయరు వద్ద పనిచేయు ఉద్యోగులలో ముఖ్యుడైన నూపరింటెండెంటు ఉద్యోగమునకు శ్రీ శ్రీరాములుగారిని, అప్పటి మున్సిపల్ శాఖామంత్రి శ॥ శ॥ శ్రీ ఆలపాటి వెంకట్రామయ్యగారు నియోగ చేసి ఉద్యోగం ఇప్పించారు.

మరొక ఉద్యోగి పిట్టరు కోటయ్య ఒకప్పుడు బందరు మునిసిపాల్టీలో ఉద్యోగం చేసెడివారు. అప్పుడు చేసిన అవక తవకపనులవలన ఉద్యోగం నుండి తొలగింపబడినట్టివారు. గుంటూరు మునిసిపాల్టికి ప్రస్తుతం చైర్మన్ (ఇన్‌ఛార్జీ)గా వున్న శ్రీ కనకాయల అంకమ్మగారి ప్రాపకంతో గుంటూరు మునిసిపాల్టీలో ఉద్యోగం సంపాయించుకున్నారు. ఈయన పై అధికారుల ఉత్తర్వులను సైతం లెక్కచేయక నిరంకుశంగా వ్యవహరిస్తారు.

ఈ ప్రబుద్ధుడు గుంటూరులో అమాయకులైన ప్రజలవద్దకు వెళ్లి "నేను టాప్ ఇన్‌స్పెక్టరును, నా మామూళ్ళు చెల్లిస్తేనే మీ కుళాయిలకు నీళ్ళు వస్తాయి" అంటూ బెదిరిందడం నిత్య కార్యక్రమ మయింది. ఈయన చర్యలు భరించి రాగానడిచిన కారణంగా అధికారులు మెయిన్ రిజర్వాయరుకు బదిలీచేశారు.

అప్పటికి వెళ్ళిన కొద్దికాలానికే ఈ పెద్దమనిషి నీటిని శుభ్రపరచు పటిక, తదితర సామానులు దొంగిలించిన నేరమునకు సంవత్సరంపాటు ఉద్యోగంనుండి సస్పెండ్ కాబడ్డారు. శ్రీ అంకమ్మగారి చలువవలన, తేనుకు శాస్తా మాఫీచేయించుకొని, గుంటూరు పట్టణంలోనే కాపురముంటూ ఏ వారమునకో, పది రోజులకో సంగం జాగర్లమూడి మెయిన్ రిజర్వాయర్ వద్దకు పేరుకుమాత్రం వెళ్ళి, హోదా పట్టిన సంతకం మాత్రం చేసి వస్తూ వుంటాడు

కాలువలకు నీరువదలక ముందునంపింగ్ సెట్టువాల్వులుతీసి పేసి పైప్ ఫీసరుకువంపింగ్ సెట్టు వాల్వులు పూడిదీసిన సంగతి తెలియచేయకుండగనే వెలవుపెట్టి ఎప్పటికో వేళ్ళారు. ఈ లోపున కాలువలకు నీళ్ళు పూర్తిగా వచ్చినవి. వాల్వులు పూడదీసి వుండుటచేత, మోటారు వున్న గదిలోనికి నీళ్ళువచ్చి, మోటారు పూర్తిగ నీటిలో మునిగి పోయింది. మోటారును వారంరోజుల తర్వాతగాని నీటి నుండి బయటకు తీయలేదు. విజయవాడ నుండి మెకానికల్ ఎక్సపర్టును పిలిపించి దానిని బాగుచేయించుటకు మునిసిపల్ అధికారులు దాదాపు రు. 4000 లు ఖర్చుచేశారు, అయినా బాగుపడలేదు. ఎన్నో వేల రూపాయలు ఖర్చు చేసినప్పటికి ఆ మోటారు ఇక బాగుపడుతుందన్న ఆశ సన్నగిలిపోయింది.

ఈ మోటారు చెడిపోయిన కారణాన గుంటూరు పట్టణంలో నీటి కొరత ఏర్పడి ప్రజలు నానాఅగచాట్లు పాలగుచున్నారు.

పరిస్థితులు పూర్తిగ అధ్వాన్నం కాక ముందే ప్రజలు మేల్కొని మునిసిపాల్టీ అధికారులపైన, ప్రభుత్వంపైన వత్తిడితెచ్చి, పరిస్థితులను మెరుగు పరచుటకు సంసిద్ధం కమ్మని విజ్ఞప్తి చేస్తున్నాం."

గుంటూరులో కమ్యూనిస్టు పార్టీ బహిరంగసభ

గుంటూరు, జూలై 9

గుంటూరులోని ఏటుకూరు రోడ్డులోని వాకలిగుంట ఏరియాలో జూన్ 30 న రాత్రి పట్టణ కమ్యూనిస్టు సమితి ఆధ్వర్యాన బహిరంగసభ జరిగింది. సభకు శ్రీ జి. వి. కృష్ణారావుగారు అధ్యక్షత వహించారు. పట్టణ కార్మిక నాయకులు శ్రీ పుల్లయ్యలింగంగారు తమ విదేశ పర్యటనానుభవాలను గురించి వివరించారు.

పట్టణ కమ్యూనిస్టు కమిటీ సభ్యులు శ్రీ కోట వెంకటేశ్వర్లుగారు మునిసిపాలనలో చేసుకునిపోయిన లోపాలను నిశితంగా విమర్శిస్తూ, పేద ప్రజల గృహ సమస్యపై కమ్యూనిస్టుపార్టీ నిర్వహించిన పాత్రను వివరించారు. ఏరియా అభివృద్ధికి ప్రజలందరూ ఐక్యతతో కృషి చేయాలని శ్రీ కృష్ణారావుగారు విజ్ఞప్తి చేశారు.

(వి. వి)

గూడూరు మున్సిపల్ హైస్కూల్ విద్యాస్థాయి తగ్గుదల

గూడూరు, జూలై 8

నెల్లూరుజిల్లా, గూడూరు టౌన్‌లో మునిసిపాలిటీవారిచే నిర్వహింపబడుచున్న మిడిల్ స్కూలును ఈ సంవత్సరం హైస్కూలుగా అభివృద్ధిచేశారు.

స్కూలు నిర్వహణలో అసమర్థతవలన విద్యార్థుల స్థాయి పడిపోతుంది. ఉపాధ్యాయులమధ్య గ్రూపు తగాదాలున్నవి.

తమ గ్రూపుకు చెందని విద్యార్థులకు మార్కులు తగ్గించడం లాంటి అక్రమ పద్ధతులకు టీచర్లు దిగుతున్నందున సమర్థతకలిగిన విద్యార్థులు కూడా రెండు మూడు ఏళ్ళు పరీక్ష తప్పుతున్నారు.

మునిసిపాలిటీ స్పెషల్ ఆఫీసరు, జిల్లా విద్యాశాఖాధికారి తక్షణం జోక్యం కల్పించుకొని స్కూలు నిర్వహణలో జరుగుచున్న అనేక అక్రమ పద్ధతులపై విచారణ జరిపి దుర్మార్గులైన వారిపై తగిన చర్యకోసం ప్రజలు కోరుతున్నారు. (వి. వి.)

కర్నూలు జిల్లా అధికారులతో ఉపాధ్యాయ నాయకుల చర్చలు

కర్నూలు, జూలై 8

శాసనసమండలిలో ఉపాధ్యాయ ప్రతినిధి శ్రీ విజయరామరాజు జూలై 4, 5 తేదీలలో కర్నూలులో మకాముచేసి జిల్లా విద్యాశాఖాధికారి, మున్సిపల్ కమిషనర్, జిల్లాపరిషత్ సెక్రటరీ (డిప్యూటీ), కర్నూలు సమితి అధ్యక్షులు, బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసర్లతో, వివిధ సమస్యలపై చర్చించారు.

ఉపాధ్యాయుల విరమణ వయస్సును 55 సంవత్సరాలేనని పాతరూల్సులోగల భాగాన్ని గెజిట్‌లో ప్రకటితమైన దానిని ఆధారంగతీసుకొని కర్నూలు సమితివారు 9 మంది టీచర్లను ఉద్యోగమునుండి తొలగించినారు. ఈలోగా విరమణ వయస్సును 60 సంవత్సరాలకు పొడిగిస్తూ ప్రభుత్వం చేసిన ఉత్త్యుత్తరాలు సమితికి చేరింది. శ్రీయుతులు, కె. కర్రెన్న జిల్లా కార్యదర్శి సభ్యుడు, విజయరామరాజారావులు ఈ సమస్యపై సమితి ప్రతినిధులు, బి, డి, ఓ. లతో సాతకంగా మాట్లాడిన తర్వాత, రిలీవుచేసిన టీచర్లకు వెంటనే నియామక ఉత్తర్వులను పంపిస్తామని వాగ్దానం చేశారు.

ఆదోనిలోగల మిషన్ ఆధ్వర్యము క్రింద గలపాఠశాలలనుండి శ్రీమతి ఆరోగ్యమ్మ, బి. లక్ష్మన్నగార్లను మేనేజిమెంటు అక్రమంగా తొలగించిన విషయములను డి.ఇ.ఓ. దృష్టికి ఉపాధ్యాయ ప్రతినిధి, ఆదోని ఉపాధ్యాయ సంఘ కార్యకర్త శ్రీ కె. రామన్నగారుతీసుకరాగా, విచారణచేయించి న్యాయముకల్గిస్తానని చెప్పారు. తెల్గెకలు హైస్కూలులోని విద్యార్థులకు హాజరు తక్కువకు గాను కండోనేషను యివ్వాలని కోరగా, డైరక్టరు నుండి వివరణవచ్చిన వెంటనే ఇస్తానని చెప్పారు. పెన్షను ఫారములు ఎ.జి. ఆఫీసుకు పంపుటను త్వరితం చేయాలని కోరగా, తప్పులుంటుట వలన వివిధ మేనేజిమెంట్సుకు వాపసు చేస్తున్నామని, ఆఫీసులోగల మూడు పెన్షను ఫారములను త్వరగా పంపగలమని చెప్పారు. సంధ్యాల మున్సిపల్ టీచరు సి. ఎం, మద్దులేటి అప్పీలును పరిశీలించి హెడ్మాష్టరుగా వుంచుటకు ఉత్తర్వు నివ్వాలని కోరగా ఆలోచించారు. అప్పరు పైమరీ పాఠశాలలలో గల సమస్యలపై కూడ చర్చలు జరిగినవి.

జిల్లాపరిషత్ డిప్యూటీ సెక్రటరీని కలుసుకున్నపుడు, విరమణవయస్సును 60 సంవత్సరాలవరకు పెంచిన ప్రభుత్వ ఉత్తర్వును అమలు జరపాలని కోరారు. మొదటిగ్రేడు తెలుగు పండితుల నియామకానికి సంబంధించిన తుది ఉత్తర్వులు అందినవి గాన, త్వరలో అమలు పరచగలమని చెప్పారు. హిందీ పండితులుండి రిక్తతకి చేసిన వైకమును వారికి వాపసు చేయుటకు జిల్లా పరిషత్ స్థాయిసంఘము ఆమోదించినదని తెల్పారు. ఎలిమెంటరీ స్కూళ్ళలో విద్యాస్థాయి పెంపువలపై చర్చలు జరిగినవి.

మున్సిపల్ కమీషనరుతో సంప్రదించి నప్పుడు, అనవసరంగా ఉపాధ్యాయులను బదిలీలు చేయరాదని, ప్రాజెక్టు కరిపరియడు పూర్తియైనట్లు (అర్హులైనవారికి) వెంటనే ప్రకటించాలనీ, 2 : 3 జి. ఓ. ను అమలు జరపాలనీ, సీనియారిటీ నమస్కరించి, ఎలిమెంటరీ స్కూలు హెడ్మాష్టర్ పోస్టులకు ప్రమోషను జరపాలనీ కోరారు. వీటిని పరిశ్కరిస్తామని కమిషనర్ వాగ్దానంచేశారు.

కూడ చర్చలు జరిగినవి.

జిల్లాపరిషత్ డిప్యూటీ సెక్రటరీని కలుసుకున్నపుడు, విరమణవయస్సును 60 సంవత్సరాలవరకు పెంచిన ప్రభుత్వ ఉత్తర్వును అమలు జరపాలని కోరారు. మొదటిగ్రేడు తెలుగు పండితుల నియామకానికి సంబంధించిన తుది ఉత్తర్వులు అందినవి గాన, త్వరలో అమలు పరచగలమని చెప్పారు. హిందీ పండితులుండి రిక్తతకి చేసిన వైకమును వారికి వాపసు చేయుటకు జిల్లా పరిషత్ స్థాయిసంఘము ఆమోదించినదని తెల్పారు. ఎలిమెంటరీ స్కూళ్ళలో విద్యాస్థాయి పెంపువలపై చర్చలు జరిగినవి.

మున్సిపల్ కమీషనరుతో సంప్రదించి నప్పుడు, అనవసరంగా ఉపాధ్యాయులను బదిలీలు చేయరాదని, ప్రాజెక్టు కరిపరియడు పూర్తియైనట్లు (అర్హులైనవారికి) వెంటనే ప్రకటించాలనీ, 2 : 3 జి. ఓ. ను అమలు జరపాలనీ, సీనియారిటీ నమస్కరించి, ఎలిమెంటరీ స్కూలు హెడ్మాష్టర్ పోస్టులకు ప్రమోషను జరపాలనీ కోరారు. వీటిని పరిశ్కరిస్తామని కమిషనర్ వాగ్దానంచేశారు.

మనిషి చనిపోయినతర్వాత కూడ అతని మెదడుచే పనిచేయించవచ్చునా ?

20వశతాబ్దాంతానికల్లా, మనిషిమెదడు లోని నాడీ కణాలను పోలిన కృత్రిమ నాడీ కణాలను తయారుచేస్తారు, అని సోవియట్ అధ్యాపకుడైన జార్జి బాజెట్ జోస్యం చెప్పారు. ఆ కృత్రిమ నాడీ కణాలకు ఆయన నెర్వ్యాల్స్ అని పేరు పెట్టారు. ఒక్కొక్క నెర్వ్యాల్ సైజు మిల్లీమీటరులో 10 వేలో వంతు వుంటుంది. అలాంటి నెర్వ్యాల్స్‌ను కొన్నింటిని జేర్చి అగిపెట్టి సైజులో పనవ వంతు వుండేటంత స్ఫటికంగా హార్వవచ్చు. ఈ స్ఫటికం కొన్ని వేల గ్రంథాలలోని సమాచారాన్ని, ప్రసంగాలను, పాటలను, చలన చిత్రాలను, టెలివిజన్ కార్యక్రమాలను కంఠస్థం చేయగలిగి వుంటుంది. ఈ స్ఫటికాల సహాయంతో ప్రపంచ సమాచార కేంద్రాన్ని ఒకదానిని నెలకొల్పవచ్చునని అంచనా ఒక సామాన్య భవనం సరిపోతుందని, ఆచార్య బాజెట్ తమ మరణానికి కొద్దిరోజుల క్రితం ప్రతిపాదించారు. మనిషి చనిపోయిన తరువాత, అతని మెదడుచేత అనంత కాలం పని చేయించే రోజు కూడా వస్తుందని అయన అన్నారు. ఇదే సాధ్యమైతే, చనిపోయిన గొప్ప గొప్ప శాస్త్రజ్ఞుల మెదడులచే పని చేయిస్తూ అనేక శాస్త్ర సమస్యలపై ఆ మెదడుల అభిప్రాయాలను తెలుసుకుంటూ, వాటి సలహాలను పొందుకూ వుండవచ్చు నన్నమాట. (టాస్)

కడపజిల్లాలోని ఎయిడెడ్ పాఠశాలలను వెంటనే ప్రభుత్వం వశపర్చుకోవాలి

చాలాకాలంనుండి ఉపాధ్యాయులకోసం పాఠశాలలు, విద్య మొదలగునవి విద్యా కమిటీలకు అప్పగించవంది అందోళన చేయుచునేయున్నది, కాని ప్రభుత్వము ముందుకు రాలేదు. కౌన్సిల్‌లోను, అసెంబ్లీలోను, బయటచేయు అందోళన అందోళనగానే నిలచియున్నది.

ప్రభుత్వము ఎంత త్వరగా స్వాధీనం చేసుకుంటే అంత త్వరగా విద్యార్థులకి న్యాయం చేకూర్చువారగుదురు. ప్రభుత్వం ఎయిడెడ్ పాఠశాలలను స్వాధీనం చేసుకొనవలసిన అత్యవసరమును తెలియజేయుటే నా ముఖ్యోద్దేశము. కడపజిల్లాలోని ప్రత్యేక సంస్థలు వ్యక్తులచే నడపబడు పాఠశాలలను గురించి వివరించిన అవగాహనగలదు. అందువల్ల కడపజిల్లాలోని ఎయిడెడ్ పాఠశాలలనుగురించిమాత్రం ముచ్చటిస్తాను. ఇందులో చెప్పబడు విషయములు, ఏ వ్యక్తుల, సంస్థలను కించపరచు నుద్దేశములేదు. కాని యథాతథంగా వివరించబడుటయేముఖ్యోద్దేశము.

ఈనగరి నక్కలపాలు చేసిన దందం గాను, బిక్షకులుగాను ప్రత్యేకించి పాలతో దాదులు ఒలుపెక్కిన వందంగా ఉంది. కడపజిల్లాలోని ఎయిడెడ్ స్కూళ్ళనగా.

కడపజిల్లాలోని హైయర్, 'హై' మిడిల్ స్కూళ్ళు వందగలవు. వాటిలో మునిసిపాలిటి, జిల్లా పరిషత్ ఆధ్వర్యాన నడుపబడు పాఠశాలలు 90 వరకు గలవు. ఎయిడెడ్ స్కూళ్లు 10 మాత్రం. ఈ 10 పాఠశాలలో మత సంస్థలచే నడపబడునవి 4 మాత్రం. మిగతావి కమిటీలచే నడుపబడునవి. కమిటీలు నామ మాత్రమే. ప్రొద్దుటూరు పట్టణంలోని రెండు హైస్కూళ్ళు ఒకటి గీర్వాణ హైస్కూలు. రెండవది కడెట్టివారి హైస్కూలు. గీర్వాణ హైస్కూలును శ్రీ రామా ఎరుకలయ్యగారు అధినేత. వారి ఇష్టా ఇష్టాలతో ఆ పాఠశాల నడుపబడుతుంది. ఆ పాఠశాలలోని విద్యార్థులు టీచర్లు తిక్షణనే ముగుసు వారికి ప్రత్యేక తరుపులు. విద్యార్థుల్లను యింటమిగిలిన అన్ని మినహాయింపులే. ఉపాధ్యాయులకు కనీసపు హక్కులు (విద్యా రూల్సునందు గలవి) హరింపబడినవి. ఆ పాఠశాలకు చేరోడువారోడుగ నడుపబడునదే కడెట్టివారి హైస్కూలు. విద్యా రూల్సు ప్రసాదించిన కనీస హక్కులు అద్భుత మృగ్యం. రెండు పాఠశాలలు వ్యాపార సంస్థలనడం సబబు. ఉపాధ్యాయులకు అందులో ఎయిడెడ్ స్కూళ్ళల్లో పని చేయు ఉపాధ్యాయులకు దినగండం నూరేండ్ల ఆయుస్సు. అవసరముండిన క్యాజువల్ లీవులు వాడవీలుండదు. ప్రతి విషయమునకుఉద్యోగం పూచికపుల్లంతకును.

మత సంస్థలచే నడుపబడు (సంస్థలు) పాఠశాలలు 4 జమ్మలమడుగు యస్. పి. జి. మిషన్ తరుపున నడుపబడు పాఠశాలలు లండన్ మిషన్ మతసంస్థ తరుపున నడుపబడు పాఠశాలలు రెండు - ఒకటి రోడూరులో జేసెస్ బ్రెయిలింగ పాఠశాల; రెండవ పరి కడపలోని ఈ సంవత్సరమే ఆగ్రేడు చేయబడిన ఉన్నత పాఠశాల విద్యావ్యాప్తి కంటె మత కక్షింపు ప్రాశస్త్య మెక్కువ, ఉద్యోగస్థత్వ చాల తక్కువ. వినయము, విదేయతే ఉద్యోగం నిలుపుకొనుటకు సాధనములు, నిరంకుశత్వం నూటికి నూరు పాళ్ళు పిల్చబడుచుంటుంది. ఈ రోజున రెండిసరే రోమన్ కాథలిక్కు మత సంస్థచే నడుపబడు పెయింటు జోసఫ్ హైస్కూలు. గురి పూర్వం కడప ఆ పాఠశాల కరెస్పాండెంటు లెవరెయిన ఆనందంగారి నిరంకుశత్వ పరిధిచే బోర్డింగ్‌హౌస్‌లోని విద్యార్థులు పరిసరప్రదేశం బారుకూడా అవ్వవలసి 11మంది రాజీనామాపెట్టకూడా కొత్త అధ్యాపకులు రాలేదు. ఇది అమత సంస్థల పాలన పాఠశాలల దుస్థితి.

మాధవరం తప్పురవల్లెలో హైస్కూలు పులివెందులలోని హైస్కూల్ సెకండరీ పాఠశాల వక్కణాలిక సంఘముల ఆధ్వర్యాన నడపబడినవి, సంస్థలు వేదు, పెద్దలు వేదు. మాధవరం తప్పురవల్లెలోని పాఠశాలఅనేక శ్రీ వెంకటయ్యగారు వైష్ణవ సాంప్రదాయము. ప్రభుత్వము బదిలీచేసే అధ్యాపకుల వేతనాలలో ప్రతిమాసం కత్తిరింపులు. సాధనము. 1965-66లో వేతన కోతలకు వ్యతిరేకంగా ఉపాధ్యాయులు పోరాడగా ఒక వ్యాయామము హెడ్ మాష్టరు మొదలు సెకండరీగ్రేడు టీచరు వరకు తీసివేయడం జరిగింది, ఇంత జరిగిన వారే నేటికి కరెస్పాండెంటు, శాశ్వత కరెస్పాండెంట్- వారి సోదరులు శాశ్వత డిప్యూటీ కరస్పాండెంటు.

పుల్లంపేటలోని హయ్యర్ సెకండరీ పాఠశాల నడుపబడు తీరు వేరు వారు మాధవరం ఉప్పర పల్లెవారికంటే తీసిపోలేదు. పాఠశాల కొరకు ప్రోగుచేయబడిన ధనమును న్యాయ స్థానములకు పెచ్చించుచున్నారు. సుప్రీముకోర్టుకు పోవుటకుకూడ కృతనిశ్చయులు. ఇట ఉపాధ్యాయుల చేతనములు సకాలమూ రాక పూరూర తిరిగి చీరల వ్యాపారం చేయుచు ప్రజలు తుంటే అలనాపాలనా లేని అనాథులుగా కృశించిపోయే పుపాధ్యాయులొకం. క్షీణించే విద్యా సౌకర్యములను ఆడిగిన పాపాన లేదు.

మరి కడపలోని ఇద్దరు ప్రత్యేక వ్యక్తులు వారు కమిటీలచే నడుపబడు పాఠశాలలు. ఒకటి కారదానియం పాఠశాల. శ్రీ బందారు సుబ్బారాయుడు, ఉరఫ్ పెద్దయ్య శాశ్వత కరెస్పాండెంటు - ప్రసిడెంట్లుగా మానవరనేకం. పాఠశాలలో హెడ్‌మాష్టరు మొదలు జవాను వరకు వారి కుటుంబీకులే. నకలంలో జీతాలు సుబ్బడు. రెండేండ్లకు పూర్వము ఉపాధ్యాయులు పోరాటం సాగించినారు. నిరంకుశత్వం కొట్టొచ్చినట్లు కనబడుతుంది. ఒకే కుటుంబమునకు చెందినవారు గనుక బొక్కరు, పొక్కినా నాపరం బాస్యం. తమవారి కడప జిల్లాలో పెద్ద పాఠశాలగా పేరెన్నికగన్న శ్రీరామకృష్ణ హైయర్ సెకండరీ పాఠశాల - ఈ పాఠశాల శ్రీరామకృష్ణ సమాజము కమిటీ తరుపున నడుపబడుచున్నది. 0.4.0 వందాదాయము నమ్మకము. ఆ సభ్యులెల్లరు బ్రహ్మదాదులు. పాఠశాలలోని ఉపాధ్యాయులు తప్ప మిగత వారందరు బ్రహ్మ సభ్యులే - అసంఖ్య అనేక పవిత్ర ఆశయాలతో స్థాపింప బడింది — వారి దుస్తితి వర్ణనాతీతం — ఆ సంస్థచే నడుపబడు పాఠశాల స్థితి పరీక్షణం. 1959 లో ఎన్నుకోవలసిన కొత్త కమిటీ నేటికీ ఎన్నుకొనబడలేదు. సంవత్సర సంవత్సరఎన్నికలుగల నిబంధనలు. వారి ఆశ్చర్యం ఆ కమిటీ సక్రమంగా నిరంకుశంగా పరిపాలింపబడుతుంది, వారి ఉత్తర్వులు తీసుకొనుటకు నిరంకుశత్వం కంటే వేరొక అక్షరముండిన చెప్పవచ్చును.

అక్రమాలకు అలవాలమైంది. శ్రీ రంగనాథం మోకుబడి క్రిమినల్ లాయర్ చేతిక్రింద ఉపాధ్యాయులకు కనీస సౌకర్యములు పాఠశాలలో మాధవకర పోషకం గనుక నష్టము - ఉపాధ్యాయులను, సిబ్బందిని హింసించు నిరంకుశత్వం పరిధిదాటడం గుర్తెరిగి ఉండుకోవడం క్రిమినల్ లాయర్ ప్రజ్ఞ. విరాళాలు అనేక రకములు ప్రోగుకాబడినవి. ఆ రెక్కలు ఆడిటర్ల జాబితాకు కనబడవు అనేక రూపములలో దుర్వినియోగం చెందుటకుకల్గు ఉపాయములు కలిగే సౌకర్యములు స్వీకార్యం. ఆర్థిక పక్షపాతంలో నిరహస్తులు ప్రాయుటకు గ్రంథములు చాల వని నానమని నెలం తరబడి జీతాలు బకాయిలు సర్దేసు రిజిస్టర్లు లేనంటే మేలు. ప్రావిడెంటుఫండు కట్టబడలేదు. 11 మాసములుగ,

పై చెప్పబడిన విషయములు మూలముగ తేటతెల్లమైనవి ఎయిడెడ్ పాఠశాలలో విద్యావ్యాప్తికంటే విద్యారోపణ చాల ఎక్కువ మోతాదు. పిల్చబడు ఉపాధ్యాయుల ఉద్యోగ భద్రతలేదు. ప్రసాదింపబడిన హక్కులు హరింపబడినవి. విద్యార్థులకు కనీస సౌకర్యములు. పూరక్కిన నియత్యాహము. నిస్పక్షత విద్యా వ్యాప్తికి మోహం కలుగజేయడం కనా నెల ప్రభుత్వము ఉపాధ్యాయ వేతనాలను భరించుచుంది - పాఠశాలలఖర్చులకు కొంతపైకం యివ్వబడుచుంది. అటువంటినందర్భములో మధ్యవర్తుల అవసరంయేమి. స్వర్గలు విద్యావ్యాప్తి అనుకంపమేవాని సహకరింపబడుట లేదు రాష్ట్ర ప్రభుత్వము కడుణక కర్తవ్యంగా కడపజిల్లాలోని ఎయిడెడ్ పాఠశాలను విద్యాశాఖాధికారి సర్వదేశము వదలి విద్యా కమిటీలు ఏర్పడిన వెంటనే వాటిని ఒప్పగించవలసినదని కోరుచున్నాను - అప్పుడు నమస్కారం అందిన విద్యావ్యాప్తి స్థాయి పెరుగుట సంభవము

శ్రీ కోశాంబీ మృతికి శ్రీ టి. లక్ష్మీనారాయణ రెడ్డిగారి సంతాపం

వెంగళమ్మచెరువు, జూలై 8

"శ్రీ డి. డి. కోశాంబీ, ప్రఖ్యాత గణిత శాస్త్రజ్ఞులు, ఆయన తాతా ఇన్‌స్టిట్యూట్ రీసర్చిలో గణితశాస్త్ర పండితులుగా పని చేస్తూ, శాంతిపుర్యమంలో మొదటివరకు జాతీయ, అంతర్జాతీయ శాంతి సదస్సులో పాల్గొని వలసవిధానానికి వ్యతిరేకంగా కృషి చేశారు. భారత శాంతి పుర్యమంపట్ల కేంద్ర ప్రభుత్వ వైఖరిని ఖండించి, ఆ వైఖరిని మార్చిందుకను వారు చేసిన కృషి ప్రశంసనీయం. వీరిమృతిమనదేశానికి తీరనినష్టం", అని శ్రీ టి. లక్ష్మీనారాయణ రెడ్డిగారి సంతాపం.

కోమర్రు చేనేత సొసైటీ నూతన డైరెక్టర్ల బాడీ

ఆత్తిలి, జూలై 8

తణుకు తాలూకా కోమర్రు శ్రీ సోమేశ్వర స్వామి దేవస్థ. కో.ఆపరేటివు సొసైటీ కార్యవర్గమును ఇటీవల ఎన్నుకున్నారు. శ్రీ కోటేశ్వరం మాణిక్యం అధ్యక్షులుగా, శ్రీ తిప్పా పెద కోటయ్య ఉపాధ్యక్షులుగా, శ్రీ కొడవటి భద్రయ్య, శ్రీ వాసా బసవరాజు శ్రీ బాడి శెట్టి నరసింహమూర్తి, శ్రీ అప్పా దాలకోటయ్య, శ్రీ అల్లం చక్రధరరావు గార్లు ఎన్నుకో బడ్డారు.

నిన్న హైదరాబాదు నగర ఆర్. టి. సి. ఉద్యోగులు అనుమతి దినాన్ని జరిపారు.

ఆదోని నూలు మిల్లు కార్మికులపై స్పిన్నింగ్ మాస్టర్ జుల్మానాలు

కార్మికుల్లో క్రమంగా వ్యాపించిన అసంతృప్తి

ఆదోని, జూలై. 8

కర్నూలుజిల్లా, ఆదోనిలోని

దేవాదాయ ధర్మాదాయ సంస్థల అజమాయిషీ బిల్లు

వంకా సత్యనారాయణ విమర్శ

హైదరాబాద్, జూలై 9

దేవాదాయ ధర్మాదాయ సంస్థల అజమాయిషీ విషయంలో ప్రభుత్వంతెచ్చిన బిల్లువల్ల ఆశించినంత ప్రయోజనం ఉండదని, ఈ బిల్లుపై జరిగిన చర్చను ప్రతిపక్షం తరపున ముగిస్తూ శ్రీ వంకా సత్యనారాయణ అన్నారు.

అధికారపక్ష సభ్యులు, అనధికారపక్ష సభ్యులు ఏకాభిప్రాయం వెలిబుచ్చిన అంశాల విషయంలోనయినా బిల్లులో సవరణలు తేవడానికి ప్రభుత్వం అంగీకరించాలని అన్నాడు.

దేవాదాయ, ధర్మదాయ సంస్థలట్రస్టీలతో వంశ - పారంపర్య హక్కును రద్దుచేయాలని, ట్రస్టీబోర్డుల నియమకంలో వంశ పారంపర్య హక్కు అనేది అస్తి హక్కులాంటి దేమీకాదని, అంచేత, కనీసం ఈ సంస్థలలో జరుగుతున్న అక్రమాలను, దోపిడీని నివారించడానికి వంశ పారంపర్యంగా వుండే ట్రస్టీబోర్డు సభ్యులతోపాటు ఇతరుల్ని కూడా నియమించాలని కోరారు.

సింహాచలం, అన్నవరం, ద్వారకా తిరుమలవంటి దేవస్థానాల్లో జరుగుతున్న అక్రమాలు అందోళన కరంగా వున్నవని చెప్పారు.

ట్రస్టీబోర్డు సభ్యులను నియమించితే అవి కాదన్నీ, ఆసిస్టెంటు, డిప్యూటీ కమిషనర్‌కు ఈ బిల్లు క్రింద యిచ్చారని దీనివల్ల ట్రస్టీలు కావలసినవారు ఈ ఉద్యోగులను లంచాలు మేపే అవకాశం గలదని అన్నారు. యిప్పటికే ఈ ఉద్యోగులు, ప్రొహిబిషన్ శాఖ ఉద్యోగుల్ని మించి లంచాలు గుంజుతున్నారని ఆరోపించారు.

దేవస్థానం ధర్మకర్తలు ధర్మభక్తులు అవుతున్నారని. గుడిని గుళ్ళో లింగాన్ని మింగేందుకు ధర్మకర్తలు సిద్ధమవుతున్నారని అన్నారు. ఒక దేవస్థానం కొట్టును వేలంవేస్తే, గత ఏడాది 40 వేలు ఆదాయం వచ్చిందని, ఎంతో అందోళన చేస్తేగాని వేలం చేయటానికి దేవస్థానం అధికారులు అంగీకరించ లేదని చెప్పారు.

ఈ సంస్థల ఋణాలూ, రాబడిని విద్యా, వైద్యాభివృద్ధిలాంటి సమాజాభివృద్ధి పథకాలకు వినియోగించాలని కోరారు.

సత్రీను ఈనాములు పట్టాలు యివ్వాలని, దేవాదాయ సంస్థలలో చిన్న పనివారే ఎంతో కొంత జీతీచేస్తున్నారని శ్రీ వంకా అన్నారు.

దేవాదాయ సంస్థల విషయంలో వచ్చిన వివాదాల విషయమై అధికార్లవద్దకు కోర్టులలో అప్పీలు చేసుకునే అవకాశాన్ని బిల్లులో కల్పించాలని కోరారు.

కమ్యూనిస్టుసభ్యులు సర్వేశ్వరరావు ప్రసంగిస్తూ వారసత్వపు ట్రస్టీషిప్ రద్దుచేయడానికి అవసరమైతే రాజ్యాంగాన్ని మార్చాలని అన్నారు.

శ్రీ గోవిందరావు (కమ్యూ) మాట్లాడుతూ దేవాలయ భూములను చేసుకునే కౌలుదార్లు కూడా చెయ్యగూడదని అన్నారు.

వి. సత్యనారాయణ (కమ్యూ) మాట్లాడుతూ, దేవాలయాలలో మిగులు నిధులను విద్య, వైద్యం, అభివృద్ధికి ఉపయోగ పెట్టాలని అన్నారు. సభలకు సంబంధించి కార్యాలయాలకు యీ నిధులను ఉపయోగించరాదని స్వతంత్ర సభ్యుడు శ్రీ రాజగోపాలనాయుడు. నేషనల్ డెమోక్రాట్ సభ్యుడు శ్రీ రామగోపాల రెడ్డి అన్నారు.

మంత్రి సమాధానం

కొన్ని దేవాలయాలలో మాత్రమే నిధులు మిగులుగా వున్నాయనీ, ఆ నిధులను ఒంగోలు బాండ్ల పథకానికి ఉపయోగించారనీ, పున్న మిగులు నిధులను, వైద్య, విద్య, సదుపాయాలకు వినియోగించగూడదని నిషేధం లేదని అన్నారు.

మంత్రి సమాధానం అసంపూర్తిగా మిగిసింది. శాసనసభ యింతో విషయంపై చర్చను ప్రారంభించింది.

వృద్ధాప్య పెన్షన్లు

వృద్ధాప్య పెన్షన్లపై నేడు శాసనసభలో చర్చ ప్రారంభమయింది.

వృద్ధాప్య పెన్షన్ల దరఖాస్తులను పరిశీలించడంలో జాప్యం జరుగుతున్నదని, కొత్త దరఖాస్తులను తీసుకొనటంలేదని సభ్యులు ప్రసంగించారు.

సామాజిక సంక్షేమ మంత్రి శ్రీమతి టి. యస్. సదాలక్ష్మి ప్రసంగిస్తూ, యీ సంవత్సరం ఇప్పటిలో, వృద్ధాప్య పెన్షన్‌లకు కోటిరూపాయలు కేటాయించారని చెప్పారు. ఇంకా 67 లక్షలు అవసరమని అంచనా వేయబడిందని చెప్పారు.

సర్వేశ్వరరావు ప్రసంగం

నేడు శాసనసభలో దేవాదాయ, ధర్మాదాయ బిల్లుపై జరిగిన చర్చలో పాల్గొంటూ కమ్యూనిస్టు సభ్యులు శ్రీ అత్తలూరి సర్వేశ్వరరావుగారు ఈ బిల్లు దేవాలయ నిర్వహణలో ఆశించినంత మార్పు తేలేదని అన్నారు. దేవాదాయశాఖ పుష్కోలు కాపీ విషయంలో పరిచయం లేకపోవటం ఒక కారణమన్నారు. అలాగే అర్చకుల అర్హతలు గూడా పాటించకపోవటం లేదు. ఉదాహరణ స్పష్టంగా లేనివారు అర్చకులుగా వుంటున్నారు. ట్రస్టీ బోర్డులో హరిజనులకు, స్త్రీలకు ప్రాతినిధ్యం వుండాలన్నారు. వారసత్వ రీత్యా సంక్రమించే ధర్మకర్తృత్వ వ్యవస్థకి కాలదోషం పట్టిందని అది వెంటనే రద్దుచేయాలన్నారు.

పోతుల గున్నయ్య (కాంగ్రెస్) దేవస్థానపు ఎస్టేట్యూటిల్ ఆఫీసును విమర్శిస్తూ మేనేజ్మెంటు, వారు క్రొత్త జమీందార్లుగా వెలారు. బోర్డులో హరిజనులకి, గిరిజనులకి ప్రాతినిధ్యం యివ్వాలి. దేవాదాయంలో హరిజన బాలుర వసతి గృహాలు నిర్వహించాలి. వారసత్వంలో కొనసాగిన ధర్మకర్తృత్వం రద్దుచేయాలి.

ఎస్. ఆర్. దాట్ల (మార్క్సిస్టు) ట్రస్టీ బోర్డుకి గ్రామాల్లో ఎన్నికలు జరపాలి. నామినేషన్‌లు కూడదు. కౌలు కేటు పద్ధతి కొనసాగిస్తూ భూములు చేసే కౌలు వారికి వర్తింప చేయాలి, అంతర్వేది దేవస్థానం భూములు చాలా సారవంతమైనవి. 90 ఏండ్లుగా కౌలుకిచ్చి కొన్న ఆసామి నామ మాత్రమైన కౌలుయిస్తున్నాడు. సెలెక్టుకమిటీ రిపోర్టులోని భిన్నాభిప్రాయంలో ప్రకటించినట్లు బోర్డులో హరిజనులకి, స్త్రీలకి రిజర్వేషన్ వుండాలి.

శ్రీ సి. రాజగోపాలనాయుడు (స్వతంత్ర)

(మిగతా 6 వ పేజీలో)

విజయవాడ ఆటో ఎక్స్ఛేంజి ప్రారంభోత్సవం

శ్రీ జగన్నాథరావుచే

విజయవాడ, జూలై 9

విజయవాడ ఆటో టెలిఫోను ఎక్స్ఛేంజి కేంద్రానికి కేంద్ర కమ్యూనికేషన్లు, పార్లమెంటరీ వ్యవహారాల సహాయమంత్రి శ్రీ ఆర్. జగన్నాథరావు నేటి సాయంత్రం ప్రారంభోత్సవం జరిపారు.

తంతి తపాలాశాఖ టైప్‌లైన్ మార్పిడిగానే ప్రయోగమేగాకుండా అసీ, పనినిర్వహణకు ప్రజల సహకారం చాల అవసరమని ఆయన ప్రారంభోత్సవ సభలో ప్రసంగిస్తూ అన్నారు.

కేంద్రం దృష్టిలో అన్నిరాష్ట్రాలు సమానమని ఆంధ్రప్రదేశ్‌కు చిన్నచూపు చూపటం జరగదని చెప్పారు. ఆంధ్ర మంత్రులు, నాయకులకు దేశ వ్యాపిత దృక్పథంతో వుండాలని పేర్కొన్నారు.

ఇక్కడ టెలిఫోనుశాఖ కొన్ని సంవత్సరాలలో వినిమయదారులకు తగినంత సంతృప్తి చేకూర్చలేకపోవటానికి కారణం టెలిఫోనుతీగలను కొంతమంది కత్తిరిస్తుండటమని తెలిపారు.

దేశాన్ని మన స్వయంశక్తిపైననే అభివృద్ధి జేసుకోవాలని, ఎల్లప్పుడూ విదేశాల సహాయాన్ని ఆశించకూడదని అన్నారు.

సక్రమ నిర్వహణకు ఉద్యోగులు, అధికారులు ఐక్యంగా పనిచేయాలని విజ్ఞప్తి చేశారు.

తాను ఈరోజు యిక్కడ యూనియన్ నాయకులతో సంప్రదించానని, వారు తెలిపిన కోర్కెలు సక్రమమైనవని. అయితే ఆఉద్యోగుల కోర్కెలను తీర్చడానికి తగిన నిధులు లేవని తెలిపారు.

తనకు సమర్పించిన మెమోరాండంలో తెల్పిన అంశాలు నెరవేరడానికి ఇంకా కొన్ని సంవత్సరాల కాలం పట్టుకుంటుందని ఆయన చెప్పారు.

తంతి తపాలాబోర్డు సభ్యులు శ్రీ సి. వి. వాసుదేవన్ ప్రసంగిస్తూ ఆటో ఎక్స్ఛేంజి విస్తరణ ఆంధ్ర కోస్తా ప్రాంతంలో కొనసాగుతుందని, వచ్చే సంవత్సరాంతంలోగా గుంటూరుకు ఈ ఆటో ఎక్స్ఛేంజి విస్తరింపబడుతుందని తెలిపారు.

ఇంకా 8 మాసాలలో యిక్కడ మరో వేయి టెలిఫోన్ కనెక్షన్‌లు యివ్వబడుతాయనికూడ చెప్పారు.

ఆంధ్రదేశంలో ముఖ్యమైన పట్టణాల మధ్య ప్రత్యక్ష డయలింగ్ పద్ధతిని నెలకొల్పాలని, టూఫ్ రేట్లు వెంటనే పై విజయవాడ టెలిఫోను సబ్‌స్క్రైబర్ల అపోషియేషన్ తరపున శ్రీ రాధాకృష్ణమూర్తి పంతులుగారికి ఒక మెమోరాండాన్ని సమర్పించారు.

సభా ప్రారంభంలో డిపార్టుమెంటల్ అధికారి ఆటో ఎక్స్ఛేంజి పథకం పూర్వోత్తరాలను వివరిస్తూ, ఈ ఆటో ఎక్స్ఛేంజిలో చుట్టుప్రక్కలనున్న మంగళగిరి, పోరంకి గ్రామాలుకూడ వస్తాయని తెలిపారు.

పట్టణంలో తంతి - తపాలా సౌకర్యాల అభివృద్ధిని ఉద్యోగుల సౌకర్యాలను, సాంస్కృతిక కార్యకలాపాలను ప్రస్తావించారు.

విజయవాడ ఆటో ఎక్స్ఛేంజి పథకనిర్మాణానికి రు.43,43000 ఖర్చయింది. అందులో రు. 6,16,000 భవననిర్మాణానికి, రు. 19,75,000 ఆటోమాటిక్ సామాగ్రికి, రు. 17,52,000 కేబుల్స్, వైర్లు, లైన్లకు ఖర్చయింది.

1987-88 నాటికి 4300 లైన్లవిస్తరణ పూర్తవుతుందని అధికారులు ప్రచురించిన బులెటిన్‌లో పేర్కొన్నారు.

జనగణమన గేయంతో సభముగిసింది.

సదనంతరం వైజ్ఞానిక కార్యక్రమాలు జరిగాయి. (వి.వి)

రు2కోట్ల85లక్షలతో జాయింట్ పట్టాల విభజనకు పథకం

రెవిన్యూబోర్డు పరిశీలిస్తున్నదని శాసనసభలో శ్రీ రామచంద్రారెడ్డి ప్రకటన

హైదరాబాద్, జూలై 9

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జాయింటు పట్టాలను విడదీసేందుకు గాను, రెవిన్యూబోర్డు ఒక పథకాన్ని పరిశీలిస్తున్నదని ఈ పథకాన్ని అమలు పరచడానికి 2 కోట్ల 85 లక్షలు వ్యయం కాగలదని రెవిన్యూ మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి నేడు రాష్ట్ర శాసనసభలో తెలియచేశారు.

కమ్యూనిస్టుసభ్యులు శ్రీ ఏ. సర్వేశ్వరరావు, శ్రీ ఎం. సత్యనారాయణల ప్రశ్నలకు సమాధానం చెబుతూ, ఈ పని పూర్తి చేయడానికి 4 సంవత్సరాలు పడుతుందన్నారు.

ఆంధ్రలో మొత్తం ప్రాంతానికి తెలంగాణాలో, మెదక్ జిల్లాకు, సమగ్రమైన పథకం తయారుచేయవలసిందిగా తాను రెవిన్యూబోర్డుకు సూచించానని అయన అన్నారు. ఈ కార్యక్రమానికి ఈ సంవత్సరం బడ్జెట్టులో లాంఛనప్రాయంగా 100 రూపాయలు గ్రాంటు మంజూరు చేయబడిందని అన్నారు.

న్యూఢిల్లీ అమెరికా రాయబార కార్యాలయం ముందు స్త్రీల ప్రదర్శన

వియత్నాంలో బాంబులకు నిరసనగా

న్యూఢిల్లీ, జూలై 9

ఉత్తర వియత్నాంపై అమెరికా బాంబులు వేయడాన్ని నిరసిస్తూ న్యూఢిల్లీలోవున్న అమెరికా రాయబార కార్యాలయంముందు వందలమంది స్త్రీలు ప్రదర్శన జరిపారు.

మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ రివల్షనరీ పార్టీల ఆధ్వర్యాన యీ ప్రదర్శన జరిపారు.

విజయవాడలో తిలక్ సంస్మరణగోష్ఠి

విజయవాడ, జూలై 9

వారం వారం విశాలాంధ్ర ప్రచురణాలయం మేడమీద జరిగే తరుణసాహిత్యగోష్ఠి 9-7-68 వ తేదీ శనివారం సాయంత్రం ప్రముఖ అభ్యుదయ కవి శ్రీ తిలక్ సంస్మరణ గోష్ఠిగా జరిగింది.

శ్రీ నిడుదవోలు వేంకటరావుస్వాగత ఉపోద్ఘాతాల తర్వాత, కథకులు శ్రీ యిస్మాయిల్, శ్రీ తిలక్‌ను స్మరిస్తూ శ్రీ శ్రీ వ్రాసిన "జవాబులేని ప్రశ్న" అన్న గేయం, కాళోజీ వ్రాసిన. "తమ్ముడూ!" "కవితల తిలకుడు లేడు" అన్న గేయాలు. శ్రీ మల్లవరపు విశ్వేశ్వరరావు వ్రాసిన "తమ్ముడూ, తిలక్!", హైదరాబాద్‌నుండి 'తిలక్ స్నేహబృందం' వ్రాసిన గేయం, శ్రీ వి. నరసింహారెడ్డి వ్రాసిన 'ఎంత దురదృష్టవంతుడ్రా!' అన్న గేయం, శ్రీ కొత్తపల్లి రవిబాబు వ్రాసిన "నువ్వు లేవు. నీ పాట వుంటుంది" అన్న గేయం వరుసగా వినిపించి తర్వాత మానవతా దృక్పథాలను ప్రస్ఫుటంగా 'ప్రతిబింబించే 'ప్రార్థన', 'విన్నపమ్', 'కీచం', 'అమృతం కురిసిన రాత్రి', 'ఎన్నిసార్లు', 'వెళ్ళిపోండి' అన్న శ్రీ తిలక్ గేయాలూ, 'ఆద్దంలో ఉన్నా' అనే తిలక్ కథనూ వరుసగా వినిపించారు.

హైదరాబాదులోని తిలక్ మిత్రబృందం వారు ఆలిండియా రేడియో హైదరాబాదు కేంద్రం వారిని కలుసుకుని శ్రీ తిలక్ మరణ వార్త, శ్రీ తిలక్ సంస్మరణ ప్రసారాల విషయం ప్రస్తావించగా శ్రీ తిలక్ హైదరాబాదులోనుంచి చెంచిరావుగారు అన్న మంచిపాటను చెప్పడాన్ని సభికులు గర్హించి, ప్రభుత్వం అసమర్థులైన అధికారులచేతిలో కళల భవిష్యత్తు తీసుకోవాలనీ, యువతరానికి చెందిన కళాకారులు, అభ్యుదయ సాహితి సభలకు తగిన గౌరవం యివ్వాలనీ అభిప్రాయ పడ్డారు.

వియత్‌నామ్ సమస్యా పరిష్కారానికై

జెనీవా మహాసభకు నాజర్ సుముఖత?

ఇందిరాగాంధి, నాజర్‌ల చర్చలు సమాప్తి

కైరో, జూలై 9

వియత్నామ్ సమస్య పరిష్కారానికి జెనీవాసభను తిరిగి సమావేశపరచాలని ప్రధాని ఇందిరాగాంధి చేసిన సూచనకు ఐక్య అరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు తన సహకారాన్ని తెలియ చేశారని అభిజ్ఞవర్గాల ద్వారా తెలుస్తున్నదని పి.టి.ఐ.విలేకరి వ్రాస్తున్నాడు.

ఇందిరా గాంధి-నాజర్‌ల తుది చర్చలు నేడు గంటన్నర పైగా జరిగాయి. అందులో వియత్‌నామ్ ప్రసక్తి వచ్చింది. అయితే ఇందిరాగాంధీసూచనలపై ఉత్తరవియత్నామ్ అభిప్రాయం ఇంకా తెలియనందున, ఈ సమస్యపై వివరంగా చర్చలు జరపలేదని తెలుస్తోంది. జతే 1954 జెనీవా ఒడంబడికను ఆదరణలో పెట్టడం వియత్నామ్ సమస్యా పరిష్కారానికి పంచి పద్ధతి అని నాజర్ భావించినట్లు తెలుస్తోంది.

జతే వియత్‌నామ్ సమస్య చర్చించడానికి నాజర్ ప్రత్యేకంగా ఆసక్తి చెలిబుచ్చలేదని తెలుస్తోంది.

ప్రధాని ఇందిరాగాంధీ తన సూచనలను వివరించారు.

సంప్రతింపులు పూర్తి అయిన తర్వాత ఉభయదేశాల ప్రతినిధులు సమావేశమై ఉభయ దేశాలమధ్య నిర్దిష్ట సహకారం గురించి రూపొందించడానికి పూనుకొన్నారు.

ఈ సంప్రతింపుల మూలంగా భారత, ఐక్య అరబ్ రిపబ్లికుల మధ్య సంబంధాలు మరింత సన్నిహితం కాగలవని భావించుతున్నారు.

ఆంధ్రప్రదేశ్ క్రైస్తవ యూనియన్ కాంగ్రెసు కార్యవర్గం జూలై 7న ప్రారంభమయింది.

జెనీవా సభకు అవకాశాలు లేనట్లే!

రాయిటర్ విలేకరి వ్యాఖ్య

వాషింగ్టన్, జూలై 10

వియత్నాం సమస్యపై జెనీవా మహాసభను తక్షణమే సమావేశ పరచాలన్న అభిప్రాయాన్ని చైనా వ్యతిరేకించడం, అమెరికా విముఖత ప్రదర్శించడం మూలంగా జెనీవాసభ జరిగే అవకాశాలు సన్నగిల్లినట్లేనని రాయిటర్ విలేకరి వ్యాఖ్యానిస్తున్నాడు.

అమెరికా న్యాయ ఉపసంహరించబడనిదే జెనీవా మహాసభ ప్రసక్తే లేదని చైనా ప్రధాని చౌఎన్‌లై నిరాకరించగా, ఉత్తరవియత్నాం ఎలాంటి ఉత్సుకత చూపడంలేదు గనుక ప్రస్తుతానికి జెనీవా మహాసభవల్ల ప్రయోజన మేమీలేదని అమెరికన్ విదేశాంగమంత్రి డీన్‌రస్క్ అన్నారు.

అమెరికాలో 60 శాతం పౌర విమానాలు బంద్

మెకానిక్‌ల సమ్మె ఫలితం

న్యూయార్క్, జూలై 9

మెకానిక్స్ సమ్మె కారణంగా అమెరికాలోని 60 శాతం పౌర రవాణా విమానాలునిలిచిపోయాయి.

సమ్మెను నిరవధికంగా సాగించాలని మెకానిక్‌ల సంఘం నిశ్చయించింది.

సమ్మె కారణంగా నిన్న ఒక్కరోజున 1½ లక్షల మంది ప్రయాణీకులు ఎక్కడి వాళ్ళక్కడ ఉండిపోయారు.

సెలవుపై అమెరికాలో ఉన్న వియత్నాంలోని అమెరికా సైనికులను తీసుకొనిపోవడానికై సైనిక విమానాలు సిద్ధంగా ఉండాలని అమెరికా రక్షణశాఖ జాతీయకమంత్రి సైరస్ వాన్స్ నేడు ఉత్తరువు చేశారు.

వియత్నాం వెళ్ళే వ్యక్తులపై ప్రాధాన్యత ఇవ్వాలనికూడా ఈ ఉత్తరువులో ఉంది.

కార్మిక పరిస్థితిపై సమగ్ర పరిశీలన అవసరం

కలకత్తా, జూలై 9

కొన్ని సందర్భాలలో విధి చేతన నిర్లాయక సంఘాల నిపాయులు సమస్యలను సృష్టిస్తున్నాయని, అందువలన ప్రత్యేకించి కార్మికుల పరిస్థితిపై దూర దృష్టి లక్ష్యంగా సమగ్ర పరిశీలన జరపాలని కేంద్ర కార్మికమంత్రి శ్రీ జగజ్జీవన రాం నేడిక్కడ పర్సనల్ మేనేజిమెంట్ అండ్ ఇండియన్ ఇన్‌స్టిట్యూట్‌లో ప్రసంగిస్తూ ఉద్ఘాటించారు.

స్వాతంత్ర్య సాధన అనంతరం పరిస్థితులు బాగా మారుతుండాయని, వేతనాలు, సాంఘిక భద్రతలు, పని పరిస్థితులపై అనేక పరిశీలనలు జరిగినప్పటికీ ఈ మార్గాలలో సమగ్ర విచారణలు జరగలేదని అలాంటి సమగ్ర పరిశీలనలు జరపడానికి యిది తగిన సమయమని పేర్కొన్నారు.

ప్రస్తుత పరిస్థితులకు తగినట్లుగా కార్మిక చట్టాలలోని కొన్ని అంశాలను సవరించడం అవసరమని తెలిపారు.

కేరళలో మంచి, సుస్థిర ప్రభుత్వ స్థాపన

ప్రతిపక్ష పార్టీల ప్రధాన కర్తవ్యం

పత్రికా గోష్ఠిలో కమ్యూనిస్టు నాయకులు గోవిందన్ నాయర్ ఉద్ఘాటన

కాలికట్, జూలై 9

వచ్చే జనరల్ ఎన్నికలలో కేరళలో ప్రతిపక్షాలకు ప్రధాన సమస్య "ప్రజలకు నిలకడయైన మంచి ప్రభుత్వాన్ని కలుగచేయడం" అని భారత కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కార్యదర్శివర్గ సభ్యుడు, పార్లమెంటు సభ్యుడునైన శ్రీ యం. యస్. గోవిందన్ నాయర్ అన్నారు. "రాష్ట్రంలో పనేం గనుక సుస్థిర ప్రభుత్వాన్ని స్థాపించి చేస్తేతప్ప, ప్రజాతంత్ర ఉనికికే ప్రమాదం వాటిల్లుతుంది" అని ఆయన అన్నారు.

పరిపాలనలో నిలకడతనం లేకపోవడం, ప్రజాతంత్రానికే ప్రజలు విశ్వాసం సడలిపోయేటట్లు చేయగలదని శ్రీ గోవిందన్ నాయర్ పెర్కొనారు.

సుస్థిర ప్రభుత్వ సమస్యపై ఎన్నికల ప్రభావం. అభివృద్ధిపార్టీలతోను, యునైటెడ్ లీగ్‌తోను కూడిన విశాల ఐక్యసంఘటనపై ఆధారపడాలని గోవిందన్‌నాయర్ అన్నారు.

కనీస కార్యక్రమ ప్రాతిపదికపైన ఇతర ప్రతిపక్షాలతో తమ పార్టీ సంప్రతింపులు సాగించుచున్నదని శ్రీ నాయర్ అన్నారు.

భూసంస్కరణలువంటి మౌలికసమస్యల పైన ఎన్నికల ఒప్పందాలలో కమ్యూనిస్టు పార్టీ రాజీపడేటట్లు లేదు. 1965 ఎన్నికల సమయం ఒక కార్యక్రమం మరి యాభై రూపాయిందివ్వ బడింది. ఈ మధ్యయిదాపై ప్రతిపక్ష పార్టీలమధ్య చర్చలు సాగుతాయి. ఈ మధ్యయిదాలోని అనేక అంశాలను యునైటెడ్ లీగ్ వ్యతిరేకించు తుందని నేను భావించడంలేదు" అని శ్రీగోవిందన్ నాయర్ అన్నారు.

యునైటెడ్ పరిపక్వత అని తమపార్టీ చేసే విమర్శలో మార్పేమీలేదని గోవిందన్ నాయర్ అన్నారు. కనీస కార్యక్రమం ప్రాతిపదికపై కమ్యూనిస్టుపార్టీతోనూ ప్రతిపక్ష పార్టీలతో ఎన్నికల ఒప్పందాన్ని చేసుకోవానికి యునైటెడ్ లీగ్ సంసిద్ధతను తెలియచేస్తూ పత్రికలలో తీర్మానం చేసినది. ఇది హర్షించదగిన విషయం అని శ్రీగోవిందన్ నాయర్ అన్నారు.

లీగ్ మైనారిటీ ప్రజాసంస్థ. మైనారిటీ ప్రజల హక్కులను కాపాడాలనే లీగ్ ఆసక్తిని తమపార్టీ బలపరచుతుందని గోవిందన్‌నాయర్ అన్నారు.

1965 ఎన్నికల తర్వాత యునైటెడ్‌లీగ్‌లో వచ్చిన మార్పేమిటని ప్రశ్నించగా గోవిందన్ నాయర్ ఇలా అన్నారు:

ప్రత్యామ్నాయ ప్రభుత్వం ఏర్పరచడానికి కమ్యూనిస్టుపార్టీతో బహిరంగంగా ఒప్పందం చేసుకొనేదానికి లీగ్ అంగీకరించు తున్నది. ఇది గమనించదగ్గ మార్పు.

1965 ఎన్నికల సమయంలో కూడా, కనీస కార్యక్రమ ప్రాతిపదికపైన యునైటెడ్ లీగ్‌తో అవగాహనకు రావడానికి తమపార్టీ సిద్ధమని భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ కార్యదర్శి శ్రీ రాంగే అన్నారని గోవిందన్ నాయర్ చెప్పారు.

నాయర్ సేవాసమితి, కేరళకేంద్ర కాంగ్రెస్ లాంటి మత సంస్థలు కేరళలో ఉన్నాయనీ, ఒక్క లీగ్‌నే నిందించ నవసిన పనిలేదనీ అన్నారు.

రూపాయి విలువ తగ్గింపు

రూపాయివిలువతగ్గింపువల్ల పారిశ్రామికాభివృద్ధికి భంగం కల్గుకుందని శ్రీ గోవిందన్ నాయర్ అన్నారు.

విదేశవర్తకాన్ని జాతీయంచేసి, దిగుమతుల లైసెన్సుల విధించియున్నట్లయితే అర్థిక సంక్షోభాన్ని రూపాయివిలువ తగ్గించవలసిందే పరిమ్మరించడం సాధ్యమయేది అని గోవిందన్ నాయర్ అన్నారు.

రూపాయివిలువ తగ్గింపు చర్యను ఇపుడు రద్దుచేయడం సాధ్యంకాదు. కాని అమెరికా ఒత్తిడివల్ల రూపాయి విలువ తగ్గించడంనుండి దేశాన్ని రక్షించవలసిన అవసరం మనకున్నదని శ్రీ నాయర్ అన్నారు.

ప్రభుత్వ తప్పు విధానాలను వ్యతిరేకంగా సెప్టెంబర్‌లో పార్లమెంటు ఎదుట బ్రహ్మాండమైన ప్రజా ప్రదర్శనలను చేయడానికి తమ పార్టీ సన్నాహం చేస్తున్నదని గోవిందన్ నాయర్ అన్నారు.

జూలై 20 న అమెరికా వ్యతిరేక ప్రదర్శనలు

వియత్నాంలో అమెరికా దురాక్రమణకు వ్యతిరేకంగా జూలై 20న భారత కమ్యూనిస్టు పార్టీ దేశవ్యాపితంగా ప్రదర్శనలు, బహిరంగ సభలు జరుపుతుందని శ్రీ గోవిందన్‌నాయర్ అన్నారు.

ఆరోజు అమెరికా కార్యాలయాలముందు సహకారశాఖముందు ప్రదర్శనలు జరుగుతాయని ఆయన అన్నాడు.

ఈసమస్యపై భారత ప్రభుత్వం ఉదాసీన వైఖరి నవలంబిస్తున్నదనీ ఆయన అన్నాడు.

కేరళలో కమ్యూనిస్టుపార్టీ, అమెరికా దురాక్రమణకు వ్యతిరేకంగా లక్ష సంతకాలు సేకరించి, అమెరికా రాయబారికి పంపుతుందని ఆయన అన్నారు. వియత్నాంలో అమెరికా విజయం పొందితే, నూతనంగా స్వాతంత్ర్యం పొందిన దేశాలకు ప్రమాదం వాటిల్లగలదని ఆయన అన్నారు.

అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమంలో నీలికపట్ల అమెరికా చిన్న చిన్న దేశాలపై దురాక్రమణలు జరుపుతున్నదని అన్నారు.

శ్రీ భరతన్ సస్పెన్షన్

ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధికి, పౌర సన్మానం చేయాలనుకుంటే ప్రతిపాదనను బలపరచిన కాలికట్ మేయర్ శ్రీ భరతన్‌ను పార్టీనుండి సస్పెండుచేయడం న్యాయమైనదేనని శ్రీగోవిందన్‌నాయర్ అన్నారు.

ప్రజలపట్ల భరతన్‌కు కొన్ని విధులున్నాయి. పార్టీపట్ల ఆయనకు కొన్ని విధులున్నాయని అయన అన్నారు.

వియత్‌కాంగ్ గెరిల్లాల విజయాలు

హాంకాంగ్, జూలై 9

దక్షిణ వియత్నాం జాతీయ విముక్తి సైన్యాలు, ఈ వారంలో మూడు బలమైన దెబ్బలు తీశాయని విముక్తి సంఘటన వార్తా సంస్థ ప్రకటించింది.

13 న హైవే ప్రాంతంలో జూలై 2 వ తేదీన విముక్తిదళాలు బెటాలియన్‌పై దాడిచేశాయి. మరోచోట టాంబులవరం దారవానిని గెరిల్లాలు పూర్తిగా ధ్వంసం చేశారు.

కమాండు బ్రిడ్జిదగ్గర మరో అమెరికా సైనిక రిజిమెంట్‌ను గెరిల్లాలుతుడిచివేసారు

రూపాయి విలువ తగ్గింపు తర్వాత ధరలు పెరగలేదట

శచీన్ చౌధురి

కలకత్తా పత్రికాగోష్ఠి

కలకత్తా, జూలై 9

రూపాయి విలువ తగ్గింపు తర్వాత ధరలు పెరగలేదని కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ శచీన్ చౌధురి నేడిక్కడ దమదమ్ విమానాశ్రయంలో పత్రికా విలేకరుల ప్రశ్నలకు సమాధానమిస్తూ బుకాయించారు.

రూపాయి విలువ తగ్గింపుకు ఎంతో కాలం ముందే ధరలు పెరిగాయని ఆయన వాదించారు.

ప్రస్తుత పరిస్థితులలో కొత్త పన్నులు వేయాలని ప్రభుత్వం అనుకొంటున్నదా? అన్న ప్రశ్నకు సమాధానంగా కొత్తపన్నులు వేయటం తనకు ఇష్టంలేదనీ, దేశానికి అవసరమయితే మాత్రం కొత్త పన్నులు వేస్తానని శ్రీ శచీన్‌చౌధురి అన్నారు. "ప్రతివారిని ఆకాంక్ష, ప్రతికేంద్రకు శక్తి లేకపోతే, చచ్చిపోవచ్చు"అని ఆయన అన్నారు.

శ్రీ చౌధురి బొంబాయిలోని కలకత్తా వర్తకులతో మాట్లాడుతూ భారతదేశం స్వయంపోషకం కావాలనే వాంఛ విదేశాలలో దాగా వ్యక్తమయిందని అన్నారు. భారతదేశమంటే అపార గౌరవాభిమానాలను పట్టిన రాజ్యాలు ఒలక బోస్తున్నాయని అయన చెప్పారు.

భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ ఆ దేశాల ప్రజలు ఎంతో అభిమానిస్తున్నారని రూపాయి విలువను తగ్గిస్తూ భారత ప్రభుత్వం తీసుకొన్న చర్యను 'సాహసవంతమైనదిగా' భావిస్తున్నారని ఆయన అన్నారు.

తాను పర్యటించిన అన్ని దేశాలలో భారత స్థితిగతులను గురించి, సమస్యలను గురించి విన్నవించానని, వారి సమస్యలను గురించి కూడా చర్చలు జరిపానని ఆయన అన్నారు.

ఒక పత్రికా విలేకరి అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ, నా పర్యటనోద్దేశ్యం మీకు తెలిసి వుండే, నా పర్యటన జయప్రదమైందని మీరు కూడా భావిస్తే వుండేవారు. నేను ఆ దేశాలకు వెళ్ళినట్లా వారు చెప్పేది వినేందుకు. మన పరిస్థితులను వివరించేందుకు మాత్రమే. మన పరిస్థితులను బాగా వివరించాననే అనుకుంటున్నాను, దీనర్థం వారు మనకు పెద్ద మొత్తాల్లో ఆర్థిక సహాయం చేస్తారని కాదు అని ఆసక్తి విషయాన్ని బయట పెట్టారు.

బ్రిటన్, పశ్చిమ జర్మనీలు చేయనున్న సహాయాన్ని గురించి అడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తూ, బ్రిటన్ ధారాళ ఇచ్చినకొద్దీ సహాయం మేరకే ఈసారి కూడా ఇవ్వవచ్చునని, పశ్చిమ జర్మనీ విషయంలోకూడా అలాగే జరుగవచ్చునని. అయితే ఆ సహాయం ఏ రూపంలోఉటుందో చెప్పజాలనని ఆర్థిక మంత్రి చెప్పారు.

తాష్కెంట్ ఒప్పందంపట్ల పాక్ వైఖరి అసంతృప్తికరం

కైరోలో ఇందిరాగాంధీ పత్రికాగోష్ఠి

కైరో, జూలై 9

తాష్కెంట్ ఒప్పందాన్ని పాకిస్తాన్ అమలు జరుపుతున్న తీరు తనకి పూర్తి సంతృప్తి కరంగా లేదని భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ నేడిక్కడొక పత్రికా గోష్ఠిలో అన్నారు.

'చేయవలసింది ఇంకా చాలావుంది' అని ఆమె అన్నారు.

తాష్కెంట్ ఒప్పందాన్ని సూటికి సూటు పాక్ చిత్తశుద్ధితో అమలు జరపాలనేది భారత ప్రభుత్వ వైఖరి అని స్పష్టం చేశారు.

వియత్నాం విషయమై పత్రికావిలేకరులు అడి

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్

ప్రకటన నెం (9) 1966

గ్రూపు IV సర్వీసెస్ (ఎస్. ఎస్. ఎల్. సి. స్టాండర్డు) ఎగ్జామినేషన్. 1966

ఆంధ్రప్రదేశ్ మినిస్టీరియల్, జుడిషియల్ మినిస్టీరియల్ సెక్రటేరియట్ ట్రెజరీ, అకౌంట్స్ సబార్డినేట్ సర్వీసెస్‌లో ఉద్యోగముల రిక్రూట్‌మెంటు.

ఈదిగువ ఉదహరించిన ఉద్యోగాలకు సరాసరి రిక్రూట్‌మెంటు చేసుకొనేందుకుగాను 1966 లో ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించే పోటీ పరీక్షకు ఎస్. ఎస్. ఎల్. సి. స్టాండర్డుగల అభ్యర్థులనుండి దరఖాస్తులు కోరడమైనది.

(I) లోయర్ డివిజన్‌క్లర్క్స్: ఆంధ్రప్రదేశ్ మినిస్టీరియల్, జుడీషియల్ మినిస్టీరియల్ సర్వీసెస్.

లోయర్ డివిజన్ అకౌంటెంట్స్: ఆంధ్రప్రదేశ్ ట్రెజరీ, అకౌంట్స్ సబార్డినేట్ సర్వీస్.

(a) సెక్యూరిటీ డిపాజిట్ అవసరమైనది మరియు

(b) సెక్యూరిటీ డిపాజిట్ అవసరం లేనిది

(II) టైపిస్ట్స్, స్టెనోటైపిస్ట్స్ : ఆంధ్రప్రదేశ్ మినిస్టీరియల్, జుడీషియల్ మినిస్టీరియల్, సెక్రటేరియట్ సర్వీసెస్.

వయస్సు : 1-7-1966నాటికి 17 సంవత్సరాలు నిండివుండాలి. 25 సంవత్సరాలు దాటివుండకూడదు. షెడ్యూల్డ్ కులములు షెడ్యూల్డ్ జాతులు, ఏజన్సీ ప్రాంతాలలోని ఆదిమవాసి తెగలవారికి వయస్సు విషయంలో 5 సంవత్సరాలు సడలింపబడును.

అర్హతలు : కాలేజీలో చేరుటకు అర్హతతో ఎస్. ఎస్. ఎల్. సి లో గాని హెచ్. ఎస్. సి. లో గాని, హెచ్. ఎస్. ఎల్. సి. గత హైద్రాబాద్ స్టేట్‌లోగల కోర్సు-క్లాస్ I లేక క్లాస్ II లేక క్లాస్ III లో (విడి భాగాలలో కాకుండా మొత్తం)లో గాని, లేదా మద్రాస్, ఆంధ్రా, ఉస్మానియా యూనివర్శిటీలు నిర్వహిస్తున్న ఫైనల్ పరీక్షలలో గాని కృతార్థులై వుండాలి. లేక ఎస్. ఎస్. ఎల్. సి.; హెచ్. ఎస్. సి.; లేక హెచ్. ఎస్. ఎల్. సి. (విడివిడి భాగాలుగా)లో వివిధ సబ్జక్టులలో నిర్ణయించిన శాతం మేరకు మార్కులు పొందినవారు అర్హులు. లేక సర్వీస్‌కమిషన్ నిబంధనావళిలో అనుబంధం I లో తెలిపిన అర్హతలు గలవారు కూడా ఈ పోటీ పరీక్షకు అర్హులు.

పెంపరరీ ప్రభుత్వ ఉద్యోగులు, సివిల్ సప్లయి డిపార్టుమెంటులో డిస్చార్జి చేయబడిన వారు, ఆడిపార్టుమెంటులో యింకా కొనసాగుతూవున్నవారు. (బ.ఎస్. ఏ. తోసహా) యుద్ధంలో సేవచేసినవారు, మాజీ బర్మా ప్రభుత్వఉద్యోగులు,డిఫెన్స్‌డిపార్టుమెంటులో డిస్చార్జి చేయబడిన సివిలియన్ ఉద్యోగులు భారత్ ప్రభుత్వ రేషనింగ్, సివిల్ సప్లయిస్ డిపార్టుమెంటులో రిట్రెంచ్ చేయబడిన ఉద్యోగులు. ఎస్టేట్స్ ఎదాలిషన్‌ట్రిబ్యునల్స్ (విజయనగరం, చిత్తూరు)లో రిట్రెంచ్ చేయబడిన ఉద్యోగులు, రెగ్యులర్ పద్ధతి మీద రాష్ట్ర ప్రభుత్వం సర్వీసులోనివారు తూర్పు పాకిస్తాన్‌నుంచి వచ్చిన కాందిశీకులు బంగారు కంట్రోల్ ఆర్డరువల్ల తమ వనులు పోగొట్టుకొన్నవారు, బర్మా, సింహళదేశాల నుండి తరలి వచ్చిన వారికి వయస్సు విషయంలోను, విద్యార్హతల విషయంలోను కొంతవరకు మినహాయింపులు యివ్వబడతాయి. పాకిస్తాన్ నుండి భారతదేశం వచ్చి చేసిన కాందిశీకులకు, సైనిక, వైమానిక, నావికాదళాల రద్దువల్ల విడుదల చేయబడిన వారికి కూడా వయస్సునందు, విద్యార్హతలందు కొంత వరకు సడలింపు వుంటుంది.

ఇంకా పూర్తి వివరాలు కావలసినవారు కమిషన్‌వారి "అభ్యర్థులకు సమాచారం"లో చూడవలెను.

కమిషన్స్ ఆఫీసులో దరఖాస్తులు స్వీకరించుటకు తుది గడువు : 10-8-1966.

యుద్ధ సర్వీసులో (బ. ఎస్. ఏ. లో పాల్గొన్న వారితోసహా) పాల్గొన్నవారు రు 10లు ఫీజు చెల్లించాలి. షెడ్యూల్డ్‌కులములు షెడ్యూల్డ్ జాతులు, ఆదిమవాసి తెగలవారు ఫీజు కట్టనవసరంలేదు.

పూర్తి వివరాలు, అప్లికేషన్ ఫారాలు శెక్రటరీ ఆంధ్ర ప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్, హైద్రాబాద్‌కు వ్రాసి తెప్పించుకొనవలెను. అభ్యర్థులుతాము ఏ ఉద్యోగానికి దరఖాస్తు చేయుచున్నదీ వ్రాయాలి. అప్లికేషన్ ఫారం, వివరాలు కోరేదానితో 50 పైసల విలువగల స్టాంపు చేసిన ఇండియన్ పోస్టల్ ఆర్డరును, అసిస్టెంట్ శెక్రటరీ. ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ హైద్రాబాద్‌కు, చెల్లించేందుకు వీలుగా జత చేసి పంపించాలి. దీనితో 25×10 సెంటీమీటర్ల కవరుపై 20 పైసల పోస్టల్ బిళ్లను అతికించి మరీ పంపించాలి. సక్రమంగా లేని అభ్యర్థన పత్రాలు నిరాకరించబడతాయి.

బొంబాయిలో కనీ వినీ ఎరుగని నీటి కరువు

పౌరులను తరలించాలని సూచన : స్థూళ్లు మూతపడే ప్రమాదం

బొంబాయి, జూలై 8

తీవ్ర వర్షాభావ పరిస్థితులు ఫలితంగా బొంబాయి ప్రజలు నీటికి సైతం నోచుకోని దుర్భర పరిస్థితి ఏర్పడింది.

ఇప్పటికే బొంబాయిలోనూ, పరిసర ప్రాంతాల్లోనూ గంటన్నర నుండి 5 గంటల వరకు నీటి సరఫరాను నిలిపివేస్తూ బొంబాయి కార్పొరేషన్ ఉత్తర్వులను జారీ చేసింది. ఇంకా అదనంగా నీటి సరఫరాను పరిమితం చేస్తూ నేడు కొత్త ఉత్తర్వులు జారీచేయబడ్డాయి.

నేడు జారీ చేయబడిన ఉత్తర్వులలో, నీటిని జాగ్రత్తగా ఉపయోగించుకో వలసిందిగా రేపు అధికారులకు రైల్వే అధికారులకు ఆదేశాలు ఇవ్వబడ్డాయి.

బొంబాయికి నీటి సరఫరా కావించవలసిన నదీ పరీవాహ ప్రాంతాలలో, వర్షాలు సీమాత్రం పడని కారణంగా "తీవ్ర పరిస్థితులు" ఏర్పడ్డాయని బొంబాయి అధికారులు ప్రకటించారు.

మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నాయక్ నిన్న పారిశ్రామికవేత్తలతోనూ, కార్మిక ప్రతినిధులతోనూ యీ తీవ్ర పరిస్థితిని గురించిచర్చించారు. మున్సిపల్ కమిషనర్‌తో యీ విషయమై రేపు చర్చలు జరుపుతానని ఆయన ప్రకటించారు.

కొన్ని పరిశ్రమలకు మినహా మిగతా పరిశ్రమ లన్నింటికీ నేటినుండి ప్రతి బుధవారం నీటి సరఫరా ఆపివేయటానికి నిన్నటి సమావేశంలో అంగీకారం కుదిరిందని శ్రీ నాయక్ ప్రకటించారు.

వయసుమీరిన వారిలో నహా అత్యవసరంగా ఉండవలసిన వారిని మినహాయించి, మిగతావారిని, బొంబాయినుండి నీటి కరువు దృష్ట్యా తరలించవలసి వుందని మున్సిపల్ కమిషనర్ తనకు పంపిన వర్తమానంలో సూచించారని, అయితే అలా చేయటం సులభసాధ్యమైన పని కాదని శ్రీ నాయక్ అన్నారు. నగరపౌరులను తరలించే సమస్య ఉత్పన్నం కావుండా గడ్డు పరిస్థితిని అధిగమించేందుకు తీసుకోవలసిన చర్యలను గురించి ఆలోచిస్తానని శ్రీ నాయక్ అన్నారు.

ఎట్టి గడ్డు పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు నగర పౌరులను సన్నద్ధంచేసే దృష్ట్యా తన సూచనను తాను చేసినట్లు మున్సిపల్ కమిషనర్ ఒక ప్రకటన చేస్తూ అన్నారు.

పరిస్థితి మరీ విషమించితే నగర ప్రజలు భయభ్రాంతులు కావుండా నివారించేందుకు, మానసికంగా ఇప్పటినుండీ వారిని రానున్న గడ్డు పరిస్థితిని ఎదుర్కొనేందుకు సన్నద్ధం చేయాలని ఆయన అన్నారు.

నీటి కరువుదృష్ట్యా పౌర జనాభా తరలించిన పక్షాన బొంబాయి నగర చరిత్రలోనే లేనిది, అలాంటి అవాంఛనీయ పరిస్థితి ఏర్పడకూడదనే వాంఛిస్తున్నానని ఆయన తన ప్రకటనలో తెల్పారు.

కొన్ని ఎత్రికలలో నగర పౌరులను తరలించే పథకాలను గురించి వార్తలు వచ్చాయని, ఈ వార్తలు ప్రజలలో తీవ్రాందోళనను కల్గించాయని, కార్పొరేషన్ నగరపాలనను తరలించేపథకాన్ని రూపొందిస్తున్నదా? వివరించవలసిందిగా కార్మిక నాయకులు శ్రీ హెచ్. ఎస్, త్రివేది కోరగా, కమిషనర్‌పై ప్రకటన చేశాను.

జూలై 20 లోపు వర్షంపడని పక్షంలో బొంబాయిలోని విద్యాసంస్థల నన్నింటినీ ఒక నెలపాటు మూసివేయాలని సూచిస్తూ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ముఖ్యమంత్రి నాయక్‌కు వర్తమానం పంపారు.

ప్రతిరోజూ 35 కోట్లు గ్యాలెన్ల నీరు బొంబాయి ప్రజల అవసరాలకు సరఫరా చేయవలసి వుండగా 18 కోట్ల గ్యాలెన్లు మాత్రమే ప్రస్తుతం సరఫరా చేయబడుతున్నది.

ఇండోర్‌లో నీటి వినియోగంపై ఆంక్షలు

ఇండోర్, జూలై 8

ఇండోర్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రతిరోజూ ఒక గంటపాటు నీటి సరఫరాను నిలిపివేస్తూ ఉత్తర్వులు జారీచేసింది. 6 లక్షల జనాభా కల్గిన ఈ పట్టణానికి యస్వంత్‌సాగర్ నుండివీరు సరఫరా చేయబడుతున్నది. వర్షాభావ పరిస్థితుల ఫలితంగా ఈ చెరువు నీరు రోజు రోజుకూ ఎండిపోతున్నది. ఈ చెరువులో ఇప్పుడు అక్కడక్కడ గుంటలలో మాత్రం నీరున్నది.

పట్టణంలోని బావులు ఇదివరకే ఎండిపోయాయి. నీటికరువును అధిగమించేందుకు ఇటీవల 3 మాసాలుగా రాత్రి ఆహార ఇంజనీరింగ్‌శాఖ రవ్వెన గొట్టపుబావుల వల్లకూడా ఏమీ ప్రయోజనం లేకుండా పోయింది.

ఆర్థిక విధానాల్లో వ్యాపార వర్గాల ఇతోధిక పాత్ర

వణిక్ప్రముఖుని ప్రసంగం

అహమ్మదాబాద్, జూలై 8

వ్యాపారవర్గాలు దేశ ఆర్థిక విధానాలను రూపొందించడంలో ఇతోధికపాత్ర వహించవలసివుందని భారత వ్యాపార పారిశ్రామిక మండలి సమాఖ్య అధ్యక్షుడు శ్రీ రమణ్‌భాయ్ బి. అమీన్ నేడిక్కడ వ్యాపారవర్గాల సమావేశంలో ప్రసంగిస్తూ అన్నారు.

రూపాయి విలువ తగ్గింపువల్ల ఇంతవరకు ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు పూర్తిగా విఫలమయినట్లు రుజువయిందన్నారు.

వ్యాపార, పారిశ్రామిక రంగాలలో అనుభవమున్న వాణిజ్యవర్గాలు ప్రస్తుత అవకాశాన్ని జారవిడువరాదనీ, భారతదేశ విధానాన్ని రూపొందించేవారికి బాగా తోడ్పడాలన్నారు,

భవిష్యత్తుకు పెట్టుబడిదారులు దారిచూపగల సమయం ఆసన్నమయిందన్నారు.

రూపాయి విలువ తగ్గింపువల్ల ధరలుపెరగక తప్పదనీ, అయితే వాటిని మరీ పెంచకుండా వ్యాపారస్తులు నిగ్రహం వ్రదర్శించాలన్నారు.

దేశానికి సంబంధించిన సాంఘిక, ఆర్థిక సమస్యలలో వాణిజ్య వర్గాలు తమ వంతు పాత్రను నిర్వహించాలన్నారు.

డిపార్ట్‌మెంటు స్టోర్లకు సరకుల సక్రమ సరఫరా

కేంద్ర మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, జూలై 8

దేశంలో స్థాపింపబడే డిపార్టుమెంటు స్టోర్సుకు జీవితావసరాలు తప్పకుండా సరఫరా అయ్యేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని వ్యవసాయ సహకార ఉపమంత్రి శ్రీ యస్. డి. మిశ్రా నేడన్నారు.

ఉత్పత్తి దార్లలో సంప్రతించి ఇందుకు తగిన చర్యలను తీసుకోవడానికి వస్తు సరఫరాల కమిషనర్‌కు పూర్తి అధికారాలు ఇచ్చినట్లు ఆయన వెల్లడించారు.

అవసరమైతే, ఉత్పత్తిదార్లనుండి జీవితావసరాలను నిర్బంధంగా సేకరించడానికి ప్రభుత్వం తగు చర్యలు తీసుకోంటుందన్నారు.

సుంకాలపై చర్చల్లో పాశ్చాత్య దేశాలకు భారత్ హెచ్చరిక

జెనీవా, జూలై 8

వర్తమాన దేశాల ప్రయోజనాలను గురించి పాశ్చాత్య దేశాలు పట్టించుకోనట్లయితే భారతదేశం సుంకాలు వాణిజ్య సంధి దేశాల వ్యాపార సంప్రతింపుల కమిటీ సమావేశాన్ని బహిష్కరిస్తుందని భారతదేశ ప్రతినిధి శ్రీ లాల్ నేడన్నారు.

సుంకాల తగ్గింపు సమస్యపై సాగుతున్న చర్చల ధోరణి చూస్తే వర్తమాన దేశాలకు ఏ విధంగానూ ఇవి ఆకర్షణీయంగా లేవని శ్రీఆర్‌లాల్ అన్నారు. కీర్తిశేషులుఅమెరికా అధ్యక్షుడు కెన్నెడీ చేసిన సూచనపై ఈ సంప్రతింపులు జరుగుతున్నవి.

ఈ సమావేశంలో 50 దేశాలు పాల్గొంటున్నాయి. పారిశ్రామిక సరకులపై సుంకాలను తగ్గించడం ఈ సమావేశ లక్ష్యం అయితే, అనేక ప్రాధ్య దేశాలు ఇందుకు ఏదో ఒక సాకుతో ఆటంకాలు పెడుతున్నాయి.

సుంటూరుజిల్లా - ఒంగోలు తాలూకాలో 9 గ్రామాలు పట్టీకరణ గావింపబడతాయని శ్రీ జె. వి. నరసింగిరావు తెలిపారు.

శ్రీనగర్‌లో పాక్ ఏజెంట్ల విచారణ ప్రారంభం

శ్రీనగర్, జూలై 9

గతమాసంలో కాశ్మీరుకు వచ్చేముందు, కాశ్మీరు ముఖ్యమంత్రి సాదిక్‌ను, రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు సయ్యద్ మీర్ క్వాసిమ్, సమాజాభివృద్ధిశాఖ మంత్రి గులామ్ రసూల్‌ఖాన్‌లను హత్య చేయాలని ప్రయత్నించామని పాకిస్తాన్ ఏజెంటులు నేడిక్కడ అంగీకరించారు.

ప్రత్యేకకోర్టులో పాకిస్తాన్ ఏజెంట్లవిచారణ నేడుప్రారంభమయింది.ఈ హత్యలు చేస్తే ఒక్కొక్కరికి 50వేల రూపాయలయిస్తామని పాకిస్తాన్ గూఢచారిశాఖ డిప్యూటీ డైరెక్టరు మాలిక్ హబీబుల్లా సలహా యిచ్చారని వారు చెప్పారు.

ఇందులో పాకిస్తాన్ రివాల్వర్లు, చేతి బాంబులు గూడా యిచ్చారని వారు చెప్పారు.

హానోయ్ నుండి డిగోల్ దూత ఢిల్లీ రాక

న్యూఢిల్లీ, జూలై 6

పరిస్థితులు స్వయంగా పరిశీలించేందుకై అధ్యక్షుడు డిగోల్ తరపున హానోయ్‌కి వెళ్ళిన జీన్ సెయింట్సు ఆదివారం ఢిల్లీ వస్తున్నారు.

ఆయన ఢిల్లీలో మూడు రోజులుంటారు. ఇక్కడ భారత ప్రభుత్వంతో వియత్నాం పరిస్థితిపై చర్చలు జరుపుతారని అనుకొంటున్నారు.

రక్షణమంత్రి చావన్, హోం మంత్రి శ్రీ నందా, విదేశాంగ కార్యదర్శి శ్రీ సి. యస్. ఝా లతో ఆయన సంప్రతింపనున్నారు.

ఆయనతో సంభాషణలు జరపడం వల్ల సంప్రతింపుల విషయమై ఉత్తర వియత్నాం వైఖరి ఏమిటో తమకు స్పష్టం కాగలదని ప్రభుత్వ వర్గాల భావం.

సెయింట్సీ హోచిమిన్‌తో పరిచయమున్నవ్యక్తి. ఆయన 1954-59 లో హానోయ్‌లో ఫ్రెంచి ముఖ్య ప్రతినిధిగా వున్నారు.

ఆయన హానోయ్‌లో డిగోల్‌నుండితెచ్చిన సందేశం హోచిమిన్‌కుఅందజేశారని వార్త. ఢిల్లీలో చర్చలను ముగియకొని ఆయన మంగళవారం పారిస్‌కు వెళతారు.

ఫ్రెంచి దౌత్య ప్రతినిధి నేడు విదేశాంగ శాఖ కార్యదర్శి శ్రీ సి. యస్. ఝాను కలుసుకొని సెయింట్సీ రాక విషయమై మాట్లాడారు.

దేశమంతటా జీవితబీమా ఉద్యోగుల నిరసన

న్యూఢిల్లీ, జూలై 8

దేశంలోని, జీవితబీమా కార్పొరేషన్ ఉద్యోగులు అందరూ 8 వేలమంది నేడు క్యాజువల్‌లీవ్ తీసుకొన్నారు. తమ 17 అంశాల కోర్కెలను బలపరచుకూ వీరీ కార్యాచరణకు దిగారని జీవిత బీమా ఉద్యోగుల ఫెడరేషన్ ప్రతినిధి ఒకరు తెలియ చేశారు.

బీమా ఉద్యోగుల కోర్కెలలో ఒకటి జీతాల స్కేలుని రివైజ్ చేయడానికి ఒక ట్రిబ్యునల్‌ను నియమించాలని, ఢిల్లీలో ప్రధాన కార్యాలయంలో పనిచేసే 1000 మంది ఉద్యోగులు ఇవాళ హాజరు కాలేదు. అనుబంధ కార్యాలయాలకుగూడా వీరు వెళ్ళలేదు.

ఇ.యస్.ఐ ఆస్పత్రులలో పని కూడా స్తంభించి పోయింది.

నల్లరిబ్బన్ ఫెడరేషన్ నాయకులు ప్రధాన కార్యాలయంవద్ద నిరసన ప్రదర్శనం సాగించారు.

బోర్నియోలోని బ్రిటిష్ సైన్యాల ఉపసంహరణ

మలేషియా-బ్రిటన్‌ల మధ్య అంగీకారం

కౌలాలంపూర్, జూలై 7

బోర్నియో రాష్ట్రాలనుంచి 15 వేలమంది బ్రిటిష్ సైనికుల్ని ఉపసంహరణ విషయమై మలేషియా- బ్రిటన్‌ల మధ్య నేడు పూర్తి అంగీకారం కుదిరింది.

ఉభయ దేశాల రక్షణ మంత్రుల మధ్య యిక్కడ జరిగిన చర్చల అనంతరం యీ ప్రకటన వెలువడింది.

సాధ్యమయినంత త్వరలో బోర్నియో నుంచి తమ సైన్యాలు ఉపసంహరించబడతాయని బ్రిటిష్ రక్షణ మంత్రి వత్రికలవారితో అన్నారు.

మా స్కో చర్చలపై కామరాజ్‌కు అశోక్ మెహతా నివేదన

న్యూఢిల్లీ, జూలై 9

కేంద్ర ప్లానింగ్ మంత్రి శ్రీ అశోక్ మెహతా నిన్న కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కామరాజ్‌ను కలుసుకొని, మాస్కోలో సోవియట్ నాయకులతో తాను జరిపిన చర్చల వివరాలను నివేదించారు.

వివిధ రాష్ట్రాలలో విద్యుత్తు సరఫరా పరిస్థితి

న్యూఢిల్లీ, జూలై 10

గత యేడాది తక్కువ వర్షాల వలన విద్యుత్తుకోత సంభవించిన 6 రాష్ట్రాలలోని విద్యుత్తు పరిస్థితి మెరుగవుతున్నదని నేడిక్కడ లభ్యమైన అధికార సమాచారం తెలుపుతున్నది.

వర్షాభావం కారణంగా ఆంధ్రప్రదేశ్‌లో విద్యుత్తు సరఫరాకు ప్రధానమైన మాచ్‌ఖండ్ హైడ్రో ప్రాజెక్టు విద్యుత్తు ఉత్పత్తి 40 శాతం తగ్గింది.

పారిశ్రామిక వినియోగదార్లకు 20 శాతం విద్యుత్తు కోత విధించారు. 1966 జనవరి 1 నుంచి 30 శాతం కోత విధించారు. మైసూరునుంచి రోజుకి 2 లక్షల యూనిట్లు మిగులు విద్యుచ్ఛక్తి లభ్యమవుతున్నది. కొత్తగూడెంపద్ద ప్రమాదంలో 60 మెగావాట్ల విద్యుత్తు ప్రాజెక్టు పని ప్రారంభింపబడ్డంలో ఆంధ్రప్రదేశ్‌లో విద్యుత్తు సరఫరా పరిస్థితి తగినంతగా మెరుగవుతుందని భావిస్తున్నారు.

పంజాబ్‌లో 1966 మే వరకు విద్యుచ్ఛక్తికొరత 3240 లక్షల యూనిట్లున్నది. గతఫిబ్రవరిలో వర్షాలు పడిన కారణంగా రిజర్వాయరు లెవలు పెరిగినందువలన నాగల్ ఎరువుల ఫ్యాక్టరీ విద్యుత్తు సరఫరాకు 105 మెగావాట్లకు పెంచారు.

మధ్యప్రదేశ్‌లో రోజుకు 12 లక్షల యూనిట్లు విద్యుచ్ఛక్తి అవసరం కాగా 8.5 లక్షల యూనిట్లుమాత్రమే లభ్యమవుతున్నది.

రాజస్థాన్‌లో నివాసగృహాలవినియోగానికి విద్యుత్తు సరఫరాలో 25శాతం కోతజరిగింది. వర్షాభావం కారణంగా అనేక పరిశ్రమలకు విద్యుత్తు కోత సంభవించింది.

మద్రాసులో రిజర్వాయర్ల లెవలు పడిపోయిన కారణంగా 1965 నవంబరు 1నుంచి నినియమయ దార్లకు 25 శాతం విద్యుత్తు సరఫరాలో కోతవిధించారు. వర్షాలురావడంతో పే విద్యుత్తు కోత ఉపసంహరింప బడింది. ఇటీవల కేరళలో వర్షాలవలన జూన్ 18 నుంచి విద్యుత్తు కోతను రద్దుచేశారు.

ప్రభుత్వ విధానాలు గజేంద్రగాడ్కర్ సమర్థన

బొంబాయి, జూలై 10

నెహ్రూ సిద్ధాంతాలను విడి సూత్రాల క్రిందనుమార్చడంతప్పు. ఆయన స్వయంగా తమ జీవిత కాలంలో యిదే చెబుతూ వచ్చారు అని బొంబాయి విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ శ్రీ వి. బి. గజేంద్రగాడ్కర్ నిన్న యిక్కడ జాతీయ ఇన్‌స్టిట్యూట్‌లో స్నాతకోత్సవ ప్రసంగం చేస్తూ చెప్పారు.

అమెరికా ఫౌండేషన్, రూపాయి విలువ తగ్గింపు, ఎరువుల ఒప్పందం మొదలైన కొన్నింటిని కేవలం నెహ్రూ విధానాలకు విరుద్ధమనే కారణంగానే విమర్శించడం తప్పు అని ఆయన చెప్పారు.

"నేను ప్రత్యేకించి ఆ పథకాల గురించి యేమీ చెప్పడంలేదు. వాటి మంచిచెడ్డలను దృష్టిలోపెట్టుకొంటూ, నెహ్రూ బ్రతికివుంటే యేమిచేసేవారని ఆలోచించాలి అని ఆయన చెప్పారు.

ప్రజాతంత్ర వ్యవస్థలో విడి సూత్రాలకు గానీ, శాశ్వత సత్యాలకుగానీ తావులేదు అని ఆయన అన్నారు.

పార్లమెంటు ముందు లక్షమంది మహిళల ప్రదర్శన

ఆగస్టు 1 న జనసంఘంచే ఏర్పాటు

న్యూఢిల్లీ, జూలై 9

ఆగస్టు 1 వ తేదీన పార్లమెంటు భవనం ముందు లక్షమంది మహిళలు రూపాయివిలువ తగ్గింపు, ధరల పెరుగుదలకు నిరసనగా ప్రదర్శన చేస్తారని రాష్ట్రీయ జనసంఘ కార్యదర్శి ఓంప్రకాశ్‌శర్మ నేడు తెలియచేశారు. ఢిల్లీనుండి 25,000 మంది మహిళలు ఈ ప్రదర్శనలో పాల్గొంటారని శ్రీశర్మ తెలియచేశారు.

కాందిశీకుల పునరావాసానికి నిపుణుల కమిటీయేర్పాటుకై పార్లమెంటు సభ్యునివిజ్ఞప్తి

న్యూఢిల్లీ, జూలై 9

అండమాన్స్, సీఫా, దండకారణ్యాలలోని కాందిశీకుల పునరావాస సౌకర్యానికి శ్రీమతి ఇందిరాగాంధి అధ్యక్షులుగా ఒక నిపుణుల కమిటీని యేర్పాటు చేయాలని బీహారు నుంచి ఎన్నికయిన పార్లమెంటు సభ్యులు శ్రీ పి. ఆర్. చక్రవర్తి ప్రధానికి రాసిన లేఖలో సూచించారు.

తూర్పుపాకిస్తాన్‌లో తొలగింపబడి భారతదేశానికి వస్తున్న మైనారిటీలవారికిప్రత్యేక ప్రాంతాలలో నివాస సౌకర్యం కల్పించే మార్గాలను అన్వేషించే పథకం క్రింద ఆయన ప్రధానిని ఆ లేఖలో కోరారు. ఆక్రమ ప్రవేశదారులపై దర్యాప్తు కమిషన్‌ను ఏర్పాటుచేయాలని విజ్ఞప్తిచేశారు.

ఈ విషయాన్ని పునరావాస మంత్రి పరిశీలిస్తారని, కమిటీనీ ఇప్పుడే నియమించాలా లేదా? అనేది తనకు తెలియదని ప్రధాని ఆయనకు పంపిన సమాధాన లేఖలో తెలిపారు. ప్రధాని ఆయన లేఖను శ్రీ జగ్‌జీవన్ రాంకు పంపారు.

ఎర్నాకులం సమీపంలో హోం మంత్రి శ్రీ నందా రు. 1.5 కోట్ల కేబుల్ ఫ్యాక్టరికి ప్రారంభోత్సవం జరిపారు.

తూర్పుపాక్ ప్రజా ఆందోళన

ప. బెంగాల్ పౌర హక్కులకమిటీ సమర్థన

కలకత్తా, జూలై 10

స్వయంపరిపాలనాధికారంకోసం తూర్పు పాకిస్తాన్‌లో జరుగుతున్న ప్రజాఆందోళనను సమర్థిస్తూ, పశ్చిమ బెంగాల్ పౌర హక్కులసంఘం నిన్న యిక్కడ ఒక తీర్మానం ఆమోదించింది. ఈ సమావేశానికి పార్లమెంటు సభ్యులు శ్రీ యస్. సి. చటర్జీ అధ్యక్షత వహించారు.

తూర్పు పాకిస్తాన్‌పై పశ్చిమ పాక్ రాజకీయ నాయకుల పెత్తనం వలన పాలనను పోలివుంది. ఈ పరిస్థితిపట్ల తూర్పు పాకిస్తాన్‌లోని హిందువులు, ముస్లింలుహక్కుకే విధంగా అసంతృప్తులైవున్నారు అని తీర్మానం తెలియజేసింది.

తూర్పు పాకిస్తాన్‌ను మైనారిటీగా మార్చివేసి తమ పెత్తనాన్ని సుస్థిరం చేసుకొనేటందుకే పశ్చిమ పాకిస్తాన్‌వారు ఆ ప్రాంతంనుండి అల్ప సంఖ్యాకులను ఒక పథకం ప్రకారం పెద్ద పెట్టున గెంటివేస్తున్నారని కపూర్ కమిషన్ తన నివేదికలో చేసిన నిర్ధారణను యీ తీర్మానం బలపరిచింది.

తూర్పు పాకిస్తాన్ ప్రజలభాష, సంస్కృతి, సాంప్రదాయాలు రక్షింపబడాలంటే, ఆ ప్రాంతానికి స్వయంపరిపాలన విధిగా వుండితీరాలి. భారత ప్రభుత్వం తూర్పు పాకిస్తాన్ ప్రజల ఆందోళనపట్ల ఉదాసీన వైఖరి విసర్జించాలి అని తీర్మానం సూచించింది.

పాక్ నిర్వాసితులు

తూర్పు పాకిస్తాన్ నుంచి వలసవచ్చి పశ్చిమ బెంగాల్‌లో స్థిరపడిపోయిన కాందిశీక కుటుంబాలపట్ల ప్రభుత్వం ఉదారంగా వ్యవహరించాలనీ, వారికి అవసరమైన సౌకర్యాలు కలుగజేయాలనీ, ఈ సమావేశం మరో తీర్మానంలో విజ్ఞప్తి చేసింది.

కాశ్మీరు ప్రభుత్వ విధానాలపై బక్షీ వర్గీయుల విమర్శ

శ్రీనగరు, జూలై 9

కాశ్మీరు మాజీ ముఖ్యమంత్రి శ్రీ బక్షీ గులాం మహమ్మదు నాయకత్వాన నేడిక్కడ జాతీయ కార్యకర్తల సదస్సు ప్రారంభమయింది. ఈ సదస్సు మూడు రోజులపాటు జరుగుతుంది.

అవరణీయాంశ కమిటీ నివేదికపై నేటి సాయంత్రం వరకు చర్చలు జరిగాయి.

ప్రస్తుత ప్రభుత్వ విధానాలను, రాష్ట్రీ కాంగ్రెసు నిర్మాణాన్ని ఆ నివేదిక తీవ్రంగా విమర్శించింది.

శ్రీ బక్షీగులాం వత్రికా విలేకరులతో మువ్వటిస్తూ ఈ సదస్సుకు హాజరుకానివ్వకుండా చేయడానికి తనను చెందిన కార్యకర్తలపై చేయిచేసుకున్నారని, కొంతమందిని పోలీసులు తీసుకుపోయారని చెప్పారు.

ఈ సంఘటన జరిగినప్పటికీ ఈసదస్సుకు 5 వేలమంది హాజరయ్యారని, 16 మంది శాసనసభ్యులుకూడ ఈ సదస్సులో పాల్గొన్నారని, అందులో 4 గురు చర్చలలో పాల్గొన్నారని తెలిపారు.

మదురై జౌళి సమ్మె విరమణ

ముఖ్యమంత్రి జోక్యంతో ఒప్పందం

మదురై, జూలై 10

గత 13 రోజులుగా సమ్మె చేస్తున్న స్థానిక మదురై. పాండ్యన్ జౌళిమిల్లుల కార్మికులకు, మిల్లుయజమానులకు మధ్య నిన్నరాత్రి ఒప్పందం కుదిరింది. ఫలితంగా రేపు సోమవారం నుండి యీ రెండు మిల్లులకు చెందిన 9 వేల మంది కార్మికులు తిరిగి పనుల్లో ప్రవేశింపబోతున్నారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ యం. భక్తవత్సలం జోక్యం ఫలితంగా యీ ఒప్పందం కుదిరినట్లు తెలుస్తున్నది.

నిన్న అర్ధరాత్రి వరకు ముఖ్యమంత్రి మిల్లు యజమానులతోనూ, సమ్మె దారుడ్డు నాయకులతోనూ విడివిడిగా సంప్రతింపులు జరిపారు.

కార్మికులు కోరిన యేడింటిలో 5 కోర్కెలపై రాష్ట్ర డిప్యూటీ లేబర్ కమిషనర్ వెంటనే కన్సిలియేషన్ సంప్రతింపులు ప్రారంభిస్తారు. బోనస్ వివాదాన్ని ఆగస్టు మాసంలోగా పరిష్కరించడం జరుగుతుంది.

మేనేజిమెంటు డిస్మిస్ చేసిన యిద్దరు కార్మికుల విషయంలో మాత్రం స్థూలంగా ఒక ఒప్పందం కుదిరింది. ఈ కార్మికులపై కోర్టులో క్రిమినల్ కేసులు నడుస్తున్నవి. నేరాలు రుజువుకాలేదని కోర్టుగనుక వీరిద్దర్ని విడుదలచేస్తే మేనేజిమెంటు వారిని తిరిగి పనుల్లోకి తీసుకుంటుంది. వారికి లే ఆఫ్ కింకట్టి యిస్తుంది. వారికి కోర్టులో శిక్ష పడితే మరేమీ వుండదు.

మితో విద్రోహులు కరపత్రాల ద్వారా ప్రభుత్వ వ్యతిరేక ప్రచారాన్ని సాగిస్తున్నారని తెలియవచ్చింది.

శాసనసభ చర్చ

(శ్రీ పేజీ తరువాయి)

దేవాదాయ ధర్మాదాయ నిధులనుండి ఆలయోద్యోగులు నిర్వహణకయ్యేవ్యయం తీసుకోకూడదు. ఎన్డోమెంట్ చట్టంవల్ల దేవాలయాల భూములను ప్రభుత్వం తీసుకోటంవల్ల వాటి ఆదాయం తగ్గిపోయింది. శిస్తు వసూలుకయ్యే ఖర్చుల్ని మినహాయించుకొని మిగతా దేవాలయాల కివ్వాలి.

శ్రీ. కె. గోవిందరావు (కమ్యూ): దేవాలయం భూములు కౌలుకుచేసే రైతుల సమస్య యీ సందర్భంలో ముఖ్యమైన అంశం. ఇది ఆంధ్రకౌలుదారీ చట్టంలో వున్న ముఖ్యమైన లోపం. ఏళ్ళ తరబడి సాగుచేస్తున్న కౌలుదార్లని లేదలుగా చేయటానికి వీలైన అంశాల